

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 262 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం,డిసెంబర్, 25, 2024 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




బిల్ క్లింటన్ కు

## అస్వస్థత..

**ఆసుపత్రిలో చేరిక - జ్వరంతో బాధపడుతున్న బిల్ క్లింటన్ గతంలో బైపాస్ సర్జరీ చేయించుకున్న క్లింటన్**

**న్యూఢిల్లీ, డిసెంబర్, 23:** అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్ అస్వస్థతకు గురయ్యారు. దాంతో వాషింగ్టన్ లోని జార్జ్ టౌన్ యూనివర్శిటీ మెడికల్ ఆసుపత్రిలో చేరారు. జ్వరంతో ఆయన బాధపడుతున్నట్టు సమాచారం. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైట్ హౌస్ నుంచి నిష్క్రమించిన తర్వాత బిల్‌క్లింటన్ అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. 2004లో ఛాతీ నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు పడ్డారు. దీని కారణంగా ఆయనబైపాస్ సర్జరీ చేయించుకున్నారు. 2005 లో ఊపిరితిత్తుల శస్త్రచికిత్స కోసం ఆసుపత్రికి వచ్చారు. 2010లో కరోనరీ ఆర్టరీలో స్టెంట్ అమర్చుకున్నారు. ఆ తర్వాత బిల్ క్లింటన్ ఎక్కువగా శాకాహారాన్ని తీసుకుంటున్నారు.

## పెట్టుబడులను ఒక్క సంతకంతో

# రద్దు చేయలేం: సీఎం




- చైనా 2 వేల కిలోమీటర్ల భారత్ భూభాగాన్ని ఆక్రమించిందన్న సీఎం
- మణిపూర్‌లో అంతర్యుద్ధం కొనసాగుతోందన్న రేవంత్ రెడ్డి.
- కన్యాకుమారికి వెళ్లిన రేవంత్ రెడ్డి
- కన్యాకుమారి ఎంపీ విజయ్ ఆహ్వానం మేరకు అక్కడకు వెళ్లిన సీఎం
- అక్కడ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రేవంత్
- కన్యాకుమారి నుంచి తిరుగుపయనమైన రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,డిసెంబర్, 24, తెలంగాణ పత్రిక :** తెలంగాణలో అదానీ పెట్టుబడుల ఒప్పందాల రద్దుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి రాసిన 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అదానీ పెట్టుబడుల ఒప్పందాలను వెంటనే రద్దు చేయలేమన్నారు. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను ఒక్క సంతకంతో రద్దు చేసే పరిస్థితి ఉండదన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ప్రైవేటు పెట్టుబడులు పెరిగాయని ఆరోపించారు.
చైనా రెండు వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని ఆక్రమించిందని, దీనిపై మాట్లాడేందుకు ఎవరికీ ధైర్యం చాలడం లేదన్నారు. మోదీ అధికారంలోకి వచ్చాక భారత్ చాలా భూభాగాన్ని కోల్పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో అంతర్యుద్ధం కొనసాగుతోందన్నారు. మణిపూర్ అంశంలో భారత్ బలగాలు ఎందుకు జోక్యం చేసుకోవడం లేదని ప్రశ్నించారు. భారత్ కోల్పోయిన భూమి, మణిపూర్ అంశాలపై పార్లమెంట్‌లో చర్చ జరగాలని డిమాండ్ చేశారు.
ముల్కీ రూల్స్ పోరాటం నుంచి నేటి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు ప్రత్యేక పరిమాణ ఘట్టాలపై కూడా పుస్తకం తీసుకు రావాలని కోరారు. శాంతిని కాంక్షిస్తూ 35 ఏళ్ల సుదీర్ఘ అనుభవంతో యాదవరెడ్డి 'నట్స్ అండ్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్' పుస్తకాన్ని రాశారన్నారు.
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిన్న సాయంత్రం తమిళనాడులోని కన్నియాకుమారికి వెళ్లారు. తిరువనంతపురం మీదుగా ఆయన కన్నియాకుమారికి చేరుకున్నారు. స్థానిక ఎంపీ విజయ్ ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేడుకలకు ఆయన వెళ్లారు. నిన్న క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. నిన్న రాత్రి ఆయన కన్నియాకుమారిలోనే బస చేశారు. రేవంత్ పర్యటన నేపథ్యంలో అక్కడ కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. కాసేపటి క్రితం ఆయన హైదరాబాద్ కు తిరుగుపయనమయ్యారు. రేవంత్ రెడ్డి వెంట డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డి కూడా ఉన్నారు.

## 3 గంటలకు పైగా

# అల్లు అర్జున్ విచారణ...



**ఎవరితోనూ మాట్లాడకుండా వెళ్లిపోయిన నటుడు - అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసిన పోలీసులు**
**న్యాయవాది సమక్షంలో విచారణ జరిపిన పోలీసులు - సెంట్రల్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో విచారణ**
**అల్లు అర్జున్ ఇంటి చుట్టూ తెల్లటి పరదాలు - రెండు రోజుల క్రితం అల్లు అర్జున్ నివాసంపై జేఏసీ నేతల దాడి**

**హైదరాబాద్,డిసెంబర్, 24, తెలంగాణ పత్రిక :** సినీ నటుడు అల్లు అర్జున్ విచారణ పూర్తయింది. చిక్కడపల్లి పోలీసులు దాదాపు మూడున్నర గంటల పాటు ఆయనను విచారించారు. విచారణ తర్వాత చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లిపోయారు. అల్లు అర్జున్ ఎవరితోనూ మాట్లాడకుండా కారు ఎక్కి వెళ్లిపోయారు. విచారణ ముగిశాక అల్లు అర్జున్ ను పోలీసులు కట్టుదిట్టమైన భద్రత మధ్య ఆయన ఇంటికి తీసుకువెళ్లారు. విచారణ కోసం ఈరోజు ఉదయం పదకొండు గంటలకు అల్లు అర్జున్ చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.
న్యాయవాది అశోక్ రెడ్డి సమక్షంలో పోలీసులు అతనిపై ప్రశ్నల వర్షం కురిపించారు. అల్లు అర్జున్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు. సెంట్రల్ జోన్ డీసీపీ ఆకాంక్ష్ యాదవ్ ఆధ్వర్యంలో అల్లు అర్జున్‌ను విచారించారు. ఏసీపీ రమేశ్, ఇన్‌స్పెక్టర్ రాజునాయక్, న్యాయవాదులు విచారణలో ఉన్నారు. అల్లు అర్జున్‌ను 50 వరకు ప్రశ్నలు అడిగినట్లుగా తెలుస్తోంది. పలు ప్రశ్నలకు ఆయన మౌనం వహించారు.
**ప్రధాన నిందితుడు ఆంటోనీ అరెస్ట్:** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ బౌన్సర్ ఆంటోనీయే ప్రధాన కారణమని పోలీసులు గుర్తించారు. అతనిని అరెస్ట్ చేసిన పోలీసులు సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం అతనిని థియేటర్ వద్దకు తీసుకు వెళ్లనున్నారు. ఈవెంట్లలో బౌన్సర్లకు ఆర్గనైజర్‌గా ఆంటోనీ వ్యవహరిస్తున్నట్లు గుర్తించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అల్లు అర్జున్ ఏ11 నిందితుడిగా ఉన్నారు. అతను మధ్యంతర బెయిల్‌పై బయట ఉన్నారు. సినీ నటుడు అల్లు అర్జున్ ఇంటి చుట్టూ అధికారులు పరదాలను ఏర్పాటు చేశారు. రెండు రోజుల క్రితం ఓయూ జేఏసీ నేతలు అల్లు అర్జున్ నివాసం వద్ద హంగామా సృష్టించారు. జుబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంపై వారు దాడికి పాల్పడ్డారు. ఈరోజు పోలీసులు అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో విచారించారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఆయన ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో అప్రమత్తమైన అధికారులు... అవాంఛిత సంఘటనలు జరగకుండా తెల్లటి పరదాలను ఏర్పాటు చేశారు. ఆయన నివాసం వద్ద... బయటి వ్యక్తులకు లోపల కనిపించకుండా తెల్లటి గుడ్డలను ఇంటి చుట్టూ కట్టారు.

## అల్లు అర్జున్ ఇంటిపై దాడి చేసిన వారంతా

# రేవంత్ రెడ్డితో ఫొటో దిగిన గూండాలే: హరీశ్

**సిద్దిపేటలోనూ క్యాంప్ కార్యాలయంపై దాడి చేశారని ఆగ్రహం**
**గురుకులాల్లో విద్యార్థులు చనిపోతే స్పందించడం లేదని ఆరోపణ**
**చట్టం రేవంత్ రెడ్డికి చుట్టంగా మారిందని విమర్శ**

**హైదరాబాద్,డిసెంబర్,24,తెలంగాణ పత్రిక :** జుబ్లీహిల్స్‌లోని సినీ నటుడు అల్లు అర్జున్ నివాసంపై దాడి చేసిన వారంతా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఫొటో దిగిన కాంగ్రెస్ గూండాలేనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. రేవంత్ రెడ్డితో ఫొటో దిగిన వాళ్లే అల్లు అర్జున్ ఇంటి మీద దాడి చేశారన్నారు. అంతకుముందు సిద్దిపేటలో కూడా గూండాలతో తన క్యాంప్ కార్యాలయం మీద దాడి చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వ్యక్తిని టార్గెట్ చేసి కేసులు పెట్టడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితేకాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారని,అందరూ తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. అల్లు అర్జున్ కేసు వ్యవహారంలో రేవంత్ రెడ్డి చూపతున్న ఆసక్తి అన్ని వర్గాల మీద కూడా చూపించా లన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. అదే సమయంలో



ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల గురుకులాలు, హాస్టళ్లలో 50 మం దికి పైగా పిల్లలు చనిపోతే ఇంతవరకు స్పందించలేదన్నారు.ఆపిల్లల ప్రాణాలకు విలు వలేదా?అని నిలదీశారు. నీ తమ్ముడి అరాచ కాలవల్ల చనిపోతున్నానంటూ రేవంత్ రెడ్డి సొం తగ్రామంలో మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకు ంటే ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని ఆరోపిం చారు. ఇంతవరకు సీఎం తన తమ్ముడిని అరెస్ట్ చేయలేదన్నారు.

# అల్లు అర్జున్‌పై పెట్టిన కేసు చాలా చిన్నది

- ఎంపీ రఘునందన్ రావు
- సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం కావాలని పెద్దగా చేస్తోందన్న రఘునందన్
- భద్రతా వైఫల్యాన్ని పక్కనపెట్టి.. హీరోను మాత్రమే కారణంగా చూపుతున్నారంటూ విమర్శ
- ప్రభుత్వం కక్షగట్టినట్లు ప్రవర్తించడం సరికాదన్న ఎంపీ



**హైదరాబాద్,డిసెంబర్, 23:** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి బీజేపీ ఎంపీ రఘునందన్ రావు స్పందించారు. ఈ ఘటన ను రాష్ట్ర ప్రభుత్వం కావాలని పెద్దగా చేస్తోందని ఆయన ఆరోపించారు. హీరో అల్లు అర్జున్‌పై పెట్టిన కేసు చాలా చిన్నదని అన్నారు. భద్రతా వైఫల్యం ఉన్న విషయాన్ని పక్కనపెట్టి హీరోను మాత్రమే ప్రభుత్వం కారణంగా చూపుతోందన్నారు. ఒక తప్పును కప్పిపుచ్చే ప్రయత్నంలో ప్రభుత్వం అనేక తప్పులు చేస్తోందని ఎంపీ ఆరోపించారు.

# ముందే నిర్ణయించారు..!

- ఎన్‌హెచ్చార్సీ చీఫ్ నియామకంపై కాంగ్రెస్ ఆరోపణలు
- ఎంపిక ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందన్న రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే
- పరస్పర సంప్రదింపులు, ఏకాభిప్రాయాన్ని విస్మరించారని మండిపాటు
- అసమ్మతి నోట్‌ను విడుదల చేసిన కాంగ్రెస్ అగ్రనేతలు

**న్యూఢిల్లీ, డిసెంబర్, 23:** జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్చార్సీ) చైర్మన్, సభ్యుల ఎంపికపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఎంపిక ప్రక్రియ లోపభూయిష్టంగా ఉందని, ముందే నిర్ణయించి అందుకు అనుగుణంగా కసరత్తు చేపట్టారంటూ లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆరోపణలు గుప్పించారు. పరస్పర సంప్రదింపులు జరపలేదని, ఏకాభిప్రాయాన్ని తీసుకోలేదని విమర్శించారు. ఎన్‌హెచ్చార్సీ చైర్మన్ పదవికి జస్టిస్ రోహింటన్ ఫాలీ నారీమన్, జస్టిస్ కుట్టియిల్ మాథ్యూ జోసెఫ్ పేర్లను రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ప్రతిపాదించారు.





# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 24:ఆర్మూర్ మండలం పెర్కిట్ లో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా అని తనిఖీ చేశారు. పర్యవేక్షణ అధికారిణి ఎక్కడ ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా, సమ్మెలో పాల్గొంటున్నారని డ్యూటీ టీచర్ తెలిపారు. బాధ్యత కలిగిన వారు అందుబాటులో ఉంటూ పాఠశాల నిర్వహణను పక్కాగా పర్యవేక్షించాలని, విద్యార్థినులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ ఉడకబెట్టిన కోడిగుడ్లు అందిస్తున్నారా అని ఆరా తీశారు. భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సరుకులను స్టీల్ డబ్బాలలో నిల్వ ఉంచి, వాటికి మూతలు బిగించాలని, కూరగాయలు, ఇతర సరుకులను నేలపై ఉంచకూడదని హితవు పలికారు. విజయ కంపెనీ వంటనూనె, విజయ డైరీ పాలను వినియోగించాలని సూచించారు.నాసిరకమైన బియ్యం, ఇతర ఆహార పదార్థాలు, కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధా న్యత ఇవ్వాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

## షెడ్యూల్డ్ ప్రాంతాల భూ బదలాయింపు

# చట్టం పటిష్టంగా అమలు చేయాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 24 : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్&బి గెస్ట్ హౌస్ నందు వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు అధ్యక్షనలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ ఆదివాసీల సంక్షేమం కోసం బ్రిటిష్, నిజాం ప్రభుత్వాలు చేసిన ప్రత్యేక చట్టాల కొనసాగింపులో భాగంగా భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం అనేక సంక్షేమ చట్టాలను రూపొందించారని అన్నారు ఆ చట్టలు ఆచరణలో ఈ చట్టాలన్నీ ఘోరంగా విఫ్లమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ షెడ్యూల్డ్ ప్రాంతాల భూ బదలాయింపు చట్టం 1959 (లాండ్ ట్రాన్స్ ఫర్ రెగ్యులేషన్) ఒకటి. ఏజెన్సీ ప్రాంతంలో 1/70, పేసా చట్టాలను సక్రమంగా అమలుపరిచేందుకు తహసిల్దార్ స్థాయినుంచి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీల వరకు ఎంతో పకడ్బందీగా యంత్రాంగం ఉన్న కేసుల పరిష్కరించడంలో ఆదివాసులకు న్యాయం జరగటంలో విపరీతమైన జాప్యం జరుగుతూ చట్ట ఉద్దేశించిన ప్రయోజనాలు ఘోరంగా దెబ్బతీస్తున్నా రని వాపోయారు. ఏజెన్సీ ప్రాంతంలోవే వేలాది ఎల్ టి ఆర్ తీర్పులకు న్యాయానికి నోచుకోక ప్రభుత్వ కార్యాలయాల్లో మగ్గుతున్నాయని మండిపడ్డారు. ఆదివాసి హక్కులు అమలు చేసే చిత్తశుద్ధి చట్ట స్ఫూర్తి అధికారుల్లో లోపించిందని నందున ఆదివాసీలో తమ ప్రాంతాలకు భూములకు పరాయి వారిగా మారిపోతున్నారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు సాగులో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మడకం రమేష్, బొగ్గుల గోపి, మీడియం వెంకటేశ్వర్లు, మడకం దివ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంఖ్యకు అనుగుణంగా

# పీఏసీఎస్ లు ఏర్పాటు చేయాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



సిరిసిల్ల, డిసెంబర్24,(తెలంగాణ పత్రిక)జిల్లాలోని రైతుల సంఖ్యకు అనుగుణంగా నూతన పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు)లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకం సహకార్ సే సమృద్ధి పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కమిటీ సభ్యులతో మంగళవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డ్ డీడీఎం దిలీప్ పథకం పై వివరించారు. జిల్లాలో మొత్తం 24 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. నూతన పీఏసీఎస్ లు రైతుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి అన్ని సేవలు పీఏసీఎస్ లలో రైతులకు మరింత మెరుగ్గా అందాలని ఆదేశించారు.ఇక్కడ డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారి రామకృష్ణ,డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, కేడీసీసీబీ సీఈఓ సత్యనారాయణ రావు, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరపార్క్ ధర్నాను విజయవంతం చేయండి..

### - టీపీటీఫ్ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మర్రి అవినాష్ డిమాండ్..



హుజురాబాద్ డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక): కేజీబీవీ, యూఆర్ ఎస్ సమగ్రశిక్ష ఉద్యోగులు న్యాయపరమైన సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 10వ, తారీఖు నుండి నిరసన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన నిరసనను మరింత ఉధృతం చేసేందుకై టీపీటీఫ్ ఆధ్వర్యములో డిసెంబర్ 26,తారీఖున హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టడడం జరుగుతుందని ఈ ధర్నాను విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులు, సమగ్రశిక్ష ఉద్యోగులు, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు వేల సంఖ్యలో తరలిరావాలని కరీంనగర్ జిల్లా టీపీటీఫ్ ఉపాధ్యాక్షులు మర్రి అవినాష్ పిలుపునిచ్చారు. కస్తూరిభా పాఠశాలలు ఏర్పాటుచేసి అందులో బోధన, భోధనేతర సిబ్బందితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని, గురుకుల పాఠశాల మాదిరిగా వీరికి సర్వీస్ రూల్స్ ను రూపొందించి ఇతర ప్రభుత్వ ఉపాధ్యాయులకు వర్తించే అన్నిరకాల సౌకార్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జమ్మికుంటలో జరిగిన ధర్నా సన్నద్ధత సమావేశములో వారు పాల్గొని మాట్లాడారు.

సమగ్రశిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి, కాంట్రాక్టు వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని టీపీటీఫ్ కార్యదర్శి కోడిగూటి తిరుపతి, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జమ్మికుంట మండల భాద్యులు కొండపాక తిరుపతి, చెన్నబోయిన బాబయ్య, ఎన్ ప్రభాకర్, టీపీటీఫ్ పూర్వ రాష్ట్రకార్యదర్శి గుంటి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు..

## ఆర్ & బి రోడ్డు నుండి కొత్తూరు వరకు 120 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణము పనులనుప్రారంభించిన రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క

తెలంగాణ పత్రిక దిశంబర్ 24,(ములుగు జిల్లా ప్రతినిధి )కన్నాయిగూడెం మండలం లో అర్ బి రోడ్డు నుండి కొత్తూరు వరకు 120లక్షల నిధులతో రోడ్డు నిర్మాణం పనులను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా,శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ చైర్మన్ రవి చందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడా కుల అశోక్ మరియు ఆర్డీఓ వెంకటేష్, పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, తహసిల్దార్ వేణు గోపాల్, ఎం పి డి ఓ అనిత, ప్రజా ప్రతినిధులు,



## చారకొండ మండలంలో స్వేచ్ఛగా అక్రమంగా మైనింగ్ దందా

# పట్టించుకోలేకపోతున్న అధికారులు-





తెలంగాణ పత్రికనాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని గోకారం రెవిన్యూ చంద్రాయన్ పల్లి గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి అక్రమంగా పలుగు మైనింగ్ జరుగుతుంది. మైనింగ్ ను చూసి చూడనట్టుగా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వ భూములు ప్రైవేట్ భూములు ఇళ్లల్లో భారీగా తవ్వకాలు జరుగుతున్నప్పటికీ అటువైపు ఎవరు తలెత్తి కూడా అధికారులు చూడడం లేదు. అడ్డగోలుగా మైనింగ్ తవ్వకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధాకరం గా ప్రజలు భావిస్తున్నారు. చంద్రాయన్ పల్లి గ్రామం లో సర్వేనెంబర్ 493 గోకారం శివారు అసైన్ భూమిలో కొంతకాలంగా ఈ మైనింగ్ జరుగుతున్నప్పటికీ 493 లో భూములన్ని దళితులకు సంబంధించినవి అసైన్మెంట్ భూములలో చట్టానికి విరుద్ధంగా మైనింగ్ మాఫియా కొనసాగిస్తూ కొంతమంది అక్రమ సొమ్ము పోగేసుకుంటున్నారు. వెంటనే అధికారులు స్పందించి పోలీసు సిబ్బంది, రెవిన్యూ సిబ్బంది పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు.,ఎమ్మార్వో సునీత వివరణ ప్రకారం మైనింగ్ మాఫియా గురించి అడిషనల్ మైనింగ్ శాఖ నుండి నోటీస్ ఉందా అని పంపించి మైనింగ్ వారిలను పరిశీలించి నివేదికను పై అధికారులకు పంపించామని ఆమె అన్నారు. మైనింగ్ సీజ్ చేస్తే అధికారం ఎమ్మార్వో లేదని పేర్కొన్నారు.

## బోధన వనరుల పంపిణికి

# రెండు కళాశాలల ఎమ్. వో. యు





జగిత్యాల పట్టణం, డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక):విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యం తో జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కరీంనగర్ లోని ఎస్. ఆర్. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ల మధ్యన మంగళవారం ఎమ్ వో యు కుదిరింది. మానవ వనరులను సద్వినియోగం చేయాలన్న లక్ష్యంతో రెండు ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్ ప్రొఫెసర్ రామకృష్ణ( జగిత్యాల ), డా. టీ. శ్రీనివాస్ ఈ ఒప్పందం కు దుర్చుకొని సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు మారిన కాలానుగుణంగా వచ్చిన వృక్ష శాస్త్ర విభాగంలోని మార్పులు, నూతన సాంకేతిక ప్రక్రియలు మానవ వనరుల వినియోగం, విద్యార్థుల్లో నూతన నైపుణ్యాల పెంపుదల కోసం ఈ ఒప్పందం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ మాట్లాడుతూ ఎం ఓ యు లింకేసులతోపాటు, ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం, స్టూడెంట్ ఎక్స్చేంజ్ ప్రోగ్రాం వలన తరగతి బోధన విద్యార్థుల మధ్య, కళాశాలల అధ్యాపకుల మధ్యన నూతన పొంతలు తొక్కుతుందని, ప్రయోగశాల విధివిధానాలను మరింత ప్రభావవంతంగా నేర్చుకొనుటకు, అవలంబించుటలో తోడ్పడుతుందని, రెండు ప్రభుత్వ కళాశాలల మధ్య ఈ ఒప్పందం ఐదు సంవత్సరాల పాటు ఉంటుందని, దీనిని మరింత ప్రభావవంతంగా సక్సెస్ గా వినియోగించుకోవడంలో రెండు కళాశాలల వృక్ష శాస్త్ర విభాగాధిపతులు మరింత కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల కు చెందిన డా. చంద్రయ్య, వృక్షశాస్త్ర సహాయ ఆచార్యురాలు డాక్టర్ డి. సుజాత, డాక్టర్ నరేష్ ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల వృక్షశాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ పడాల తిరుపతి, స్పోర్ట్స్, గేమ్స్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జి శ్రీధర్ రావు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ కుమార్, డాక్టర్ భౌతిక శాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ రామచంద్ర , రసాయన శాస్త్ర సహాయ ఆచార్యురాలు డాక్టర్ నీలి వాసవి, కళాశాల అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం

# నాణ్యమైన భోజనం అందించాలి

### - విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్న మంత్రి..- కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మె విరవించాలి..- కేజీబీవీ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్..





చిగురుమామిడి,డిసెంబర్24:(తెలంగాణ పత్రిక):కేజీబీవీ విద్యార్థులకు నాణ్యమైన విద్యను,నాణ్యమైన భోజనాన్ని అందించడంలో ఎలాంటి రాజీ పడొద్దని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు.మంగళవారం కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం చిగురుమామిడి మండల కేంద్రంలో కేజీబీవీ పాఠశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు.కేజీబీవి ఉపాధ్యాయులు సమ్మెలో ఉండటంతో విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యల పై నేరుగా మంత్రి పొన్నం ప్రభాకర్ నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు.పాఠశాలలో సగం మంది ఉపాధ్యాయులు సమ్మెలో ఉండగా విధుల్లో ఉన్న వారు అన్ని తరగతులు జరిగేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.ఇప్పటికే పూర్తైన పాఠాలను చదవడంతో పాటు ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల పరీక్షలు సమీపిస్తుండటం,ఇంకా సిలబస్ పూర్తి కాకపోవడం దృష్ట్యా కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మె విరమించాలన మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తక్షణమే సమ్మె విరమించి విధుల్లోకి హాజరుకావాలని కేజీబీవీ సమ్మె చేస్తున్న రాష్ట్ర నాయకులతో విద్యాశాఖ ఉన్నతాధికారులతో పోన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.వి ద్యార్థు లకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కేజీబీవీ పాఠశాలలో ప్రతి తరగతిలో విద్యార్థినులతో ముచ్చటించారు.ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన తరువాత అందుతున్న ఆహారం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన భోజనం అందుతుందని మెనూ ప్రకారం కూరలు,ఇతర ఆహార పదార్థాలు అందుతున్నాయని విద్యార్థులు తెలిపారు.పాఠశాల వంటగదిని అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.విద్యార్థులకు మధ్యాహ్నం వండిన వంటలు అన్నం కూరలను,అక్కడే ఉన్న కూరగాయలను పరిశీలించారు.వంటకు ఉపయోగించే వస్తువులు నాణ్యతలో రాజీ ఉండకూడదని ఆదేశించారు.విద్యార్థులకు అందుతున్న అరటి పండ్లను,కేజీబీవీ స్కూల్ పరిసరాలను పరిశీలించారు.స్కూల్ గ్రౌండ్ ఆవరణలో బుష్ క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాల్లో మునగ,జామ,నిమ్మ ,కరివేపాకు తదితర ఉపయోగపడే మొక్కలు నాటాలని సూచించారు.ప్రహరీ గోడ వద్ద ఉన్న పిచ్చి చెట్లు తొలగించి శుభ్రం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి,వివిధ శాఖలఅధికారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ చేస్తూ వ్యక్తి మరణానికి కారణం అయిన మైనర్ తల్లిపై కేసు నమోదు రిమాండ్‌కి తరలింపు

### - మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై,వాహన యజమానులపై క్రిమినల్ కేసులు- జిల్లా వ్యాప్తంగా మైనర్ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వారిపై 07 కేసులు నమోదు.-డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి.

రుద్రంగి, డిసెంబర్ 24,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ....రుద్రంగి మండల కేంద్రంలో బస్టాండ్ సమీపంలో తేదీ: 18.12.2024 రోజున రెండు ద్విచక్ర వాహనలు ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందినారు. రుద్రంగి మండలానికి చెందిన గడ్డం లక్ష్మి అనే మహిళ కొడుకు మైనర్ అయినప్పటికీ తనకి వాహనం ఇవ్వడం వలన తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదం చేయడం వలన కంటే.రాములు, వయసు 72 కు తీవ్రగాయాలు కావడంతో రక్తస్రావం ఎక్కువ అయి మార్గమధ్యంలో మృతి చెందాడం జరిగింది. కంటే నర్సయ్య ఏరెడ్డి ఫిర్యాదు మేరకు మైనర్ కు ద్విచక్ర వాహనం ఇచ్చిన మైనర్ వ్యక్తి తల్లిగడ్డం లక్ష్మి పై కేసు నమోదు చేసి అరెస్టు చేసిఈరోజు జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించడం జరిగింది.

**జిల్లా ప్రజలకు ముఖ్య గమనిక..**

మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లిదండ్రులు, వాహన యజమానుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయబడుతాయని,వారి భద్రత తల్లిదండ్రుల బాధ్యత హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పట్టుబడిన మైనర్లకు,వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని,మైనర్ ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వారిపై 07 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు..

# సంపాదకీయం

## ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్తాన్

ఐఎంఎఫ్ ఆర్థిక విధానాలతో ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్తాన్‌లో రాజకీయ సంక్షోభం కూడా తలెత్తకుండా నివారించాల్సిన బాధ్యత పిఎంఎల్(ఎన్), పిపిపి నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంపైన, సైన్యంపైన ఉంది. ప్రతిపక్ష నేతను విడుదలజేసేందుకు ప్రభుత్వం, సర్వాధికారిగా వ్యవహరిస్తున్న సైన్యం ససేమిరా అంటున్నాయి. ఇదే ప్రస్తుత పరిస్థితికి కారణం. సైన్యం మద్దతుతోనే ఇమ్రాన్ గద్దెనెక్కినప్పటికీ కొంతకాలం తరువాత తన అస్తిత్వాన్ని చాటుకునేందుకు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునేందుకు యత్నించారు. ఈ ధిక్కారాన్ని సైన్యం సహించలేకపోయింది. అదే సమయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఇమ్రాన్ చెలిమి చేయడం అమెరికాకు కోపం తెప్పించింది. అమెరికా సామ్రాజ్యవాదం, పాక్ సైన్యం కూడబలుక్కుని 2022లో ఇమ్రాన్ ప్రభుత్వాన్ని కూలదోశాయి. ఇమ్రాన్‌ను జైలులో పెట్టాయి. ఆ పార్టీని నాశనం చేయాలని చూశాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఎన్నికల గుర్తు 'క్రికెట్ బ్యాట్' పై నిషేధం విధించాయి. ఎన్నికల్లో రిగ్గింగ్ వంటి పలు అక్రమాలకు సైన్యం పాల్పడింది. అయినప్పటికీ స్వతంత్రులుగా పోటీ చేసిన ఇమ్రాన్ మద్దతుదారులు గణనీయమైన సంఖ్యలో పార్లమెంటులోకి ప్రవేశించారు. ప్రజల్లో ఇమ్రాన్ పట్ల అంతకంతకూ ఆదరణ పెరుగుతున్నదనడానికి తాజా నిరసనలే నిదర్శనం. పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడడానికి ఏ ఐఎంఎఫ్ విధానాలు కారణమో వాటినే మరింతగా అమలు చేయడానికి షెహబాజ్ ప్రభుత్వం పూనుకుంది. 700 కోట్ల డాలర్ల రుణం కోసం ఐఎంఎఫ్‌తో తిరిగి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విధానాలు పాక్ ఎదుర్కొంటున్న అధిక ధరలు, తీవ్ర రూపం దాల్చిన నిరుద్యోగం వంటి సమస్యలను ఏమాత్రం పరిష్కరించలేకపోయాయి. దీంతో ప్రజలు అసంతృప్తితో వీధుల్లోకి వస్తుండడంతో ప్రభుత్వం వీటిని నిరంకుశంగా అణచివేసేందుకు యత్నిస్తున్నది. ఇమ్రాన్ జైలులో నుండి ఇచ్చిన పిలుపునకు ఇంత పెద్దయెత్తున జనం స్పందించడానికి ఇది కూడా ఒక ముఖ్యకారణం. 'నా శత్రువు నోరు విప్పకుండా చేయగల బలం, బలగం, అధికారం నాకు ఉన్నప్పటికీ అతను తన అభిప్రాయాలను వెల్లడించే స్వేచ్ఛను నేను హరించను. చివరికి అతని మాటలు నాపై విమర్శలైనా సరే! అదే ప్రజాస్వామ్యం' అని అబ్రహాంలింకన్ అన్న మాటలు పాక్ పాలకుల చెవికెక్కుతాయా? నిరసనకారుల వాణి విని పరస్పర చర్చల ద్వారా సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోడానికి ప్రభుత్వం, సైన్యం సిద్ధం కావాలి. లేకుంటే తరువాత జరిగే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇటీవల కాలంలో బంగ్లాదేశ్, శ్రీలంకలో పరిణామాలు పాక్ పాలకులకు ఒక హెచ్చరిక కావాలి. పొరుగుదేశమైన పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపుతున్నవారిపై భద్రతా బలగాలు ఉక్కుపాదం మోపడం ఆందోళనకరం. జైలులో ఉన్న మాజీ ప్రధాని, పాకిస్తాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ (పిటిఐ) అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను విడుదల చేయాలంటూ ఖైబర్ ప్రావిన్స్ ముఖ్యమంత్రి అలీ అమిన్ గండాపుర్, ఇమ్రాన్‌ఖాన్ భార్య బుష్రా బీబీ ఇచ్చిన పిలుపునందుకుని రాజధాని ఇస్లామాబాద్‌కు 'లాంగ్‌మార్చ్' నిర్వహించిన లక్షలాది మంది పిటిఐ మద్దతుదారులపై ప్రభుత్వం అడుగడుగునా నిర్బంధాన్ని ప్రయోగించింది.. వేలాది మంది నిరసనకారులను ముందస్తు అరెస్టులు గావించింది. షిప్పింగ్ కంటైనర్లు, కాంక్రీట్ బారికేడ్లతో ఎక్కడికక్కడ రహదారులను దిగ్బంధించింది. ప్రధాన రహదారులను మూసివేసింది.. మొబైల్, ఇంటర్నెట్ సేవలను బంద్ చేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ రాజధాని నగరాన్ని షట్‌డౌన్ చేసింది. ఎంతగా నిర్బంధాన్ని ప్రయోగించినా, ఎన్ని అవరోధాలు కల్పించినా లెక్కచేయకుండా లక్షలాది మంది ఇస్లామాబాద్‌లోని డి చౌక్‌కు చేరుకున్నారు. అక్కడ కూడా ప్రదర్శన నిర్వహించకుండా అడ్డుకోవడంతో భద్రతా దళాలకు, నిరసనకారులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఈ ఘర్షణల్లో భద్రతా సిబ్బందితో సహా ఆరుగురు చనిపోయారు. అదే రోజు రాత్రి పెద్దయెత్తున పిటిఐ మద్దతుదారులను అరెస్టు చేశారు. ఈ పరిణామాలతో తాత్కాలికంగా ఆందోళన విరమించుకుంటున్నట్లు జైలు నుంచి ఇమ్రాన్‌ఖాన్ ప్రకటించారు. నిరసనకారుల డిమాండ్లు మాత్రం నెరవేరలేదు. ప్రజాతంత్ర హక్కుల పట్ల పాక్ ప్రజల్లో ఆకాంక్ష ఎంత బలంగా ఉందో తెలియజేయడంలో పిటిఐ నిరసన సఫలమైంది. క్రికెటర్‌గా, పాకిస్తాన్‌కు ప్రపంచకప్‌ను అందించిన ఇమ్రాన్‌ఖాన్ సైనిక కుట్రలకు భయపడి ఇతర పాలకుల్లా దేశం వీడి పారిపోలేదు. వాటిని ఎదిరించి నిలిచినందుకు ఆయన మీద 150కిపైగా క్రిమినల్ కేసులు పెట్టి కటకటాల వెనక్కి నెట్టారు.

## ఆశాల కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న సిఐటియు

### -సిఐటియులోకి భారీగా చేరిన ఆశా వర్కర్లు-ఫిక్స్డ్ వేతనం, పని భద్రత కోసం డిసెంబర్ 28న బస్సు జాత జయప్రదం చేయండి-ఆశ వర్కర్స్ యూనియన్(సిఐటియు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి పిలుపు



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పిహెచ్సి నుండి ఆశా వర్కర్లు సిఐటియు లో చేరారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి మాట్లాడుతూ ఆశాల కోసం సిఐటియు నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఆశాలు అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న ఆశా వర్కర్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని హితవు పలికారు. ఫిబ్రవరి నెలలో జరిగే బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు వెంటనే చెల్లించాలని, పని భద్రత కల్పించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, సామాజిక భద్రత కల్పిస్తూ రిటైర్ అయిన ఆశాలకు నెలకు పదివేల రూపాయలు పెన్షన్ చెల్లించాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 15 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆశా బస్సు జాత నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాత మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి 28వ తారీఖున చేరుకుంటుందని, ఆశాలందరు అధిక సంఖ్యలో జాతాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు తొర్రూర్ మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, పెద్ద వంగరమండల కార్యదర్శి రాపోలు వీరన్న, ఆశా నాయకురాళ్లు రేణుక, అరుణ, శోభ, సంధ్య, సునిత, సమ్మక్క, శ్రీలత, ఉపేంద్ర, ఇంద్ర, సంధ్య, శ్రీలత, స్వరూప, నాగేశ్వరి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి తొలగించాలి :పోచారం



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 24 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో ఏఐసిసి మరియు పిసిసి పిలుపు మేరకు బాన్సువాడ పట్టణంలో అంబెడ్కర్ చౌరస్తా నందు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని ప్రభుత్వ వ్యవసాయ సలహా దారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ఆధ్వర్యంలో
ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు రాజ్యాంగంతో దిక్సూచిని ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల పేద ప్రజల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ పై కేంద్ర మంత్రి పదవిలో ఉన్న అమీత్ షా దళిత వర్గాల మనోభావాలను దెబ్బతీసినందుకు కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించడమే కాకుండా బిజెపి పార్టీ నుండి ఆయనను తొలగించాలని
డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఖలేఖ్,మున్సిపల్ చైర్మెన్ జంగం గంగాధర్,మాజీ జెడ్పి కో ఆప్షన్ సభ్యులు అలీ బిన్ అబ్దుల్లా,ఎజాస్,మార్కెట్ కమిటీ చైర్మెన్ లు సురేష్ బాబా,శ్యామల,కృష్ణ రెడ్డి,అంజిరెడ్డి,హన్మాండ్లు,హన్మంత్,పవన్,శంకర్,అలీమొద్దీన్ బాబా,షాహబ్,శ్రవణ్,అజీమ్,అఫ్రోజ్,గతదితరులు నాయకులూ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలి

### - బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్ డిమాండ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక):-కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్, బిఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, కేంద్ర మంత్రి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్ డిమాండ్ చేశారు. మంగళవారం బీఎస్పీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న శాంతియుత నిరసన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్ మాట్లాడుతూ, కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉన్నటువంటి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్, బిఆర్ అంబేద్కర్ పై హేళన చేసే విధంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశ ప్రజలందరికీ, బహుజనులకు క్షమాపణ చెప్పాలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబిఎస్పి చెన్నూరు నియోజకవర్గం అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, బామ్ సేఫ్ నాయకులు వేముల కిరణ్, మంచిర్యాల పట్టణ నాయకులు ఏం రాములు, నస్పూర్ మండల అధ్యక్షుడు రామిల్ల రాజేష్, వేల్పుల తిరుపతి, బొజ్జ ప్రణయ్, మంతెన రవివర్మ, మైస మల్లయ్య, దుర్గం విజయ్ కుమార్, వేముల వీరేందర్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ,సిసి రోడ్డు పనులను పరిశీలించిన తోకల శ్రీనివాస్ రెడ్డి



రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 23, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మైలార్ దేవ్ పల్లి పద్మశాలి పురం,న్యూ దుర్గా నగర్, బాబుల్ రెడ్డి నగర్ లో భూగర్భ డ్రైనేజీ పనులు సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఏలాంటి నాణ్యత లోపాలు లేకుండా ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా పనులు పూర్తి చేయాలని అన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు దుర్గా నగర్ లోని నాలాపై స్లాబ్ పనుల కొరకై ప్రాజెక్ట్ ఆఫీసులతో మాట్లాడటం జరిగిందన్నారు. బాబుల్ రెడ్డి నగర్ లో రైన్ వాటర్ డ్రైనేజ్ లైన్ అవసరం ఉన్న చోట పొడిగించాలన్నారు. పూర్తి పనులు అనంతరం సిసి రోడ్ వేయాలని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ జిహెచ్ఎంసి అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా పనులు పూర్తి చేయాలన్నారు. ఎటమాలజి శానిటేషన్ సిబ్బంది కాలనీ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏజీ నరసింహమూర్తి వర్క్ ఇన్స్పెక్టర్ భాను హెచ్ ఎం డబ్ల్యు ఎస మేనేజర్ ఖాదర్ గ వర్క్ ఇన్స్పెక్టర్ లోక్నాథ్ జాషువా ప్రకాష్ స్థానిక నాయకులు కృష్ణ ఎల్వీ రెడ్డి జంగారెడ్డి వెంకటరమణ గుప్తా మన్మోహన్ రెడ్డి తలారి చిన్న శ్రీకాంత్ రెడ్డి పాండు యాదవ్ కృష్ణ యాదవ్ రమేష్ రెడ్డి శంకర్ గోపాల్ నాయక్ మధుసూదన్ శేఖర్ స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు లబ్ధిదారులకు పంపి చేసిన పోచారం



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 24 తెలంగాణ పత్రికకామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాన్సువాడ నియోజక వర్గంలోని 65 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 21,67,000/- ల చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు, లబ్ధిదారులు. మండలాల వారిగా సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల వివరాలు బాన్సువాడ గ్రామీణ మండలం 10 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 3,74,000/- బాన్సువాడ మున్సిపాలిటీ 08 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 2,52,000/- బిర్కూర్ మండలం 05 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 2,23,000/- నసురుల్లబాద్ మండలం 07 మంది లబ్దిదారులకు రూ 2,31,500/- మొస్రా మండలం ముగ్గురు లబ్దిదారులకు రూ 91,000/- చందూర్ మండలం నలుగురికీ లబ్దిదారులకు రూ 1,23,500/- వర్ని మండలం 10 మంది లబ్ధిదారులకు రూ 3,45,000/- రుద్రూర్ మండలం నలుగురికీ లబ్దిదారులకు రూ1,29,500/- కోటగిరి మండలం 9 మంది లబ్దిదారులకు రూ 2,90,000/- పోతన్గల్ మండలం ఐదు గురికీ రూ 1,07,500/- మొత్తం నియోజక వర్గం లో 65 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ 21,67,000/- అందజేయడం జరిగింది

## అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ



వలిగొండ మండలం తెలంగాణ పత్రిక.డిసెంబర్ 24.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం రేణుక ఎల్లమ్మ హాస్పిటల్ యజమాని డాక్టర్. రాఘవేంద్ర గౌడ్ నిఖీత దంపతుల
ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ తన వంతు సేవగా కఠోర దీక్షను పాటించే అయ్యప్ప స్వాములకు ఒక పూటైన అన్నప్రసాద వితరణ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని సంతోషం వ్యక్తం చేశారు అనంతరం గురుస్వాములు ఎల్లంకి మురళి గంగాపురం రాములు ఆధ్వర్యంలో అన్నదాతను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో దాసోజు వెంకటాచారి, బల్గురి దేవేందర్ రెడ్డి, దంతూరి స్వామి, బల్గురి నరేష్ రెడ్డి, పసునూరి ఆనంద్ ,తోటశేఖర్, మోటే లింగస్వామి, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు

## గోరిగ హరీష్ దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 24).తమ తల్లిదండ్రుల పోషణ నిమిత్తం వృత్తి రీత్యా బైక్ మెకానిక్ గా జీవనాన్ని కొనసాగిస్తున్న గోరీగా హరీష్ అకస్మాత్తుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం ఆ కుటుంబ సభ్యులకు తీరని శోకసముద్రం! కన్నీటి పర్వంతమైన ఆ కుటుంబ సభ్యులను 48 వ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు ఓదార్చే ప్రయత్నం చేసి ఆ కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పిస్తూ(10,000) పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి గోరిగే హరీష్ దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరిగే నాగులు, గుత్తి నవీన్, కాటం యాదయ్య, కునుపూరి మహేష్, డి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ లో అలరించిన క్రిస్మస్ వేడుకలు



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 24: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం లోని విజ్ఞాన్ హై స్కూల్ లో క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకుని మంగళవారం బాల బాలికలు గీసిన చిత్రలేఖనాలు,తయారుచేసిన క్రిస్మస్ ట్రీ, మేరీ వేషధారణ ఎంతో ఆకట్టుకుంది. నృత్యాలతో కూడిన ఆటపాటల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి వెనగండ్ల చంద్రమోహన్,ఉపాధ్యాయినిలు కుంచాల నిర్మల,కొనతం స్వప్న,యనమల్ల అనిత, మద్దెల నీరజ ,తోట అనిత, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక: కామారెడ్డి జిల్లా గత కొన్ని రోజులుగా తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బిక్కనూరి యాదయ్య, అయ్యాల సంతోష్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న సమ్మెకు వారు మంగళవారం మద్దతు తెలుపుతూ దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఉద్యోగుల డిమాండ్ పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. వెంటనే స్పందించి అటు విద్యార్థులకు ఇటు ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. విద్యా శాఖలో విలీనం చేసి అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు..



## వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు





తెలంగాణ పత్రిక.చందుర్తి మండలం.డిసెంబర్ 24.చందుర్తి మండలం జోగపూర్ గ్రామంలో వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ముందస్తు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పిల్లలు వివిధ వేషధారణలతో ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో పాఠశాల సిబ్బంది ప్రతిభ, మల్లీశ్వరి, సంధ్యారాణి, వనజ, మౌనిక, మాధవి, కవిత, శిరీష, అనిత, శ్రీలత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రుగొండ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



చంద్రుగొండ మండలం డిసెంబర్ 24 ( తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలో రైతు వేదిక నందు నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం తిప్పనపల్లి గ్రామంలో పలు చర్చిలను సందర్శించి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ పండుగను ఉద్దేశించి ప్రసంగించారు. మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రాబోవు మూడు రోజులపాటు తుఫాన్ కారణంగా వర్షాలు ఉండటం వలన ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు , మండల ఎస్సై, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## లోటస్ పాండ్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు.



హుజురాబాద్ డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, మాట్లాడుతూ పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. క్రిస్మస్ విశిష్టతను, జీసస్ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఏంజెల్, శాంటాక్లాజ్ వేషధారణలో క్రిస్మస్ విశిష్టత తెలిసేలా విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## జమియాతే హింద్.."సభను విజయవంతం చేయాలి"..!

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(డిసెంబర్ 24)సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్ కల్ మండలం హదునూర్ గ్రామంలో ఈ నెల 29 ఆదివారం జరగనున్న "జమియాతే ఉల్మాహే హింద్" కార్యక్రమానికి జహీరాబాద్ నియోజకవర్గంలోని "ఉల్మాహే హింద్" శ్రేణులు అధిక సంఖ్యలో సరళి వచ్చి సభను విజయవంతం చేయాలని జమియాతే ముఖ్య శ్రేణులు మీరు మక్సుద్ అలీ సాబ్ మమ్మద్ మౌలానా జమీర్ మహమ్మద్ ఆసిఫ్ బషీర్ ఖాన్ సాబ్ లు పిలుపునిచ్చారు సోమవారం మండలంలోని హద్నూర్ గ్రామంలో మధ్యాహ్నం సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈనెల 29 ఆదివారం గ్రామంలోని మజీద్ ప్రార్థన ఆలయ ఆవరణలో జరగనున్న "ఉల్మాహే హింద్" కార్యక్రమ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో అత్తర్ ఖాసీం మమ్మద్ యూసుఫ్ అబు బాకర్ ఖలీం సలీముద్దీన్ షబ్బీర్ ఖాన్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు పాల్గొన్నారు



# హక్కుల పట్ల అవగాహన లేక మోసపోతున్న వినియోగదారులు

### జిల్లా పోక్సో కోర్టుస్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ రామ్ భావ్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక):- వినియోగదారులు హక్కుల పట్ల అవగాహన లేక ఎంతో మోసపోతున్నారని జిల్లా పోక్సో కోర్టుహాస్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ రామ్ భావ్ అన్నారు. మంగళవారం జాతీయ వినియోగ హక్కుల దినోత్సవం సందర్భంగా విజిలెన్స్, యాంటీ కరప్షన్ కౌన్సిల్ వైస్ చైర్మన్హాదుర్గం వెంకటస్వామి అధ్యక్షతన జిల్లా కేంద్రంలోహాఏర్పాటు చేసిన సమావేశానికిహారామ్ భావ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ డా, రాజలింగు మోతె తో కలిసి ఆయన మాట్లాడుతూ, వినియోగదారులు నిరంతరం తమ హక్కులను తెలుసుకుంటూ, తమ జ్ఞానాన్ని,హానైపుణ్యాలను పెంచుకోవడం ఎంతో అవసరం అని అన్నారు. తప్పుడు ప్రకటనలతో, సందేశాలతో వినియోగదారులను మోసగించడంపెరిగిపోతుందన్నారు. దీంతో వినియోగదారుల హక్కుల, రక్షణ కోసం కొత్త చట్టాల ఆవశ్యకత పెరిగిందన్నారు. 1986 నాటి చట్టం స్థానంలో, 2019 లో మరో చట్టాన్ని రూపొందించిందని తెలిపారు. అది 2020 సంవత్సరంలో జూలై 20న దేశ వ్యాప్తంగా అమలులోకి వచ్చిందన్నారు. తక్కువ సమయంలో, అతి తక్కువ రుసుముతో దళారుల ప్రమేయం



లేకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ వినియోగదారుల పోరాన్ని ఆశ్రయించి వ్యక్తిగతంగా సత్వర న్యాయం పొందే సౌలభ్యం ప్రతి వినియోగదారానికి ఉందన్నారు. వినియోగదారులు తమ సేవ లోపాలు, వస్తువు లోపాలకు సంబంధించి మోసాలకు గురైనప్పుడు ఫోరంలో కేసులు వేసి పరిహారం పొందే హక్కుఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ వైస్ చైర్మన్ దుర్గం వెంకటస్వామి, సోషల్ డిటెక్టివ్ సెల్హారాష్ట్ర అధ్యక్షుడు ఆడెపు సురెందర్, సభ్యులు న్యాయవాది ఆడెపు కుమారస్వామి, నడిపెల్లి సునీల్ రావు, హనుమండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు మెరుగైన ఉచిత వైద్యం అందించడమే అపోలో రిచ్ లక్ష్యం

### - ఉచిత మెడికల్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి- గ్రామ ప్రజలకు సేవ చేయడం అదృష్టం- అపోలో మార్కెటింగ్ ఇంచార్జ్ రాజిరెడ్డి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబర్ 24: మిర్యాలగూడ డివిజన్ తుంగపహాడ్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం బీరాల విజయ్ సింహారెడ్డి ఆధ్వర్యంలో అపోలో రిచ్ మిర్యాలగూడ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య మెగా శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్ మార్కెటింగ్ ఇంచార్జ్ రాజిరెడ్డి మాట్లాడుతూ తన స్వగ్రామంలో తన విధులు నిర్వహిస్తున్న అపోలో రీచ్ హాస్పిటల్ మిర్యాలగూడ నుండి వైద్య శిబిరం నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, తన గ్రామ ప్రజల ఆరోగ్య పరిస్థితి మెరుగుపరచడంలో తన వంతు పాత్ర పోషించటం ఎంతో సంతోషకరంగా ఉందని తన భావాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఈ యొక్క నిర్వహణకు సహకరించిన బీరాల విజయసింహారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ క్యాంప్ ఇంచార్జ్ హరీష్ రెడ్డి,అపోలో హాస్పిటల్ డాక్టర్లు గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ తాజుద్దీన్ ఎమర్జెన్సీ



మెడిసిన్ మల్లికార్జున్ నవీన్ రవి, మార్కెటింగ్ ఎం రవికుమార్, మహేష్, కర్ణాకర్, పారామెడికల్ సైదులు హాస్పిటల్స్ సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కూలీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవ్యవసాయ కూలికి భరోసా ఇవ్వాలి

### - ఎలాంటి ఆంక్షలు లేకుండా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారము పేదలకు పథకాలు అందించాలి-నర్సంపేట మాజీ శాసనా సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

నర్సంపేట డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ప్రతి వ్యవసాయ కూలికి ఆంక్షలు లేకుండా ప్రతి ఏటా 12 వేల ఆర్థిక సహాయం చేయాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం ఇప్పుడు 100 రోజులు ఉపాధి పని పూర్తి చేసిన ఉపాధి కూలికి మాత్రమే 12 వేల ఆర్థిక సహాయం అందచేస్తామని ఆంక్షలు పెట్టడం మోసపూరితం , తెలంగాణ రాష్ట్రంలో ఒక గుంట నుండి ఆ పైగా ఎంతో కొంత వ్యవసాయ భూమిని కలిగిన సన్న చిన్న కారు రైతులే ఎక్కువగా ఉంటారు తమ భూమిలో పనిచేసుకొని మిగిలిన రోజులలో ఉపాధి పనులకు పోతూ జీవనం కొనసాగిస్తారు ఇలాంటి క్రమంలో అట్టి కుటుంబం 100 రోజుల పని దినాలు ఎలా పూర్తి చేస్తారు. ఉపాధి హామీ పనులు జరిగిన గడిచిన సంవత్సర కాలంలో ఏ గ్రామం లో పరిశీలించిన రెండు శాతం కు మించి వంద రోజుల పని దినాలు పూర్తిచేసిన కూలీలు లేరు ఇలాంటి ఆంక్షలు పెట్టి కొద్దో గొప్ప వ్యవసాయ భూమి కలిగిన వ్యవసాయ కూలీలకు ఈ పథకానికి అనర్హులని చేసే కుట్ర రేవంత్ ప్రభుత్వం చేస్తుంది. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి ఉంటే ఆ రైతు తన సొంత భూమిలో పనిచేసుకున్న కూలి దినాలు పరిగణంలోకి తీసుకునేది.కావున



వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలి లేదా జాబు కార్డు కలిగిన ప్రతి వ్యవసాయ కూలికి సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం అందించాలి. వరి పండించిన ప్రతి రైతుకు క్వింటాకు 500 బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి ఇప్పుడు సన్నాలు పండించిన వారికే బోనస్ అని చెప్పి రైతాంగాన్ని మోసం చేసిన విధంగానే వ్యవసాయ కూలీలను కూడా మోసం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు అయ్యేవరకు బి ఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తూ ప్రజలకు అండగా ఉంటూ ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని అడుగడుగున ఎండగడతామని హెచ్చరిస్తున్నాం.

# జీతభత్యాలు లేక వెలవెల !

### - గత 15 నెలలగా అందని వేతనాలు ?- కుటుంబ పోషణలు లేక అనేక ఇబ్బందులు- నిధులు విడుదల కాక అనేక కష్టాలు- చరవాణి చార్జీలే కష్టాలు తెస్తున్నాయంటూ రోదన-ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని సిబ్బంది విజ్ఞప్తి

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్రంలో పశుసంపద చాలా కీలకమైనది ఇటువంటి సంపదను కాపాడేందుకు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టింది అటువంటి పథకాలలో ఇంటి వద్ద పశువుల వద్దకే వైద్య వాహనం అన్న విధానాలతో రాష్ట్రంలో వందల కొద్ది వాహనాలను ఏర్పాటు చేసి అనేక లక్షల పశువులకు వైద్య సేవలను అందించే విధంగా రూపకల్పన చేసింది ఇటువంటి సేవలలో అనేక మూగజీవాలను రక్షించటం కూడా జరిగింది ఇటువంటి రక్షించే విధానంలో సిబ్బంది లేఖ పాత్ర అటువంటి సిబ్బందికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కొరతతో జీతభత్యాలను సైతం అందించలేక కుటుంబ పోషణలే అనేక ఇబ్బందులను గురిచేస్తున్నాయి ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాక యాజమాన్యం సైతం జీతాలు చెల్లించే పరిస్థితి లేదని స్పష్టత కనిపిస్తుంది చివరికి చరవాణి చార్జీలే సిబ్బందికి కష్టాలు తీస్తున్నాయని తక్షణమే ప్రభుత్వం స్పందించాలంటూ 1962 పశు సంచార వైద్య సిబ్బంది వేదన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని నియోజకవర్గానికి ఒక్కొక్క వాహనాన్ని చొప్పున నడిపిస్తున్నారు ఇటువంటి వాహనాలు రాష్ట్రంలోని సుమారు వందకు పైగా ఉన్నట్లు అధికారికంగా లెక్కలు చెబుతున్నప్పటికీ పనిచేసే సిబ్బంది కి మాత్రం జీతాలు లేక విలవిలలాడుతున్నారు 1962 సేవల్లో గత 15 నెలలుగా జీతాలు అందించలేని పరిస్థితిలో కాంట్రాక్టు ఉన్నట్లు తేటతెల్లమవుతుంది దీనికి ప్రధాన కారణం అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో పశు సంచార వైద్య సేవ కార్యక్రమానికి అరకోరి నిధులు కేటాయించడమే



ప్రభుత్వం మారి సంవత్సరం కావస్తున్న సుమారు 15 నెలలుగా జీతాలు లేక సిబ్బంది అనేక ఇబ్బందులకు గురికావడం ప్రభుత్వం స్పందించకపోవడం గమనరహం ఇటువంటి పరిస్థితులలో నియోజకవర్గంలో మూగజీవాలకు సేవలందిస్తున్న 19 62 పశుసంచార వైద్య సేవలు కొనసాగించడం కష్టతరంగా కొనసాగుతుందని సిబ్బంది తెలుపుతున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పశు సంచార వైద్య సేవలకు నిధులను వెంటనే విడుదల చేయాలని సిబ్బందిని ప్రభుత్వం గుర్తించే విధంగా కార్యక్రమం రూపకల్పన చేయాలని జిల్లా పశు సంచార వైద్య సేవకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు

## ట్రోఫీలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



బెల్లంపల్లి, డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక :బెల్లంపల్లిలోని ఆర్యవైశ్య భవన్లో ఈ నెల 29న యోగా, కరాటే జాతీయ స్థాయి పోటీలు జరుగనున్నాయి. కాగా పోటీలకు సంబంధించిన ట్రోఫీలను బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత చదువుతోపాటు ఆటపాటలలో నైపుణ్యం సాధించాలని, దేశానికి మంచి పేరు, తీసుకురావాలని వారు తెలిపారు, మన తెలంగాణ నుండి ప్రతి ఒక్క క్రీడాకారుడు దేశస్థాయి పోటీల్లో పాల్గొని దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో హరికృష్ణ, ఏసీపీ రవికుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచందర్, పీసీసీ మెంబెర్ శంకర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లయ్య, పోలీస్ అధికారులు ఎసిపి రవికుమార్ రూరల్ సీఐ అబ్జాలుద్దీన్, వన్టౌన్ సీఐ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్



బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక:పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ ను మంగళవారం బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ముదిరాజ్ కమిటీ సభ్యులని నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ అంబేద్కర్ కు పూలమాల వేసి కలెక్టర్ వినతి పత్రం అందజేత



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24:భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ గురించి రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ టీపీసీసీ పిలుపు మేరకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలోనిఅంబేద్కర్ చౌరస్తా వద్ద దిష్టిబొమ్మ దహనం అనంతరం కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కు వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ చేపట్టి అక్కడినుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ ఇలియాస్, మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ, గ్రంథాలయం చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుల మతాలకతీతంగా పండుగలు నిర్వహించుకోవాలి

### - క్రిస్టియన్ మత అభ్యున్నతి కి ప్రభుత్వం తోడ్పడుతుంది- ఎమ్మెల్యే విజయరమణ రావు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్-24 (తెలంగాణ పత్రిక): పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్ మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ముందుగా క్రిస్టియన్ సోదరులు ఎమ్మెల్యే విజయరమణ రావు కు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని. క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు. పెద్దపల్లి ప్రాంతంలో ఉన్న చర్చిల అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు ప్రత్యేకంగా తీసుకుంటామని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మత పెద్దలు, ఫాస్టర్స్, క్రైస్తవ సోదర సోదరీమణులు, పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## నూతన కరెంటు స్తంభాలను వేయించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట పట్టణానికి చెందిన 19వ వార్డు పరిధిలో ఈరోజు మంగళవారం నాడు నూతన కరెంటు స్తంభాలను వేయించిన తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీనియర్ నాయకుడు కాట ప్రభాకర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాట రఘు, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండి రాజేష్, కీసర రాజీవ్, మహాదేవుని రాజ్ వీర్, గుడికందుల సదానందం, కొలువుల నాని, కొలువుల స్వామి, అందె రంజిత్, గణపతి, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

## భారత రాజ్యాంగాన్ని బలహీనపరచాలని బీజేపీ ప్రయత్నిస్తుంది దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారత పౌరుడి పైన ఉంది

### ఖమ్మం నిరసన కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై భారత పార్లమెంట్‌లో హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా .. నేడు ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క . ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ .భారత రాజ్యాంగాన్ని అవమానించడాన్ని ఖండిస్తున్నాం భారత రాజ్యాంగం ఆవిష్కరణలో అంబేద్కర్ కృషి అమూల్యం భారత దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా నిలవగలిగింది అంటే, అది బాబాసాహెబ్ అంబేద్కర్ కృషికి వలనే సాధ్యమయింది . ఈ రోజున ప్రపంచమంతటా ఉన్న మేధావులు అంబేద్కర్ ఆలోచనలను విస్తున్నారు. అటువంటి మహానుభావుడిని అవమానించడం భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి పెద్ద ముప్పుగా భావించాలి. అమిత్ షా వ్యాఖ్యలు భారత రాజ్యాంగాన్ని అవమానించడమే హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో అంబేద్కర్ గురించి మాట్లాడిన తీరు భారత రాజ్యాంగాన్ని అవమానించడమే. హోం మంత్రి పదవి ప్రమాణ స్వీకారంలో భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తానని ఇచ్చిన ప్రమాణానికి విరుద్ధంగా ఆయన ప్రవర్తించారు. భారత రాజ్యాంగం అందించిన హక్కులు భారత రాజ్యాంగం: ప్రతి పౌరుడికి ఓటు హక్కును కల్పించింది. మహిళలకు సమాన హక్కులను కల్పించింది. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలను కల్పించింది. లౌకికతతో వివిధ మతాలను గౌరవించే స్వేచ్ఛను ప్రసాదించింది. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది ఈ రోజు ప్రతి పౌరుడికి ఉన్న హక్కులు, సివిల్ రైట్స్, వ్యక్తిగత స్వేచ్ఛలన్నీ భారత రాజ్యాంగం ద్వారా సంక్రమించాయి. వాటిని కాపాడుకునే బాధ్యత మనందరిదీ. అమిత్ షా రాజీనామా చేయాలి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అవమానించిన అమిత్ షా హోం మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. భారత రాజ్యాంగాన్ని బలహీనపరచాలని బీజేపీ ప్రయత్నిస్తుంది భారత రాజ్యాంగాన్ని బలహీనపరచాలని, రాజ్యాంగాన్ని మార్చాలని భారతీయ జనతా పార్టీ ప్రయత్నాలు చేస్తుందని , మా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం గత ఐదేళ్లుగా చెబుతోంది . ఇప్పుడు అమిత్ షా వ్యాఖ్యల ద్వారా అది నిజమవుతుందని స్పష్టమైంది. మల్లికార్జున్ ఖర్గే,రాహుల్‌గాంధీ , వేణు గోపాల్ దేశవ్యాప్తంగా ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్






రిప్రెజెంటేషన్ సమర్పించింది. ప్రజాస్వామ్య పరిరక్షణ ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి ప్రతి పౌరుడు ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని భట్టి విక్రమార్క ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ప్రచారం లో దూసుకుపోతున్న యువ నాయకుడు జనార్ధన్ న్యాంతాబాద్...





కరీంనగర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 24:కరీంనగర్ యువ నాయకుడు జనార్ధన్ న్యా%శీ%త బాద్ ఎస్ ఆర్ ఆర్ గ్రౌండ్ లో క్రికెట్ క్రీడాకారులను కలిసి వారితో మాట్లాడుతూ. యువత పోరాట ప్రతిమతో ముందుకు పోవాలని. యువత మత్తు కు బానిస అవుతున్నారని.. తప్పటడుగు వేయకుండా దృఢ సంకల్పం తో జీవితం లో ముందుకు పోవాలని.. క్రీడాకారులకు స్ఫూర్తిని నింపారు.. నిరుద్యోగ సమస్యను పారద్రోలాలి అంటే యువత రాజకీయాలవైపు దృష్టి పెట్టాలని చెప్పారు. అక్కడ క్రీడాకారులకు టి షర్ట్స్ మరియు క్రీడ సామాగ్రి సమకూర్చారు.. ఈ కార్యక్రమం లో స్టేట్ సోషల్ వెల్ఫేర్ జనరల్ సెక్రటరీ బాబాన్న, కుంబార్కర్ కృష్ణ, కిరణ్, మహేష్,అరవింద్, ఎల్ బి కే తదితరులు పాల్గొన్నారు..

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - పెట్టుబడి రెండింతలు అవుతుందని రియల్ మోసాల బారిన పడవద్దు.
### -సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ ముహంతి ఐపీఎస్.



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 24, (తెలంగాణ పత్రిక) సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లోహా 2024 సంవత్సరానికి సంబంధించిహా వర్షిక పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ పత్రిక సమావేశంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ ముహంతి, మాట్లాడుతూ గత సంవత్సరం 2023,తో పోల్చుకుంటే ఒక్క సైబర్ క్రైమ్ లో తప్ప మిగతా అన్నిటిలోనూ గత ఏడాది కంటే కొంతమేర నేరాలని ఆరికట్ట కలిగాము సైబర్ క్రైమ్ ఇంతలా పెరిగిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయని సైబర్ క్రైమ్ అరికట్టడానికి ప్రజల్లో అవగాహన కలిగేలా కొంతమంది ప్రముఖులతో పలు అవగాహన కార్యక్రమాలు చేసామని మునుముందు మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేసి ప్రజలకు సైబర్ క్రైమ్ పట్ల పూర్తి అవగాహన కలిగేలా చేస్తామని, అలాగేహా ఫ్రీ లాంచ్ ఆఫర్ లంటూ రియల్ మోసాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలు కూడా పెట్టుబడి రెండింతలవుతుందని అత్యాశకు పోయి రియల్‌హా మోసాలహాబారిన పడవద్దని ఈ విషయాన్ని పత్రికా ముఖంగా తెలియజేస్తూ, అలాగే రికవరీ చేసిన వాటి వివరాలను పాత్రికేయులకు వివరించారు, సైబర్ క్రైమ్ పిఎస్, సైబరాబాద్ పోలీసులు పురోగతి సాధించిన కేసుల వివరాలు, రికవరీహా చేసిన మొత్తం.. కేస్ రిజిస్టర్ సంఖ్య : 5717/2024, బాధితుడి రూ. 1,33,46,500/- పెట్టుబడి మోసం నుండి రూ. 96,00,000/- బాధితునికి తిరిగి చెల్లించబడింది.. కేస్ రిజిస్టర్ సంఖ్య : 6103/2024, (1) డిజిటల్ అరెస్ట్ మోసానికి పాల్పడినందుకు కేరళ రాష్ట్రం ఎర్నాకులం నుండి నిందితుడిని అరెస్టు చేసి, రూ. 61,76,157/- మరియు నిందితుడి వద్ద నుండి నేరారోపణ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.. కేసు రిజిస్టర్ సంఖ్య : 3012/2024, బాధితుడి రూ. 60,00,000/- డిజిటల్ అరెస్ట్ మోసం మరియు మొత్తం కోల్పోయిన మొత్తం రూ. 60,00,000/ - బాధితునికి తిరిగి చెల్లించబడింది.. కేస్ రిజిస్టర్ సంఖ్య : 5241/ 2024, బాధితుడి రూ. 72,57,874/- పెట్టుబడి మోసం నుండి రూ. 56,00,000/- బాధితునికి తిరిగి చెల్లించబడింది.. కేస్ రిజిస్టర్ సంఖ్య : 4305/2024, బాధితుడి రూ. 1,23,28,373/- పెట్టుబడి మోసం నుండి రూ. 42,00,000/- బాధితునికి తిరిగి చెల్లించబడింది.. కేస్ రిజిస్టర్ సంఖ్య : 2018/2024, బాధితుడి రూ. 18,26,194/- డిజిటల్ అరెస్ట్ మోసం మరియు మొత్తం కోల్పోయిన మొత్తం రూ. 18,26,194/ - బాధితునికి తిరిగి చెల్లించబడింది.. సర్టిఫైడ్ క్రైమ్ ప్రివెన్షన్ స్పెషలిస్ట్, క్రిప్టోకరెన్సీ మోసానికి వ్యతిరేకంగా జరిగిన దాంట్లోహా గణనీయమైన ప్రభావాన్ని చూపింది, మొత్తం ?11.3 కోట్ల (13.44 మిలియన్ యు ఎస్ డి టి) నష్టంతో 34 కేసులను విశ్లేషించింది. ప్రైవేట్ వాలెట్ల యొక్క బహుళ గొలుసులను ఛేదించడం, 89 ప్రమేయం ఉన్నహా వాలెట్లలో 51,ని గుర్తించింది మరియు ఓ కే ఎక్స్‌హా మరియు బినాన్స్‌హా వంటి ప్రధాన ఎక్స్చేంజీలలో డెబిట్ ఫ్రీజ్‌లను సురక్షితం చేసింది. మేము ఒక సందర్భంలో ?9.3 లక్షలు (11,089.55 యు ఎస్ డి టి) మరియు మరొక సందర్భంలో 1.65 లక్షలు (1,969.22 యు ఎస్ డి టి)తో రికవరీ ప్రక్రియను ప్రారంభించాము, ఈ సంక్లిష్ట డిజిటల్ ల్యాండ్‌స్కేప్.. మరిన్ని నిధులను రికవరీ చేసి న్యాయం జరిగేలా మేము కృషి చేస్తామని మా అవిశ్రాంత ప్రయత్నాలు కొనసాగుతాయి తెలియజేశారు, ఈ 2024 వార్షిక పత్రికా సమావేశంలో సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, ఐపీఎస్. తో పాటు పాల్గొన్న అధికారులు మాదాపూర్ డిసిపి డా. వినీత్ జీ, ఐపీఎస్., మేడ్చల్ డిసిపి ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్. బాలానగర్ డిసిపి కె. సురేష్ కుమార్, ఐపీఎస్.రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్. శ్రీనివాస్, ఐపీఎస్, డీసీపీ క్రైమ్స్ కె నరసింహ, ఐపీఎస్,(ఉమెన్ మరియు చిల్డ్రన్ సేఫ్టీ వింగ్) ( ఉమెన్ మరియు చిల్డ్రన్ సేఫ్టీ వింగ్) డిసిపి సృజన కర్ణం, ఎకనామిక్ ఆ ఫ్రెండ్స్ వింగ్ డిసిపి కె ప్రసాద్, సైబర్ క్రైమ్స్ డిసిపి బి. శ్రీ బాలా, డిసిపి స్పెషల్ బ్రాంచ్ సాయి శ్రీ, రోడ్ సేఫ్టీ వింగ్ డిసిపి ఎల్ సి, నాయక్, మేడ్చల్ ఎస్ఓటి డిసిపి శ్రీనివాస్, మాదాపూర్ ఎస్ ఓ టి, డిసిపి శోభన్ కుమార్, సైబరాబాద్ కార్ (హెచ్ ఆర్ టి ఆర్ ఎస్)డిసిపి సంజీవ్, మాదాపూర్ ట్రాఫిక్ డిసిపి సాయి కుమార్, మాదాపూర్ లా అండ్ ఆర్డర్ ఏడిసిపి జయరాం, మాదాపూర్ (ఎం అండ్ ఓ) ఏడిసిపి జయరామ్, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ వీరన్న, (హెచ్ క్యూ ఆర్ టి ఎస్) ఏడిసిపి షేక్ షమీర్, ఏడిసిపి అడ్మిన్ రవిచందన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి రవికవి కుమార్, బలాల్‌నగర్ లా అండ్ ఆర్డర్ ఏబిసిపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

## వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యబోధన సాగాలని నోడల్ అధికారి షేక్ సలాం

బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యబోధన సాగాలని నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు. బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. అధ్యాపకుల అకడమిక్ రిజిస్ట్రర్లు తనిఖీ చేశారు. అధ్యాపకులు బోధించే 90 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రకారం విద్యార్థులు బాగా చదివి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పల్లకి సేవ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక) ఉప్పల భగయత్ లో స్వయంభుగా విరిసిన కాలభైరవ స్వామి ద్వితీయ బ్రహ్మోత్సవాలు ఆదివారం సోమవారం అంగరంగ వైభోగం గా జరిగాయి, రెండవ రోజు ఆదివారం జయంతి సందర్భంగా ముగింపు కార్యక్రమంలో భాగంగా పల్లకి సేవ లో కాలభైరవ స్వామి ఆలయం నుండి బొప్పని చెరువు కట్ట మైసమ్మ ఆలయం వరకు పల్లకిలో ఊరేగింపు జరిగింది ఈ కార్యక్రమంలో అశేష జనం భక్తులు ఆలయ కమిటీ కార్యకర్తలు పూజారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తిరిగి కాలభైరవ స్వామి చేరుకునే వరకు సాంస్కృతిక నృత్యాలు, మహిళలు కోలాటం వివిధ రకాల నృత్యాలతో ఆనందంగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు అనంతరం ఆలయ పూజారి ఉదయ పంతులు రామకృష్ణ పద్ధతులు ఆధ్వర్యంలో ముగింపు పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నందుకు, నిర్వహించిన బ్రహ్మోత్సవాలలో కార్యకర్తలు భక్తులు కాలభైరవ స్వామికి సేవలు చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ భక్తులకు ఆశీర్వచనం ఇచ్చి దీవెనలు అందించారు

## జాతీయస్థాయిలో బంగారు పతకాన్ని సాధించిన కాకతీయ విద్యార్థిని



నర్సంపేట డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని కాకతీయ గ్రాడ్యుయేట్స్ జూనియర్ కళాశాల ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న కే. సాయి నికిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జాతీయస్థాయిలో నిర్వహించిన కుంగ్ ఫు మరియు కరాటి పోటీల్లో కట్ ఆఫ్ విభాగంలో బంగారు పతకాన్ని సాధించడం జరిగింది. అదేవిధంగా ఢిల్లీలో జరిగిన 68వ జాతీయస్థాయి యస్ జి ఎఫ్ వుష్ క్రీడా విభాగంలో పాల్గొని బహుమతి పొందడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినికి కళాశాల డైరెక్టర్ గోగుల ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ వీరమల్ల మాధవరెడ్డి, ఏవో వీరారెడ్డి మరియు అధ్యాపకులు అభినందించారు. డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో నైపుణ్యం చాటాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

## భారత్ బ్రాండ్ స్కీమ్ ప్రోడక్ట్ వాహనాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



కరీంనగర్ డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక :కేంద్ర ప్రభుత్వం, నాఫెడ్ ఆధ్వర్యం లో భారత్ బ్రాండ్ స్కీమ్ పేరిట ప్రవేశపెట్టిన నిత్యవసర వస్తువుల వాహనాలను మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నాఫెడ్ స్టేట్ డిప్యూటీ మేనేజర్ పట్నాయక్ , నైవేద్యం ఫుడ్స్ నిర్వాహకులు బోనగిరి సంతోష్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. భారత్ ప్రోడక్ట్ స్కీమ్ లో 30 రూపాయలకే కిలో భారత్ అటా పేరుతో గోధుమపిండి, 70 రూపాయలకే కిలో భారత్ దాల్ పేరుతో శనగ పప్పు , 34 రూపాయలకి కిలో భారత్ రైస్ పేరుతో బియ్యం సబ్సిడీ ధరలలో ప్రజలకు నిత్యావసర సరుకులు ఇంటి వద్దకే వ్యాన్లలో చేరవేయనున్నారు.తెలం గాణ లో శ్రీ నైవేద్యం ఫుడ్స్ వారు డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నారు . ఈ భారత్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేయటానికి ప్రజలు వారి పేరు , ఫోన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది.

## అమిత్ షా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్..

### ఎమ్మెల్యే డా. సంజయ్

జగిత్యాల పట్టణం డిసెంబర్ 24, (తెలంగాణ పత్రిక):తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ, జగిత్యాల జిల్లా డిసీసీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపుమేరకు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల రాజ్యసభలో అవమానకరంగా అవహేళనగా మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్లో రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, నాయకులు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమిత్ షా వారి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలు అంబేద్కర్ ను భగవంతుని స్వరూపంగా భావిస్తారు. ఉన్నతస్థాయి పదవిలో ఉండి అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా కించపరిచే విధంగా మాట్లాడడం బాధాకరం అన్నారు. ప్రజాస్వామ్య వాదులు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ వ్యతిరేకుల తీరును ఖండించాలన్నారు. వివిధ కులమతాలు సంస్కృతులు భాషలతో ఉన్న భారతదేశాన్ని ఐకమత్యంగా ఉంచిన రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు అంబేద్కర్ గా దేశానికి మార్గం చూపిన మహనీయుడు అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు అనగారిన వర్గాలకు అభ్యున్నతి కోసం తపించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని ప్రపంచ వ్యాప్తం గా అత్యధిక విగ్రహాలు కలిగిన మహానుభావుడు అంబేద్కర్ కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు సాధనకు, స్ఫూర్తి కోసమే విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నాం అన్నారు. రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు, విప్ ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు అమిత్ షా మాటలను ఖండిస్తూ జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అంబేద్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. దుమాల రాజకుమార్, చెరుకు జాన్, శ్రీరామ్ బిక్షపతి, ధమ్మని బాలముకుందం, అడువాల లక్ష్మణ్, పాలెపు రాజేంద్రప్రసాద్, ప్రకాష్, మహేశ్వరరావు, రాజా గౌడ్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, కత్రోజ్ గిరి, రంగుమహేష్, మల్లయ్య , చెనీ సురేందర్, రమేష్ నాయకులు పాల్గొన్నారు.



## శంషాబాద్ లో రెండు డీసీఎంలు 'డి ' డ్రైవర్ కు తీవ్ర గాయాలు

రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 24, తెలంగాణ పత్రిక.. శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం చోటుచేసుకుంది ఆగి ఉన్న డీసీఎంను మరో డీసీఎం ఢీకొట్టడంతో డీసీఎం క్యాబిన్లో డ్రైవర్కు కాళ్లు పూర్తిగా నుజ్జు నుజ్జు అయ్యాయని. ప్రమాద స్థలము చేరుకున్న పోలీసులు క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ను క్రేన్ సహాయంతో బయటకు తీసి ఆసుపత్రి కి పంపించారు . పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై మంగళవారం ఔటర్ రింగ్ రోడ్డుపై,ఆగివున్న డీసీఎం నీ వెనకాల నుండి వచ్చిన మరో డీసీఎం డికొట్టడం తో డీసీఎం క్యాబిన్లో ఇరుక్కుపోయిన డ్రైవర్ రెండు కళ్ళు విరిగాయని స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు .దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీసులు క్రేన్ సహాయంతో డిసిఎంలో ఇరుక్కుపోయిన డ్రైవర్ను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.



## జనసేన క్రియాశీల కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేత

నర్సంపేట డిసెంబర్ 24(తెలంగాణ పత్రిక ప్రతినిధి)ఇటీవల కిడ్నీ సమస్యతో బాధపడుతూ వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రెండు సార్లు సర్జరీ చేయించుకుని డిశ్చార్జ్ అయిన నర్సంపేట నియోజకవర్గం బుధరావుపేట గ్రామానికి చెందిన గుండెగాని.దీపక్ ని నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్ అతని ఆరోగ్యం పట్ల యోగ క్షేమాలు తెలుసుకొని నర్సంపేట నియోజకవర్గ జనసేన తరఫున 4,000/- రూపాయల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల ల బియ్యాన్ని అందించడం జరిగింది.

# అక్షర పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు




నర్సంపేట డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి) పట్టణంలోని అక్షర ద ఇంటిగ్రేటెడ్ హై స్కూల్ నందు ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల అధినేత డా: వనజ రాజేంద్రప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్టింగ్ చేసి క్రీస్మస్ వేడుకలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... ఏసుక్రీస్తు పుట్టినరోజును క్రీస్మస్ పండుగగా జరుపుకుంటారని తెలిపారు క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి కి చిహ్నమని అన్నారు. విద్యార్థులు ఒకరి పట్ల ఒకరు ప్రేమతో శాంతియుతంగా మెలగాలని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ జీవిత చరిత్రను తెలిపే విధంగా స్క్రిప్ట్ రూపంలో డాన్స్ ప్రదర్శించారు. అనంతరం వింటర్ సీజన్ సెలబ్రేషన్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వింటర్ సీజన్ లో ధరించే స్వెటర్ మఫ్లర్ గ్లౌజులు సాక్సు మంకీ క్యాప్స్ వేసుకొని వచ్చారు. శీతాకాలంలో అందరూ సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని అందుకుగాను చలికాలంలో స్వెటర్లు,మఫ్లర్లు, తప్పనిసరిగా ధరించాలని చైర్మన్ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, భవాని, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మాకు దేవుడే: అమిత్ షా క్షమాపణలు చెప్పాలి





తెలంగాణ పత్రిక ప్రతినిధి 25 మహబూబ్నగర్ జిల్లా కేంద్రం లోని అంబెద్కర్ విగ్రహం ముందు మహబూబ్నగర్ జిల్లా బి ఎస్ పి పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. మహబూబ్నగర్ జిల్లా పార్టీ ఇంచార్జి గుద్దేటి గంగాధర్ మాట్లాడుతూ, అమిత్ షా వెంటనే మంత్రి అడవితి రాజీనామా చేయాలన్నారు, దేశ ప్రజలకు చేమాపణలు చెప్పాలని అయన డిమాండ్ చేసారు. అనంతరం మహబూబ్నగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు ధారా రాంచంద్రం మాట్లాడుతూ. మాకు అంబెద్కర్ తప్ప మరోదేవుడు లేదన్నారు. మాకు హక్కులను రాజ్యాంగంన్ని అందించిన అంబెద్కర్ మా నిజమైన దేవుడని అన్నారు. ధర్నా కార్యక్రమం అనంతరం మహబూబ్నగర్ లోనే తెలంగాణ చౌరస్తా నుంచి కలెక్టర్ కార్యాలయానికి పార్టీ శ్రేణులు రైలీగా వెళ్లి కలెక్టర్ కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జి గుద్దేటి గంగాధర్ జిల్లా ప్రెసిడెంట్ దార రామచంద్రయ్య మహబూబ్నగర్ నియోజకవర్గ ప్రెసిడెంట్ దశరథ్ నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణంరాజు దేవరకద్ర నియోజకవర్గ ప్రెసిడెంట్ సత్యసాగర్ అదేవిధంగా బీఎస్పీ జడ్చర్ల నియోజకవర్గ ప్రెసిడెంట్ శ్రీకాంత్ ముదిరాజ్ అదేవిధంగా సీనియర్ నాయకులు రామచంద్ర యాదవ్ గుల్ల శ్రీనివాసులు మహబూబ్నగర్ డిస్ట్రిక్ట్ ఉపాధ్యక్షులు సంధ్య పాకు మాసన్న వివిధ పార్టీ అభిమానులు కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు

# కేంద్ర హెూమ్ మినిస్టర్ అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలను ఖండించిన బిఎస్పీ



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24:కుమారి మాయావతి, రాష్ట్ర అధ్యక్షులు సర్కిక్యూలర్ ప్రకారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీఎస్పీ ఆధ్వర్యంలో కేంద్ర హెూమ్ మినిస్టర్ అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం నిరసన కార్యక్రమం చేయడం జరిగిందని డి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడు హరిలాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, అమిత్ షా కు వ్యతిరేకం గా నినాదాలు చేసి జిల్లా కలెక్టర్ వినతి పత్రాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో లో కామారెడ్డి బిఎస్పి నాయకులు నీరడి ఈశ్వర్ న్యాయవాది, ఉపాధ్యక్షులు రాజేందర్, జుక్కల్ నియోజకవర్గం అధ్యక్షులు రోహిదాస్, కామారెడ్డి అసెంబ్లీ ఉపాధ్యక్షులు నత్తి జీవన్ బాన్స్వాడ బిట్స్ ఇంచార్జ్ బండారి చరణ్, కామారెడ్డి మండల అధ్యక్షులు కోటగిరి మండల అధ్యక్షుడు ఇందూరు సాయిలు, పోతంగల్ ఉపాధ్యక్షులు దశరథ్, పిట్లం మండల ప్రధాన కార్యదర్శి రాములు, రుద్రూర్ టౌన్ నుండి గైన సాయిలు, శ్రీకాంత్,ప్రశాంత్, మారుతి జిల్లాలోని వివిధ అసెంబ్లీ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# 100 సంవత్సరాలు కలిగిన మెదక్ జిల్లా చర్చికి మొట్టమొదటిసారిగా వచ్చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు





తెలంగాణ పత్రిక ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్ 24:రాష్ట్ర ముఖ్య మంత్రి గారి పర్యటనకు భారీ బందోబస్తు సందర్భంగా బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన మల్టీ జోన్ ఐజి శ్రీ. చంద్ర శేఖర్ రెడ్డి ఐపీఎస్ మరియు జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. జిల్లా కు విచ్చేస్తున్న ప్రముఖుల పర్యటనకు, క్రిస్మస్ వేడుకలకు 1000 మందితో పటిష్టమైన బందోబస్తు విధులు క్రిస్మస్ జాతర పై కమాండ్ కంట్రోల్ సి.సి. కెమెరాల ద్వారా నిఘా సమాచారం కోసం ప్రత్యేక పోలిస్ కంట్రోల్ రూమ్ జిల్లా ఎస్.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. ఈ నెల 25 వ తేదీన మెదక్ జిల్లా ఎడపాయల మరియు ప్రపంచ ప్రసిద్ది సి.ఎస్.ఐ. చర్చ్ అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా విచ్చేస్తున్న రాష్ట్ర తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటన సందర్భంగా మల్టీ జోన్ ఐజి శ్రీ. చంద్ర శేఖర్ రెడ్డి ఐపీఎస్ పరిశీలించి రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రిరేవంత్ రెడ్డి పర్యటన కోసం తీసుకోవాల్సిన పటిష్ట బందోబస్త్ చర్యలపై పోలీస్ అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగినది. ఎస్.పి మాట్లాడుతూ... ఈ నెల 25వ తేదీన మెదక్ జిల్లా ఎడపాయల మరియు ప్రపంచ ప్రసిద్ది సి.ఎస్.ఐ. చర్చ్ అభివృద్ది కార్యక్రమాలలో భాగంగా విచ్చేస్తున్న రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రి. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్నీ జాగ్రత్త చర్యలు తీసుకున్నామని అదేవిదంగా వాహనాల పార్కింగ్ గురించి, ట్రాఫిక్ నియంత్రణ గురించి పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర గౌరవ ముఖ్య మంత్రి . రేవంత్ రెడ్డి మొదటగా ఎడపాయల వన దుర్గా అమ్మవారిని దర్శించుకుని అక్కడ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి అక్కడి నుండి ఆసియా ఖండం లోనే అతి పెద్దదైన క్రైస్తవ దేవాలయానికి విచ్చేసి అక్కడ ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం అక్కడ చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి అక్కడి నుండి జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయానికి వచ్చి ఇక్కడి నుండి హైదరాబాద్ కి వెళ్లనున్న నేపద్యంలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందిని సెక్టార్ లుగా ఏర్పాటు చేసి జిల్లా ఎస్.పి. గారి పర్యవేక్షణలో దాదాపు 1000 మందితో పటిష్టమైన బందోబస్తు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బందోబస్త్ ను కమాండ్ కంట్రోల్ సి.సి. కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు. జాతరకు వచ్చే భక్తులు తమ యొక్క వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా పార్కింగ్ కోసం కేటాయించిన స్థలాల్లోనే తమ వాహనాలను నిలుపుకోవాలని తెలిపినారు. తమ వెంట తీసుకోని వచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులను నమ్మి తమ యొక్క వస్తువులను ఇవ్వరాదని అన్నారు. జాతరలో ఎవరైనా చిన్న పిల్లలు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ లో వారి వివరాలు తెలిపాలని, అనుమానితంగా వుండే వస్తువులు, వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో కనిపిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ లో తెలపాలని అన్నారు. జాతరలో భద్రతలో భాగంగా బి.డి.టీం, డాగ్ స్వాడ్ లను ఏర్పాటు చేయడం జరిగినదని, భద్రతలో విషయంలో ఎలాంటి రాజీపడ కుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని, భద్రత విషయంలో ప్రజలు పోలిసు వారికి సహకరించాలని కోరారు. క్రిస్మస్ వేడుకలకు చర్చి సందర్శించే భక్తులు సుఖ సంతోషాలతో పండుగను జరుపుకోవాలని, సామాజిక దూరం పాటించాలని, జిల్లా ప్రజలకు ఎస్.పి. క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మరియు నిజామాబాద్, కామారెడ్డి,సిద్దిపేట కరీంనగర్, రామగుండం, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నిర్మల్ జిల్లాల సిబ్బంది పాల్గొన్నారు.





# నల్లగొండ ట్రాఫిక్, చిట్యాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

**-కమ్యూనిటీ పోలిసింగ్ గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పించాలి**

**-పట్టణంలో ట్రాఫిక్ నివారణ చర్యలకు ప్రత్యేక కార్యాచరణ**

**-ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**





తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 24:నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్, చిట్యాల పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి ఎస్సై లను అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి పలు రికార్డులను పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్దవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు.

కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హైవే వెంట ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ జిల్లా ఎస్పి నల్లగొండ జిల్లాలో ప్రజలకు ట్రాఫిక్ నియంత్రణ ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు.ట్రాఫిక్ నియంత్రణ కొరకు నూతనంగా వచ్చిన వారిలో 22 మంది సిబ్బంది వీరిలో 5 గురు మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందనీ అన్నారు.

వీరు పట్టణంలోని ప్రధాన కూడలిలో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విదులు నిర్వహించనున్నారనీ తెలిపారు.దురదృష్టవశాత్తూ పట్టణంలోని హెవి వెహికిల్ క్రింద పడి ప్రమాదానికి గురై ఒక బాలుడు మరణించాడని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పట్టణంలోకి హేవి వెహికిల్స్ రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా ప్రజలు కూడా పోలీస్ వారి సూచనలు పాటిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించడం ద్వారా జరిగేటువంటి రోడ్ యాక్సిడెంట్లను నివారించవచ్చని తెలియజేశారు. అదేవిధంగా వాహనదారులు కచ్చితంగా వాహనానికి సంబంధించిన కాగితాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలియజేశారు. వాహనాలు అతివేగంగా, రాంగ్ రూట్లో వాహనాన్ని నడిపి ప్రమాదాన్ని కొని తెచ్చుకోకూడదని తెలియజేశారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించి హెల్మెట్ ను ధరించాలని తెలియజేశారు. ప్రతిరోజు వెహికల్ చెకింగ్ లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ , రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి వాటిని గుర్తించి వారికి ఫైన్ విధించడం జరుగుతుందని రోడ్డుపైన వాహనాలను పార్కింగ్ చేయకుండా నిర్దేశించిన ప్రదేశంలో పార్కింగ్ చేయడం ద్వారా ట్రాఫిక్కు అంతరాయం ఉండదని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట నల్లగొండ డి.యస్.పి శివ రాం రెడ్డి,చిట్యాల సి.ఐ నాగరాజు, ట్రాఫిక్ సీఐ రాజు, చిట్యాల యస్.ఐ ధర్మా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



తెలంగాణ పత్రిక డిసెంబర్ 24 ఝరాసంగం మండలం మచునూర్ గ్రామ శివారుల్లో అధ్యక్షులు వెంకటేశం గారి వ్యవసాయ పొలంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన పెన్ గన్ న్యూస్ ఎడిటర్ రాయికోటి నర్సిములు విచ్చేసి మాట్లాడుతూ లోక రక్షకుడు ఏసుప్రభువు పుట్టినరోజు వేడుకలకు ప్రజలందరూ సిద్ధంగా ఉండాలని కొనియాడారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు. క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథులకు బి ఆర్ ఎస్ అధ్యక్షులు వెంకటేశం గారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సంఘ కాపరి టి రాజు గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు రాములు పాసర్ల రాములు మాజీ సమీదాస్ వినయ్ కుమార్, రాము, సునీల్ వార్డు సభ్యులు తులజారామ్, సంజీవ్,రాజరత్నం దేవిపుత్ర దయానంద్ ఆంధ్రయ్య గ్రామస్తులు మాణిక్ రావు,షాలోమ్,కిష్టప్ప రత్నయ్య వై రాజ్ కుమార్ గ్రామ పెద్దలు బాలన్న బస్వరాజ్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**-ముఖ్య అతిథిగా హాజరైన భారాస రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి)**



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక):-ఇబ్రహీంపట్నం మండలం కర్ణంగూడ గ్రామంలో అయ్యప్ప స్వామి భక్తులు ఎంపల్ల రవీందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారాస రాష్ట్ర యువ నేత మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అయ్యప్ప శరణు ఘోషతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. అయ్యప్ప స్వామి మాలధారులు భజనలతో హెూరెత్తించారు. మణికంఠుని నామస్మరణతో రంగురంగుల పూలతో 18 మెట్లను సుందరంగా అలంకరించి పడి వెలిగించారు. హరిహరసుతునికి అభిషేకం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ని శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ రంగారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ సత్తు వెంకట్ రమణ రెడ్డి,మాజీ ఎంపీపీపి కృపేష్,సీనియర్ నాయకులు ఆకుల సురేష్,మండల అధ్యక్షులు చిలకల బుగ్గరాములు,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్,బొర్ర టిల్లు (రమేష్),ఎంపీటీసీ ఫోరం మండల్ మాజీ అధ్యక్షులు ఏనుగు భరత్ రెడ్డి,మండల నాయకులు మాజీ ఉపసర్పంచ్ పండాల దేవేందర్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఏంపల్ల గోవర్ధన్ రెడ్డి,మాజీ సర్పంచ్ వంగటి కవిత తిరుమల్ రెడ్డి,కొండ్రు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మనుధర్మంపై యుద్ధం ప్రకటించిన పెరియార్ డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబరు 24, (తెలంగాణ పత్రిక):పేద వర్గాల జీవితాల బాగుకోసం మనుధర్మంపై యుద్ధం ప్రకటించిన పెరియార్ రామస్వామి 51వ వర్ధంతిని మండల కేంద్రమైన గజ్వేల్ లో మంగళవారం అంబేడ్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి మాట్లాడుతూ పెరియార్ రామస్వామి నీతి, నిజయితీ, సేవాభావంగల వ్యక్తని, బడుగుబలహీన వర్గాల కోసం పాటుపడిన మహానుభావుడు అన్నారు. మనువాదంపై యుద్దం ప్రకటించి బడుగుల జీవితాల కోసం జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలకు గౌరవం లేకుండా కులం, మతం పేరుతో ఏళ్ల నుంచి అసమానతలకు కారణమైన మనువాద వ్యవస్థపై ఆత్మగౌరవ పోరాటం చేసిన వ్యక్తి రామస్వామి అన్నారు. బహుజన సమాజాన్ని కులాల పేరుతో విడదీసి, ఆత్మగౌరవం లేకుండా అవమాన పరిచిన మనువాదుల గుండెల్లో తుపాకీ తూటగా మారిన గొప్ప సంఘసంస్కర్త పెరియార్ రామస్వామి అని కొనియాడారు. పేదలకు ఆత్మగౌరవం దక్కినప్పుడే సమాజంలో అసమానతలు తొలగి అందరికీ సమాన హక్కులు ఉంటాయని చెప్పిన పెరియార్ రామస్వామి నేటి సమాజానికి ఆదర్శం అన్నారు. ప్రతీ ఒక్కరు పెరియార్ మార్గంలో నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు జాలిగామ బాలనర్సయ్య, స్వామి, మంజీర దళిత సేవా సమితి జిల్లా అధ్యక్షుడు కిరణ్, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## జయముఖి ఫార్మసీ కళాశాలలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



నర్సంపేట డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని జయముఖి ఫార్మసీ కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులు ఉత్సహంగా క్రిస్టమస్ వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఏసుక్రీస్తు జననం గురించి విద్యార్థిని విద్యార్థులు నాటక ప్రదర్శన ద్వారా సభికులకి తెలియ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రార్థనలు చేశారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. వాసుదేవమూర్తి మాట్లాడుతూ క్రీస్తు భోధనలు సర్వమానవాలికి శ్రేయస్కరం అని తెలిపారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లూరి రాము కుటుంబానికి అండగా నిలిచిన దామాల రవి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 24) పట్టణ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం కాలనీ చెందిన .మల్లూరి రాము. కొడుకు సన్ రైజర్స్ హాస్పిటల్ లో ఉన్న విషయం తెలుసుకున్న. పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి అభిమాని మరియు బెల్లం వేణు అనుచరుడు 59వ డివిజన్ బి.ఆర్.యస్ పార్టీ. మాజీ అధ్యక్షులు దామాల రవి వారి కుటుంబాన్ని పరామ్శించి.లి ఆర్థిక సహాయం 5.000/- రూపాయలు ఇవ్వడం జరిగింది దామాల రవి.వారి , కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎల్లవేళలా మీ కుటుంబానికి బి.ఆర్.యస్ పార్టీ మరియు నేను అండగా ఉంటానని, ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని వారికి ధైర్యాన్ని,ఆత్మస్థైర్యాన్ని అందించారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు..



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి డిసెంబర్: 24 వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును ప్రభుత్వం పొడిగించిందని నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం తెలిపారు. ఈనెల డిసెంబర్ 31 నాటితో గడువు ముగియడంతో అక్రిడిటేషన్ కార్డుల గడువును మరో 3 నెలల పాటు2025 మార్చి 31 వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ లేక జారీ చేసినట్లు కలెక్టర్ చెప్పారు ఈ మేరకు అక్రిడిటేషన్ జర్నలిస్టుల బస్సు పాస్ గడువును పొడిగించారన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన రియల్ ఎస్టేట్ జిల్లా అధ్యక్షులు వీరాస్వామి గౌడ్



సూర్యాపేట డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా క్రైస్తవ సోదరులు అందరూ సంతోషంతో క్రిస్మస్ పండుగ నిర్వహించుకోవాలని తెలంగాణ రాష్ట్ర జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ ఆకాంక్షించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. క్రీస్తు పుట్టిన రోజున క్రైస్తవ సోదరులు అత్యంత ఘనంగా క్రిస్మస్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఏసుక్రీస్తు కు ప్రార్థనలు చేయాలని క్రైస్తవులను కోరారు. శాంతి, సామ్రాస్యాలకు ప్రతీకగా జరుపుకునే క్రీస్తు జననం పండుగ క్రిస్మస్ అని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు.

## నల్లబెల్లి లో 108 సేవలు

నర్సంపేట డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నల్లబెల్లి మండల కేంద్రానికి 108 అంబులెన్స్ సౌకర్యం లేకపోవడం వలన మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అత్యవసర సేవల కోసం అంబులెన్స్ లేకపోవడం వలన ఇబ్బంది పడుతున్నారని గతంలో పనిచేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి ఐఏఎస్ మరియు అప్పటి జిల్లా వైద్యశాఖ అధికారి , వెంకటరమణ కి మరియు గత 1 నెల క్రితం సెక్రటేరియట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి వినతి పత్రం అందజేయగా... నేడు నల్లబెల్లి మండలానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి, జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం...

# పీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ







జగిత్యాల పట్టణం, డిసెంబర్ 24, (తెలంగాణ పత్రిక): జగిత్యాల జిల్లా కేంద్రంలోని పీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి తహసీల్దార్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బైక్ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ నర్సింగరావు కృష్ణారావు మరియు మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ పిసిసి సభ్యులు నాయకులు పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు ఏవైనా కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ భారత రాజ్యాంగం పరిధిలో రూపొందపడి భారత రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వాలు వారి వారి కర్తవ్యాలు నిర్వహింప చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకోవడం జరిగింది అంటే ఆర్టికల్ 3,4 అనుగుణంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ముందుచూపుతో రాజ్యాంగం పొందుపరచడం తో తెలంగాణ రాష్ట్ర కళ సహకారం జరిగిందన్నారు. అటువంటి భారత రాజ్యాంగాన్ని గౌరవించుకునే విధంగా రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగానే చట్ట సభకు ఎంపికైనటువంటి ప్రజా ప్రతినిధులు పార్లమెం టు సభ్యులు కానీ శాసనసభ సభ్యులు కానీ శాసన మండలి సభ్యులు కానీభారత రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగానే వారి యొక్క బాధ్యత వారి కర్తవ్యాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగ నిబంధనలు ఉల్లంఘిచే ఎవరైనా భారత శిక్షస్మృతికి అనుగుణ ంగా శిక్ష అర్హులు అని చెప్పక తప్పదన్నారు. యూనియన్ హోం మంత్రి అమిత్ షా ఒకప్పటి గుజరాత్ తడిపార్ తడిపార్ అని ఎందుకు అంటే ఆయన నేర పరువృతిఆయన ఆలోచన విధానం తెలియజేయడం జరుగు తుందన్నారు.
అటువంటివారు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కాపడడం మోడీ అటువంటి నేర మోడీ పరువృతి కలిగిన వారిని కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు అప్పజెప్పడం పర్యవ స్థానం మనం గమనిస్తున్నామని అన్నారు. పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకులు అఖిల భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్



గాంధీ ఇండియా కూటమితో పాటుగా ప్రజాస్వామ్యంపై విశ్వాసం కలిగిన రాజకీయ పార్టీలను అన్నింటిని ఒక ఐక్యంగా నిలపడంతో రాజ్యాంగాన్ని గొప్పగా అమలు చేయబడే విధంగా పార్లమెంటుపై ఒత్తిడి చేయడం జరిగిందో ఆర్థిక నేరస్తులు అంబానీ ఆదాని లాంటి వారికి భారత ప్రభుత్వం కొమ్ముకాసే విధంగా ప్రయత్నం చేస్తుందో అటువంటి ఆర్థిక నేరస్తులను శిక్షించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే భాగంగా నిరసన వ్యక్తం చేస్తుంటే హోంశాఖ మంత్రి అమిత్ షా భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ని చులకన చేసే విధంగా ఒక అవహేళనగా అంబేద్కర్ దేవుడా అనడం జరిగినది అన్నారు.
ఇవ్వాళ్ల కనబడుతున్న దేవుడు బాబాసాహెబ్ అంబేద్కర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించినటువంటి రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగనే కేంద్రంలో మోడీ ప్రధానమంత్రి కాగలిగారనీ కేంద్రంలో మోడీ ప్రధానమంత్రి అయ్యారు అంటే భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చరవ రాష్ట్రాలు ఏర్పాటు కానీ ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం జరిగింది అంటే బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు అందించినటువంటి రాజ్యాంగం చరవే అన్నారు. మహనీయులు బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ ని చులకన చేసి మాట్లాడడం సరైనది కాదన్నారు. ఈ అంశం కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది కాదు యావత్ భారతదేశానికి సంబంధించిన అంశం అన్నారు.

# నారాయణపూర్ రిజర్వాయర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు**

**- చివరి మడి వరకు సాగునీరు అందిస్తాము**



గంగాధర డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు అని నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తిస్థాయిలో నింపి ఏసంగి పంటలకు సాగునీరు అందజేస్తాం అని తెలిపారు. ప్రతి రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటాము రైతులు ప్రతిపక్షాల మాటలను విని ఆందోళన చెందవద్దు అని తెలియజేశారు. చొప్పదండి నియోజకవర్గం లోని చివరి మడి వరకు సాగునీరు అందజేయడానికి కృషి చేస్తున్నాము అని రైతు కళ్లలో ఆనందం చూడడమే లక్ష్యంగా పని చేస్తున్నాం నియోజక వర్గానికి వరప్రదాయనిగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ నిలుస్తుంది.ఈ రిజర్వాయర్ జలకళను సంతరించుకుంటూనే పంటలకు సాగునీరు అందుతుంది అని చెప్పారు నారాయణపూర్ రిజర్వాయర్ ను నింపి యేసంగి గంటలకు సాగునీరు అందజేస్తామని ప్రకటించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు నియోజకవర్గ ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఇరిగేషన్ %జుజు% శ్రీనివాస్ గుప్తా, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,రామిడి రాజిరెడ్డి ,రోమాల రమేష్,పద్మాల రాజన్న , దోర్నాల శ్రీనివాసరెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చందు, బొడ్డు మహేష్, కరుణాకర్ ,మధు,పడితపల్లి కిషన్,ముద్దం నగేష్,వేముల అంజి, ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24: తెలంగాణ పత్రిక: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఇలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ముఖ్యమంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12:40 గంటలవరకు మెదక్ పర్యటన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీఓ రమాదేవి, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మొత్తం 75 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోధన్ బస్టాండ్ లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన ఆర్టీసీ డి.ఎం...



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 ఇట్టి కార్యక్రమాన్ని బోధన్ బస్టాండ్ నందు కూడా ఘనంగా జరుపుకోవటం జరిగింది. డీఎం బోధన్, శ్రీనివాస్, ఏ ఈ, శ్రావణ్ , ఎస్బిఐ, లక్ష్మణ్ ఇతర సూపర్వైజర్ లు, సిబ్బంది ప్రయాణీకుల సమక్షం లో బ్రదర్ అనంతయ్య, మరియు ఫాదర్ త్రిమూర్తి ప్రార్థనలతో సంబరంగా జరుపుకోవటం జరిగింది. డి.ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, అన్ని మతాలసారం ఒకటేనని అదే సర్వ మానవ సౌభ్రాతృత్వం అని అన్నారు. అలాగే హాజరైనా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు.

# ప్రజా పాలనపై కాంగ్రెస్ దృష్టి సారించాలి బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు ఎన్సీ సంతోష్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 24, (తెలంగాణ పత్రిక):మొన్న సమంత, నిన్న నాగార్జున, ఆ తరువాత మోహన్ బాబు ఇప్పుడు సినీ నటుడు అల్లు అర్జున్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం సినీ ఇండస్ట్రీని పర్సనల్ గా టార్గెట్ చేస్తూ రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారని బిఆర్ఎస్ యువ నాయకుడు ఎన్సి సంతోష్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు ఎన్సి సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 50 మంది గురుకుల పాఠశాల విద్యార్థులు చనిపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం దానిమీద మాట్లాడలేదని, దాదాపు 500 మంది రైతులు, దాదాపు 80 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రేవంత్ రెడ్డి మాట్లాడడానికి సమయం లేదని, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధి లేకుండా ప్రజల దృష్టి మరల్చడానికి దేవాలయంలా భావించే అసెంబ్లీలో కోర్ట్ పరిధిలో ఉన్న అల్లు అర్జున్ అంశాన్ని ఇరవై నిముషాల పాటు అసెంబ్లీలో చర్చించడం డైవర్షన్ పాలిటిక్స్ నే సూచిస్తుందని, దయచేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పరిపాలన మీద దృష్టి సారించాలని ప్రభుత్వానికి విన్నవించారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

తెలంగాణ పత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో డిసెంబర్ 24ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఇలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ముఖ్యమంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12:40 గంటలవరకు మెదక్ పర్యటన ఉందన్నారు. అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.





# జీవోదయ సోషల్ సెంటర్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 24, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ మండలంలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో 48 మంది దివ్యాంగులకు మంగళవారం జీవోదయ సోషల్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ లుక్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సేవా సంస్థ ద్వారా అంగవైకల్యంతో పుట్టిన చిన్న పిల్లలకు మా సంస్థ ద్వారా ఫ్రీగా ఆపరేషన్స్ చేయిస్తామని ఇప్పటివరకు పదిమందికి పైగా ఆపరేషన్స్ చేయించామని తెలిపారు. ఇప్పుడు వారు నార్మల్గా ఉన్నారని తెలిపారు. ఎవరైనా అంగవైకల్యంతో పుట్టినచో మా సంస్థకు తెలియపరిస్తే మా సంస్థ నుండి ఫ్రీగా ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. మా సంస్థ ద్వారా వికలాంగులకు కృత్రిమ కాళ్లు, చేతులు పెట్టిస్తాం అలాగే వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, బ్యాటరీ సైకిల్స్ దివ్యాంగులకు అందిస్తున్నామని తెలిపారు. దివ్యాంగులను కించపరచకుండా మన తోటి అన్నదమ్ముల వల్లే సమానంగా చూడాలని దివ్యాంగులకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద, బాబు, దుర్గయ్య, స్వామి, నర్సింలు, వెంకటేశం, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మత్తుపదార్థాల పైన విద్యార్థులకు అవగాహన



వేములవాడ, డిసెంబర్ 24,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామం లో ఈరోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యకల పర్శరాం ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామం, ప్రాథమికోన్నత పాఠశాల లో ,మాదకద్రవ్యాలు మత్తుపదార్థాల పైన విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లా అధ్యక్షులు మ్యకల పరుశురాం మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు చెప్పిన క్రమశిక్షణ బాటలో నడవాలని మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాలు దూరంగా ఉండాలి అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి దేశానికి విద్యార్థులే పట్టుకొమ్మలున్నారు, మంచి స్నేహం మంచి అలవాట్లు అలవర్చుకొని పాఠశాలకు , గురువులకు , తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా కార్యదర్శి, ఎడ్ల నరేందర్, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ అరుణ్ తేజ చారి , జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసర్ల అరుణ,వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చిగుర్ల పర్శారాం, అర్బన్ మండల అధ్యక్షులు విద్యార్థి విభాగం పార్వతి మధు గౌడ్,ఉపాధ్యక్షులు సూరా రాము, కార్యదర్శి సమల రమేష్, సోషల్ మీడియా వారియర్స్ సంబు ఇలేందర్ గడ్డం నరేష్. తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సహకారంతో ఆర్థికాభివృద్ధి సాధించాలి





## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24: మంగళవారం లింగం పేట్ మండలం బాయంపల్లి గ్రామంలో ఐ.కే. పి. ఆర్థిక సహకారంతో చేపల పెంపకం, చేపల దాన తయారు, గొర్రెలు, మేకలు, కోళ్ళ పెంపకం యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు. చేపల పెంపకం దానతయారు చేసేందుకు బ్యాంకు లింకేజి, స్త్రీ నిధి ద్వారా కుంట యశోద కు 3.50 లక్షల రూపాయలు రుణం క్రింద మంజూరు చేసిన యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చేపల పెంపకం, దాన తయారీకి కుటుంబం మొత్తం కృషి వలన ఆర్థిక స్తోమత పెరుగుతుందని అన్నారు. స్వయంగా చేపల దాన తయారు చేయడం అభినందనీయమని అన్నారు. చేపల పెంపకం పై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని జిల్లా మత్స్య శాఖాధికారి ఆదేశించారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మత్స్య శాఖాధికారి శ్రీపతి, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ నరేష్, ఎంపీఒ మలహరి, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



మల్లాపూర్ డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక) : మల్లాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఎంపీ రాజ్యసభ నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా శారీరక పట్టుత్వం పెంచుకొని, ఆర్మీ,నావి, అగ్నిమాపక,పోలీస్ వంటి వాటిలో అవకాశాలను పొందడానికి యువత సన్నద్ధం కావాలని. ఆహారంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా అందరు ఆరోగ్యంగా ఉండాలంటే రోజువారి శ్రమ చేయాలని, యువత శారీరక ఆరోగ్యం కాపాడుకోవాలని దానికి జిమ్ లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శరత్ గౌడ్,నాగరాజు, లింగస్వామి, లక్ష్మణ్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి , షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే, కార్పొరేటర్ బన్నాల



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 24 ( తెలంగాణ పత్రిక)ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 160 ( 1 కోటి 60 లక్షల ) కల్యాణ లక్ష్మి మరియు షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వాణీ రెడ్డి కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ,శాంతి సాయి జెన్ శేఖర్ , ప్రభుదాస్ ,రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎంఎల్ఏ



జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) డిసెంబర్ 24పురపాలక సంఘం జగిత్యాలలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మన్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.అనంతరం నూతనంగా నియామకం అయిన వార్డు అధికారులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేయగా,శుభా కాంక్షలు తెలిపి పట్టణ పారిశుధ్యం,అభివృద్ధి కార్యక్రమాల విషయం లో పట్టణాన్ని రాష్ట్రం లో ముందువరుసలో ఉండే విధంగా చిత్త శుద్ధి తో పని చేయాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి,కమిషనర్ చిరంజీవి,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 15 వరోజు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తుల నిరసన ర్యాలీ.

తెలంగాణ పత్రిక ప్రతినిధి 25 మహబూబ్నగర్ జిల్లా ధర్నాచక్ ప్రాంగణం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తుల ధర్నా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి వినతి పత్రం ఇచ్చారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఉద్యోగస్తుల భద్రత మరియు వారికి కావాల్సిన హక్కులను వారికి కేటాయించాలని రాజ్యాంగంలో పొందుపరిచారని దాన్ని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.నవాబ్ పేట మండల విద్యాధికారి నాగ్య నాయక్,మరియు మహమ్మదాబాద్ మండల ఎడ్యుకేషన్ ఆఫీసరు రాజు నాయక్,మరియు ఇతరేతర పి ఆర్ టీ యు అధ్యక్షులు ఉపాధ్యాయ సంఘాలు 15 రోజు సమగ్ర శిక్షా అభియాన్ దీక్ష శిబిరానికి వచ్చి సంఘీభావం తెలుపడం జరిగింది. సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులకు యు టీ ఫ్ తరుపున మద్దతు తెలుపడానికి వచ్చిన పగిడ్యాల్ బోరు కృష్ణయ్య .మీ న్యాయపరమైన డిమాండ్స్ అన్ని నెరవేరే వరకు మీకు అండగా ఉంటామని బోరు కృష్ణయ్య తెలియజేసారు.యాదయ్య పి ఆర్ టీ యు మండల అధ్యక్షులు . సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు 15 రోజుల నుండి సమ్మె చేస్తూ రోడ్డు మీద కూర్చొని ఉంటే మన ప్రభుత్వావం నిమ్మకు నీరెత్తినట్టు ఉంది అని తెలియచేశారు.భువాతి సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఇనాడు కేజీబీవి లలో పెద్ద బడుగు బలహీన వర్గాల నుంచి విద్యార్థులు చదువుతున్నారు కానీ ఎంతో గౌరవంగా చూసుకోవలసిన ఉపాధ్యాయ సంఘాలు 15 రోజుల నుండి సమ్మె బాట పట్టారు దానితో విద్యార్థుల యొక్క విద్య మరుగున పడింది అని భువాతీ సింగ్ తెలియచేశారు.అధికారం లో ఉన్నపుడు ఒక్క మాట అధికారం లేనప్పుడు ఒక మాట చెప్పడం ఇది మన రాష్ట్ర ప్రభుత్వనికే సిగ్గు చేటు అని చెప్పడం నిజంగా విచారించదగ్గ విషయం అని తెలియజేసారు.నారాయణమ్మ టీ పి టీ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఈ రోజు కలెక్టర్ కి సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల తరుపున వారి సమస్యల గురించి వారి యొక్క డిమాండ్ లు వెంటనే నెరవేర్చి అమలు చేసి వారికి జి ఓ లు ఇవ్వాలని కలెక్టర్ కి టి పి టీ ఎఫ్ నారాయణమ్మ లెటర్ ఇవ్వడం జరిగింది.

# తహసీల్ ఆఫీస్ ఎదుట సిపిఎం ఆందోళన..

## -పట్టాలి చిన్న స్థలం పంపిణీ చేయాలి..
## -కార్డులివ్వాలి,ఉపాధి బిల్లులు చెల్లించాలి.



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి డిసెంబర్ 24: ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రం ఇనుగుర్తి తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆవుల వెంకన్న ఆధ్వర్యంలో సిపిఎం మంగళవారం ఆందోళన చేసింది.పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ.. పేదలకు 1998 సం.లో అప్పటి ప్రభుత్వం సర్వేనెం.597,598,599,600 లలో 6 ఎకరాల భూమి పేద ఎస్సీ,ఎస్టీ,బీసీల ఇళ్ల స్థలాల కోసం పట్టాలిచ్చి ఇప్పటికీ పంచ లేదని వెంటనే పంచాలన్నారు.పెండింగ్ ఉపాధి బిల్లులు చెల్లించాలని, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.లేనిపక్షంలో ప్రజలతో .కలిసి ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఈ మేరకు తహసిల్దార్ రవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కావటి నరసయ్య, ఎల్లయ్య, సత్యం,సంజీవరెడ్డి,ఉప్పలయ్య,నరసయ్య, జన్నయ్య,అమీర్, అనిల్,యా కయ్య,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు పై రైతులతో అవగాహన సదస్సు.





నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక): ఆయిల్ ఫామ్ పంట సాగు విధానంపై ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ మరియు ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా రైతులతో అవగాహన సదస్సును నిర్వహించారు. మంగళవారం లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ప్రీ యూనిక్ ఆయిల్ పంప్ కంపెనీ ప్రతినిధి మల్లేశ్వర్ రావు ఆయిల్ ఫామ్ పంట సాగు విధి విధానాలు మరియు లాభనష్టాలపై రైతులకు అవగాహన కల్పించారు.బైంసా డివిజన్ ఉద్యాన శాఖ అధికారి జావిద్ పాషా మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ఉన్న రాయితీ వివరాలు సబ్సిడీలు డ్రిప్ ఇరిగేషన్ పరికరాల గురించి తెలియజేశారు. క్రాప్ మేనేజర్ కర్నాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ లో పెట్టుబడి పెట్టిన మొదటి సంవత్సరం నుంచి నాలుగో సంవత్సరం వరకు వచ్చిన పూత గెలలను తొలగించాలని తెలియజేశారు అనంతరం రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భైంసా డివిజన్ ఏరియా మేనేజర్ అడెపు శేఖర్,ఆయిల్ ఫామ్ క్లస్టర్ ఆఫీసర్లు మొయిన్ మియ్యా, సంతోష్, రైతులు క్యామ దేవేందర్, విట్టల్ ,లక్ష్మణ్ ,సాయన్నబాసర,ముధోల్,లోకేశ్వరం మండలం రైతులు పాల్గొన్నారు.

# క్రీస్తు సందేశం లోకానికి మార్గదర్శం


## -ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక)డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల పాస్టర్ లకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " ప్రతి మానవుడిలో ప్రేమ ,క్షమగుణం పెంపొందాలి అనే క్రీస్తు ఆలోచన విధానం నిత్యం ఆచరణనియం అని ఆయన చెప్పారు. ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని ఆయన తెలిపారు. విశ్వ మానవాళికి తన ప్రేమతత్వంతో వెలుగులు నింపిన కరుణమయుడని అన్నారు. శాంతియుత సమాజ స్థాపన కోసం తన రక్తం చిందించిన ధీశాలి యేసుక్రీస్తు ప్రభువు అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# ప్రమాదాలకు కొలువుగా మారుతున్న పెగడపల్లి రోడ్డు.

## - యేండ్లు గడుస్తున్నా మారని రోడ్డు పరిస్థితి.
## - గాయల పాలు అవుతున్న ప్రజలు.
## - బాసర, కందకుర్తి పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు ఆ రోడ్డు ద్వారా బాధల.
## - సంవత్సరాలు గడుస్తున్న పూర్తికాని రోడ్డు పని.
## - ఆ రోడ్డుని కన్నెత్తి చూడని అధికారులు.





బోధన్ నియోజకవర్గం ప్రతి నిధి డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక బోధన్ బైపాస్ పెగడపల్లి రోడ్డు ప్రమాదలకు కొలువుగా మారుతుంది. ఆ రోడ్డు గుండా ప్రయాణించే ప్రయాణికులకు బాధలు తప్పడం లేదు. ఏళ్లు గడుస్తున్న రోడ్డు పరిస్థితి మారడం లేదు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడం వలన బాసర, కందకుర్తి పుణ్యక్షేత్రాలకు వెళ్లే ప్రయాణికులకు ఆ రోడ్డు ద్వారా బాధలు తప్పడం లేదు.వాహనాలు అదుపుతప్పి ప్రజలు గాయలు పాలవుతున్న,ప్రజల వాహనాలు మోర యిస్తున్న వాహనాలు అధికారులు కన్నెత్తి చూడడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే.

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 24సీసీ రోడ్, డ్రైనేజీ పనులు నాణ్యతతో, త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ధన్ పాల్.7వ డివిజన్ చంద్ర నగర్ లో , 17వ డివిజన్ గౌతమ్ నగర్ లో , 35వ డివిజన్ హమాల్వడీ లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ , మున్సిపల్ నగర మేయర్ నీతు%a% కిరణ్ పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు జనరల్ ఫండ్ ద్వారా ప్రతి డివిజన్ కు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులు నాణ్యతతో ఎటువంటి జాప్యం లేకుండా త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించడం జరిగింది.నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గం అభివృద్ధి కొరకు తగిన నిధులు మంజూరు చేయాలనీ ఇంచార్జ్ మంత్రి జూపల్లి, ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు..నగర అభివృద్ధికి 100 కోట్లు ప్రతేక నిధులు విడుదల చేయాలనీ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు,గెలిచి ఏడాది గడుస్తున్న ఎమ్మెల్యేగా తనకు రావలిసిన సొంత నిధులు కూడా రాలేదని అన్నారు వెంటనే వాటిని కూడా విడుదల చేయాలనీ అన్నారు..ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 7 వ డివిజన్ సుక్క మధు , 17 వ మాయావర్ సవిత ,35 వ డివిజన్ ఎర్రం సుధీర్ ,తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను ఎదుర్కోలేక అక్రమ కేసులు..సంక్షేమపై ప్రశ్నిస్తే సంకెళ్లు !!

### -సి ఏం రేవంత్ రెడ్డి పై మండిపడ్డ : నాయకులు కంచర్ల రవి గౌడ్



సిరిసిల్ల, డిసెంబర్ 24,(తెలంగాణ పత్రిక):రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయింది కేవలం కక్ష్య సాధింపు కోసమే అన్నట్టుంది వారి ప్రవర్తన అని మంగళ వారం రోజున ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో భారత రాష్ట్ర సమితి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ మండి పడ్డారు. తెలంగాణ తొలి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అక్రమంగా కేసులు పెట్టి ఎలాగైనా జైలు కి పంపాలి అని కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారు ,ప్రజల సమస్యలు గాలి కి వదిలి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా హామీలు అమలు చేయలేకపోతున్నారని వారిచ్చిన హామీలను ఎప్పటికప్పుడు ప్రధాన ప్రతిపక్షమైన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ఇప్పటికప్పుడు నిలదీస్తున్నారని ఇలా కేటీఆర్ మీద అక్కసు తో ప్రజలలో తనకు వస్తున్న అభిమానాన్ని ఓర్వలేక ఇలాంటి వికృత చేష్టలు చేయడం సిగ్గుచేటు అని దేశంలో ఐటీ రంగంలో తెలంగాణని హైదరాబాద్ నగరాన్ని నెంబర్ వన్ గా తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్ దక్కుతుందని అభివృద్ధి ప్రదాత కేటీఆర్ అని ఆయన అన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి, కేవలం కేటీఆర్ అరెస్టు చెయ్యడం మీదనే తన దృష్టి అంతా కేంద్రీకరించారు తన వైఫల్యాలను అడుగడుగునా ఎండగగడుతున్నందుకే ఈ అక్రమ అరెస్టు,రేవంత్ రెడ్డి ఈ చిలిపి చేష్టలు, డైవర్షన్ పాలిట్రిక్స్ పక్కన పెట్టి, పాలన మీద దృష్టి పెడితే బాగుంటుంది ,రేవంత్ రెడ్డి లక్ష కోట్ల దోపిడీకి కేటీఆర్ అడ్డుపడుతున్నాడని. ఇప్పటి వరకూ జరిగిన రాజకీయం ట్రైలర్ మాత్రమే ఒకవేళ కేటీఆర్ అరెస్టు చేస్తే ఆ తర్వాత జరిగే పరిణామాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తట్టుకోలేదు ,కేటీఆర్ ను అరెస్టు చేస్తే తాను హీరో అవుతాను అని కేటీఆర్ కంటే పెద్ద నాయకుడ్ని అవుతానని రేవంత్ రెడ్డి కలలు కంటున్నాడు , ఆ కల కలలానే మిగులుతుంది అని ఆయన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి కళ్ళు తెరిచి రాష్ట్రంలో ఉన్న పలు సమస్యల పైన దృష్టి సారించాలని మీరు ఇచ్చిన 420 హామీల అమలకు కసరత్తు చేయాలని భారత రాష్ట్ర సమితి తరపున డిమాండ్ చేయడం జరిగింది. డైవర్షన్ పాలిటిక్స్ ఆపాలని విద్యార్థులకు రైతులకు తెలంగాణ ప్రజలకు ఉపయోగపడే పనుల గూర్చి ఆలోచించి తగిన నిర్ణయాలు తీసుకొని ప్రజలకు ఉపయోగ పడే మంచి పనులు చేస్తూ ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్. నాయకులు ముగ్ధం అనిల్ గౌడ్. కోడం వెంకటేష్. మేడం సాయి. రుద్రవేణి సుదీప్. రంజిత్. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఫాదర్ కొలంబో కాలేజి ఆఫ్ నర్సింగ్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### -డైరెక్టర్ : ఫాదర్ సంపత్ కుమార్




హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 24(తెలంగాణ పత్రికహన్మకొండ జిల్లా కాజీపేట మండలం ఫాతిమా నగర్ పరిధి లోని ఫాదర్ కొలంబో కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లో మంగళవారం క్రీస్తు జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు మరియు అధ్యాపకులు అందరూ ఉత్సాహంగా పాల్గొని మరీ ముఖ్యంగా తెలంగాణ, కేరళ, మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వారి సంస్కృతికి, కళలకు, అభిరుచులకు అనుగుణంగా క్రీస్తు పుట్టుకను కళ్లకు కట్టినట్లు నాటక, నృత్య ప్రదర్శనలు మరియు పశువుల పాక నిర్మించి క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఫాదర్ సంపత్ కుమార్, ప్రిన్సిపల్ మాధవి, వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ అంతోనీలూర్దు మేరి, మరియు అధ్యాపకుల బృందం సంతోషంతో క్రీస్తు జయంతి వేడుకలలో పాల్గొని ఒకరికొకరు బహుమతులు ప్రధానం చేసుకున్నారు.

# గర్భిణీ మహిళకు (బి నెగెటివ్) రక్తదానం చేసిన శ్రీకాంత్

### -జిల్లా రక్తధాతల సేవా సమితినిర్వాహకులు -బోనగిరి శివ కుమార్ముదాం శ్రీధర్ పటేల్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24: కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో రక్తహీనత తో చికిత్స పొందుతున్న సుల్తానా అనే గర్భిణీ మహిళకు అత్యవసరంగా అతీ తక్కువ మందిలో ఉండే బి నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులను సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన శ్రీకాంత్ సహకారంతో వారికి బి నెగిటివ్ రక్తం సకాలంలో అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూయువత మానవత్వంతో స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని తెలుపడం జరిగిందిఈ సందర్భంగా ఒక్క ఫోన్ కాల్ చేయగానే వచ్చి రక్తదానం చేసిన శ్రీకాంత్ నీ జిల్లా రక్తధాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు , కే బి ఎస్ బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఖలీల్ వాడి విక్రమ్ హాస్పిటల్ లో వృదురాలు మృతి.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 24 జిల్లా కేంద్రంలోనిఖలీల్ వాడి లో విక్రమ్ హాస్పిటల్ లో ఓ వృద్ధురాలి మరణం వివాదాస్పదంగా మారింది. మాణిక్ బండార్ చెక్క కు చెందిన అమీనాబి(70) శ్వాసకోశ సమస్యతో విక్రమ్ ఆస్పత్రిలో చేరారు. కాగా డాక్టర్ విక్రమ్ రెడ్డి సదరు వృద్ధురాలికి 7 రోజుల నుండి వైద్యం అందిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఆస్పత్రి నుంచి ఆమె కుమారుడికి ఫోన్ చేశారు. మీ యొక్క తల్లి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుందని చెప్పారు. ఆయన ఆసుపత్రికి చేరుకునేలోపే అమీనాబిని జిల్లా కేంద్రంలోని మరొ ఆసుపత్రికి తరలించారు. విక్రమ్ ఆసుపత్రిలో వెంటిలేటర్ సౌకర్యం లేనందున వేరే ఆసుపత్రిలో వెంటిలేటర్ సౌకర్యం ఉందని అక్కడికి పంపినట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారని కానీ అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. చనిపోయిన తర్వాతనే రిఫర్ చేశారని ఆరోపిస్తూ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు విక్రమ్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. దీంతో అక్కడ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పోలీసులు చేరుకొని వారిని నియంత్రించారు. కాగా డాక్టర్ విక్రమ్ రెడ్డి ఆమెను డిశ్చార్జ్ చేస్తున్న సమయంలో కార్డియాక్ అరెస్టు గుండెపోటుతో అమీనా బేగం చనిపోయినట్లు విక్రమ్ రెడ్డి, ఆస్పత్రి వైద్యులు చెప్పడం పలు అనుమానాలకు తావిస్తుందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

# జగిత్యాల పట్టణ మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎం ఎల్ ఎ

డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణంపురపాలక సంఘం జగిత్యాలలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మన్ అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .అనంతరం నూతనంగా నియామకం అయిన వార్డు అధికారులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయగా,శుభా కాంక్షలు తెలిపి పట్టణ పారిశుధ్యం,అభివృద్ధి కార్యక్రమాల విషయం లో పట్టణాన్ని రాష్ట్రం లో ముందువరుసలో ఉండే విధంగా చిత్త శుద్ధి తో పని చేయాలని ఆకాంక్షించారు ఎం ఎల్ ఎ.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి,కమిషనర్ చిరంజీవి,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుడు మృతికి ఆర్థిక సాయం





### -మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి

తెలంగాణ పత్రికకామారెడ్డిజిల్లాప్రతినిధిడిసెంబర్24:మంగళవారం కామారెడ్డి పరిధిలోని రంగంపేట కి చెందిన వయసు 25 సం" మున్సిపల్ కార్మికుడు పనిచేస్తున్న పాసుల రేవన్.మున్సిపల్ పరిధిలో విధులు నిర్వహించుకుని వెళ్తుండగా ఆక్సిడెంట్ కావడం వల్ల చనిపోవడంతో వెంటనే ఆ విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా ప్రభుత్వ ఆసుపత్రి వెళ్లి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన చావు ఖర్చుల నిమిత్తం 10000.రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ ఈ కార్యక్రమంలో,మున్సిపల్ ఎస్సై, నగేష్,యూనియన్ లీడర్ ప్రభువు, రాజనర్సు, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# శిశు గృహంలో మూడు నెలల పసికందు మృతి




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 24 నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ ప్రాంతంలో గల శిశు గృహంలో మూడు నెలల పసికందు మృతి చెందింది. ఈ విషాదకర సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. గత సెప్టెంబర్ 15వ తేదీన జిల్లా ఆస్పత్రిలో స్వతంత్ర అనే పసికందు జన్మించింది. ఓ మతిస్థిమితం లేని అమ్మాయి పెళ్లి కాకుండానే గర్భం దాల్చింది. 9 నెలలు దించడంతో ఆమెను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా పాపకు జన్మనిచ్చి చెత్త బుట్టలో పడేసి వెళ్ళిపోయింది. అనంతరం అధికారులు శిశువును స్వాధీనం చేసుకుని సంరక్షణ కోసం శిశు గృహానికి తరలించారు. శిశు గృహంలో స్వతంత్ర అనే పసికందు అస్వస్థకు గురి కావడంతో శిశు గృహ సిబ్బంది పాపను చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆఫీస్ విషమించి మంగళవారం ఉదయం శిశువు మృతి చెందింది. అయితే శిశువు మృతి చెందడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే పాప చనిపోయినట్లు విమర్శలువ్యక్తమవుతున్నాయి. శిశు గృహా%శీ% లో మొత్తం 24 మంది పిల్లలు ఉండగా వారికి సరైన వైద్యం అందించే డాక్టర్ పరిరక్షణ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది. ప్రస్తుతం శిశు గృహా%శీ% లో 23 మంది చిన్నారులు ఉన్నారు. వైద్యుల పర్యవేక్షణ లేకపోవడం వల్లే పాప చనిపోయినట్లు ప్రచారం జరుగుతుంది. శిశు గృహంలో చిన్నారులకు రక్షణ లేకుండా పోయిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్కాగా నిర్వహించాలి





### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రికకామారెడ్డిజిల్లాప్రతినిధిడిసెంబర్24:మంగళవారం ఎల్లారెడ్డి మండలం మీసాన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్ల లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందని, ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇండ్లు మంజూరు చేయడానికి సర్వే చేపడుతున్నామని తెలిపారు. స్వంత భూమి ఉండి నిరూపేద లైన వారి వివరాలు, ఫోటోలు, భూముల వివరాలు, సేకరించి యాప్ లో పొందుపరుస్తున్నా మని తెలిపారు. సర్వేయర్లు ఇండ్ల కోసం ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పకడ్బందీగా, పక్కాగా సేకరించి యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. సర్వే పనులను వేగవంతం చేయాలని, రోజుకు కనీసం 30 నుండి 40 వరకు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, నాయాబ్ తహసీల్దార్ చరణ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు బోధనలు ఆచరణీయం..

### -ఎమ్మెల్యే మురళీ నాయక్.




(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు డిసెంబర్ 24: ప్రేమ స్వరూపుడు యేసుక్రీస్తు బోధనలు ఆచరణీయమని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ అన్నారు.మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సెయింట్ పీటర్స్ ఇంటీరియర్ బాప్టిస్ట్ ప్రార్థన మందిరంలో మంగళవారం అధికారికంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.దీనికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ..మీ వినతి మేరకు క్రైస్తవ సమాధుల కోసం భూమి ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను శాల్వాతో సన్మానించారు.క్రిస్మస్ కేకును కట్ చేసి మిఠాయిలను పంపించేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ కోనిచింతల రాజు,ఎంపీడీవో బాలరాజు,మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు మోజస్ పాల్ ప్రధాన కార్యదర్శి జి అబ్రహం కోశాధికారి ఇ.విజయ్ పాల్ సీనియర్ పాస్టర్లు ఆర్.రాజేంద్రకుమార్ జేవి రత్నం హెచ్ మహేందర్ పాస్టర్లు జోసఫ్ రెడ్డి సత్యం నాదం నోవాలాలు ఏలియా రాజు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం : గుంటి వీర ప్రకాష్.






నర్సంపేట డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి) నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ముఖ్య లక్ష్యంగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల అమలులో భాగంగాఅర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే జరపడం జరిగింది.గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తారని 10 సంవత్సరాలు ఎదురు చూసిన ప్రజలకు నిరాశ మిగిలింది. తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతుంది అందుకుగాను ఎస్సీ ఎస్టీ లకు 6 లక్షలు బీసీ మరియు ఇతరులకు 5 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కొరకు అందిస్తుంది.ఈరోజు జరిగిన సర్వే కార్యక్రమంలో సర్వే అధికారిని గొట్టే భారతి , 24 వ వార్డు ఇంచార్జ్ నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ నూతన ఎంపీడీవో గా శశి కుమార్ రెడ్డి.



మల్లాపూర్: డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక) :మల్లాపూర్ మండల అభివృద్ధి అధికారిగా పాకాల శశి కుమార్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.వారు సారంగాపూర్ మండలం నుండి బదిలీపై వచ్చారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జగదీష్, సీనియర్ , గ్రామ పంచాయతీ కార్యదర్శుల,అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ మాకు దేవుడే...

## -మోడీ,అమిత్ షాలు తక్షణమే క్షమాపణలు చెప్పాలి.

## శాంతియుత నిరసనలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు.

డిసెంబర్, 24గద్వాల్ (తెలంగాణ పత్రిక)జోగులాంబ,(గద్వాల జిల్లా కేంద్రం ),భారత రాజ్యాంగ పితమహుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఈ దేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి దేవుడే అని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్,ని కించపరిచి మాట్లాడి దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తిశారని అన్నారు. బీఎస్పీ చీఫ్ బెహెన్ మాయావతి,ఇచ్చిన ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని వైఎస్ఆర్ చౌరస్తాలో మహనీయుల చిత్ర పటలను పట్టుకొని శాంతియుతంగా నిరసన కార్యక్రమంను చేపట్టారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కుతో ప్రజాప్రతినిధి అయిన కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా.. అంబేద్కర్,ని అవహేళన చేస్తూ మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. కించపరిచి మాట్లాడిన అమిత్ షా మాటలను సాక్ష్యత్తు దేశ ప్రధాని కూడా సమర్ధించడం వెనుక ఆంతర్యమేమిటని అన్నారు. అమిత్ షా మాటలను సమర్ధించిన ప్రధాని కూడా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.దేశ ప్రజలకు ఆదర్శంగా ఉన్న ప్రజాప్రతినిధులు మాహనీయులను కించపరిచి మాట్లాడటం ఎంతవరకు సమంజసమని అన్నారు.దేశంలోని కొట్లాది ప్రజలకు హక్కులు



కల్పించిన ఘనత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారిదని అన్నారు. దేశంలో సమానత్వం కోరుకున్న మహనీయుడు మరియు మహిళలకు హిందూ కోడ్ బిల్లు ఉండాలని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గారని అన్నారు. భావ వ్యక్తికరణ పేరుతో మహనీయులను అవహేళన చేసి మాట్లాడిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టంను తీసుకురావలని అన్నారు.తక్షణమే అమిత్ షా క్షమాపణలు చెప్పాలని అన్నారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం అమిత్ షా ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుత నిరసన కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మణి కుమార్, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షులు శశివర్మ,మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్ కుమార్, ఆకేపోగు సురేష్, రాఘవేందర్, ఆకేపోగు నగేష్, రాజు, చరణ్, విజయ్, ఎర్రన్న,అరుణ్, రూబెన్, మరియు ఇతరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని మినీ స్టేడియంని పరిశీలించిన జిల్లా కలెక్టర్.



జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక)డిసెంబర్24 జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియ%శీ% గ్రౌండ్ ను,ఇండోర్ స్టేడియం లోని స్విమ్మింగ్ పూల్ ను ఆర్డీవోతో కలసి కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టేడియంలో కావాల్సినమరమ్మత్తులనుత్వరగాపూర్తిచేయాలనిసూచించారు.అలాగే స్విమ్మింగ్ పూల్ వాటర్ ని టెండరింగ్ ద్వారాశుభ్రపరచాలని ,ఆవరణలో పిచ్చి మొక్కలను క్లీనింగ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

# బాధ్యత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జంపన్న



మంగపేట,డిసెంబర్,24 (తెలంగాణ పత్రిక)ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సీ కాలనీ కి చెందిన మామిడి రాజ్ కుమార్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య జంపన్న వారి పార్థవా దహానికి పూలమాలవేసి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఇలా జరగడం చాలా బాధాకరం ఏది ఏమైనాప్పటికీ వారి కుటుంబ సభ్యులకు భవిష్యత్తులో వారి కుటుంబానికి భూక్య జంపన్న తన వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వారితోపాటు టిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు కోయిల మహేష్ ,వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ ,విక్రమ్ యాదవ్ , ఫేకు సింగ్ , రాజు , తదితరులు హాజరయ్యారు

# లోక్ సభలో అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కలెక్టర్కు వినతిపత్రం అందజేసిన పట్టణ కాంగ్రెస్

డిసెంబర్ 24(తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంలోక్ సభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పై చేసిన విమర్శలకు నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పిలుపు మేరకు జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన బైక్ ర్యాలీ లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జువ్వాడి నర్సింగరావు ,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ,జిల్లా యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.మొదటగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పైన కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోనీ ప్రజలకు క్షమాపణ చెప్పాలని,దేశ ప్రజలు అంబేద్కర్ ను భగవంతుని స్వరూపంగా భావిస్తారనీ,ఉన్నతస్థాయి పదవిలో ఉండి అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా కించపరిచే విధంగా మాట్లాడడం చాల బాధాకరం అని,ప్రజాస్వామ్య వాదులు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ వ్యతిరేకుల తీరును ఖండించాలనీ,వివిధ కులమతాలు సంస్కృతులు భాషలతో ఉన్న భారతదేశాన్ని



ఐకమత్యంగా ఉంచి రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు అంబేద్కర్ అని,దేశానికి మార్గం చూపిన మహనీయుడు అంబేద్కర్ అని, బడుగు బలహీన వర్గాలకు అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం తపించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని,ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక విగ్రహాలు ఉన్న మహనీయుడు అంబేద్కర్ అని,వారి ఆశయాలు సాధనకు,స్ఫూర్తి కోసమే విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

# బీచుపల్లి రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్య తీసుకొని సస్పెండ్ చేయాలి



డిసెంబర్, 25గద్వాల్/బీచుపల్లి(తెలంగాణ పత్రిక) ఎర్రవల్లి మండలం బిచుపలి రెసిడెన్షియల్. ప్రిన్సిపాల్ పై చర్య తీసుకోవాలనిగద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం కు వందమందికి పైగా పాదయాత్రగా బయలుదేరిన రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులుజోగులాంబ గద్వాల జిల్లా(ఓరుగల్లు 9 టివి) :ఎర్రవల్లి మండలం బీచుపల్లి లో ఉన్నటువంటి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తూ విద్యార్థులను మానసిక క్షోభకు గురి చేస్తున్నాడని పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్య తీసుకొని జిల్లా కలెక్టర్ స్పందించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం కు వందమందికి పైగా పాదయాత్రగా బయలుదేరినట్లు సమాచారం. తమ బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లే విధంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు జిల్లా కలెక్టర్ కార్యాలయం కు రావాలని విద్యార్థుల కన్నీటి పర్యంతంతో అయ్యారు

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు, ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికగా, ఎమ్మెల్యే స్వామి వారికి కోడె కట్టి ముక్కులు చెల్లించుకున్నారు..అనంతరం ఆలయ పూజారులు ఎమ్మెల్యే కి వారి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందించి లడ్డు ప్రసాదం అందజేశారు..

# ఆన్లైన్లో వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం

## -అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

వరంగల్జిల్లాప్రతినిధి:డిసెంబర్24(తెలంగాణపత్రిక)పెరుగుతున్న అవసరాలు అందుబాటు లోకి వచ్చిన ఆధునిక టెక్నాలజీ ద్వారా ఆన్లైన్లోనే వినియోగ దారుల సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. జాతీయ వినియోగ దారుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం వరంగల్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన వినియోగదారుల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డీఎస్ఓ కిష్టయ్య ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సివిల్ సప్లైస్ డిఎం సంధ్యారాణి, డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ , కన్స్యూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, డీఈవో మామిడి జ్ఞానేశ్వర్, క్యాట్కో ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ రతన్ సింగ్ ఠాగూర్ సిటీ కన్స్యూమర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షులు దామోదర్ లు ప్రసంగించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తుందని అన్నారు. డిజిటల్ విధానం మరియు వర్చువల్ విచారణల ద్వారా వినియోగ దారుల న్యాయపాలన అనే అంశంపై అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ వివిధ స్థాయిలలో నష్టపోయిన, మోసపోయిన వినియోగదారులు సంబంధిత ఆధారాలతో డిజిటల్ విధానంలో ఫిర్యాదులు చేయవచ్చన్నారు. ఫిర్యాదులపై వర్చువల్ విధానంలో విచారణ జరిపి సత్వర న్యాయ పరిష్కారం పొందవచ్చు అన్నారు. వినియోదారుల రక్షణ చట్టంలో అనేక మార్పులు జరిగాయని, అయినప్పటికీ అవగాహన లేకపోవడంతో వినియోగదారులు నష్టపోతూనే ఉన్నారన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో వినియోగదారులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కన్స్యూమర్స్ ఫోరం ప్రతినిధులు తమ దృష్టికి తీసుకు వచ్చారని,




వీటిపై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి కార్యాచరణరూపొందిస్తామన్నారు. మహిళా పొదుపు సంఘాలకు పాఠశాలలు కళాశాల స్థాయిలో విద్యార్థులకు కన్స్యూమర్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని వచ్చిన విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారు. పెట్రోల్ బంకులు, మెడికల్ స్టోర్స్ తదితర సమస్యలపై సంబంధిత యంత్రాంగానికి తగు సూచనలు ఇచ్చి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో వినియోగ విద్య పై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కొన్ని ప్రాంతాల్లో సదస్సులు పోటీలు నిర్వహిస్తామన్నారు.డీఎస్ఓ కిష్టయ్య మాట్లాడుతూ సివిల్ సప్లైస్ విభాగంలో కన్స్యూమర్స్ సమస్యల పరిష్కారానికి వివిధ స్థాయిల అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కరిస్తామన్నారు. జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం డిసిఐసి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్, కన్స్యూమర్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు నాగేల్లి సారంగం, బెజ్జంకి ప్రభాకర్,ఎం.సంపత్, లక్ష్మయ్య, వెంకన్న, విద్యుత్,రెవెన్యూ, సివిల్ సప్లై డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు: మాజీ ఎంపీపీ చింతా స్వప్న రవి



టేక్మాల్ ప్రతినిధి డిసెంబర్ 24: తెలంగాణ పత్రిక:క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని మాజీ ఎంపీపీ చింతా స్వప్న రవి టేక్మాల్ మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ. యేసుక్రీస్తు ప్రంపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని ఆమె పేర్కొన్నారు.శత్రువులను మిత్రులుగా మార్చి వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని,వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. మండలంలోని క్రిస్టియన్ సోదర సోదరీమణులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలని కోరారు. మండల ప్రజలంఅందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్.ఎస్ కంగన్ హాల్ లో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి షాపింగ్



పాలకుర్తి,డిసెంబర్ 24(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఎస్.ఎస్ కంగనహల్ షాప్ లో సామాన్య వ్యక్తిగా షాపింగ్ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి .ఈ రోజుల్లో ఎమ్మెల్యే అయిన కాకున్న పెద్దపెద్ద షాపింగ్ మాల్లో షాపింగ్ చేస్తున్న రోజుల్లో సాదాసీదాగా వచ్చి పాలకుర్తి చౌరస్తాలో ఉన్న బ్యాంగిల్స్ స్టోర్లో గాజులు ఖరీదు చేశారు. దీన్ని ప్రజలంతా చూసి ఆశ్చర్యానికి గురైయ్యారు.

# స్వంత గ్రామంలో పర్యటించిన జూపల్లి అరుణ్

వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక(24) చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామంలో మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్ పర్యటించారు.ఈ సందర్భంగా సొంత గ్రామం లో కలియ తిరుగుతూ పాడైపోయిన రోడ్లను, సైడ్ డ్రైనేజీలను పరిశీలిస్తూ, నూతన రోడ్లను మరియు సైడ్ డ్రైనేజీలను సాంక్షన్ చేయవలసిందిగా అధికారులకు సూచిస్తూ మరియు గ్రామంలో రోడ్డు లేక నిరుపయోగంగా ఉన్న స్మశాన వాటికను సందర్శించి రోడ్డు వేసే లాగా మంత్రి దృష్టికి తీసుకువెళ్లి కావలసిన నిధులను మంజూరు చేయిస్తానని చెప్పడం జరిగింది అలాగే అక్కడే ఉన్న నర్సరీనీ పరిశీలించి వాచర్లతో మాట్లాడడం జరిగింది. అలాగే గ్రామంలోని వృద్ధులు తమకు పెన్షన్ రావడంలేదని అరుణ్ కి తెలియజేయగా వారు వెంటనే సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. దాదాపు 3 గంటల పాటు గ్రామంలో తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సంబంధిత అధికారులకు సూచిస్తూ మంత్రి దృష్టికి తీసుకెళ్తూ పర్యటించడం జరిగింది ప్రజలకు ఏ సమస్య ఉన్న తాను ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు



ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ,మాజీ సర్పంచ్ సురేందర్ సింగ్,వెంకటేష్,రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగారి శ్రీనివాసులు,మండల సోషల్ మీడియా కన్వీనర్ జగదీష్, యువనాయకులు, నరేష్,వెంకటేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య....



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 24 ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మాకూరు మండలంలో చోటుచేసుకుంది. వివరాలకు వెళితే.. మాగులూరు మండలం మాణిక్ బండారు గ్రామం చెందిన నీలం రాజు (25) కు పద కొండు నెలల కింద వివాహమైంది. అయితే నెల రోజుల క్రితం కొడుకు పుట్టాడు. మంగళవారం ఉదయం మండలంలోని దాస్ నగర్ గ్రామ శివారులో చెట్టుకు గురి చేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు మృతి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## దండోరా కళా మండలి జిల్లా కో-ఆర్డినేటర్ గా గుగ్గిళ్ళ ఎల్లయ్య



పాలకుర్తి డిసెంబర్ 24(తెలంగాణ పత్రిక):లక్ష డప్పులు - వెయ్యి గొంతులు కార్యక్రమంలో భాగంగా దండోరా కళా మండలి జనగామ జిల్లా కో-ఆర్డినేటర్ గా గుగ్గిళ్ళ ఎల్లయ్యని ఎన్నుకోవడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి గిద్దె రాం నర్సయ్య ,గట్టగల్ల సంజీవ బరిగెల బాబు ఆధ్వర్యంలో జనగామ జిల్లాలోని ప్రెస్టన్ గ్రౌండ్ ఆవరణలో సోమవారం నాడు ఏర్పాటుచేసిన సమావేశంలో మహిళా అధ్యక్షురాలిగా కానుగంటి కవితను ఏకగ్రీవంగాఎన్నుకోవడంజరిగింది.మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ, మాదిగ ఉపకులాల హక్కుల పరిరక్షణ కోసం చేపట్టబోయే ఎ కార్యక్రమా నికైనా నా వంతు విధిని నిర్వర్తిస్తానని ఎల్లయ్య అన్నారు.

## మంత్రి మండలి నుండి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలి..



### -దేశ ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి.

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్:24జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి డిమాండ్ఈ రోజు ఏఐసీసీ మరియు పిసిసి ఆదేశాల మేరకు ఇటీవల పార్లమెంటులో అంబేద్కర్. అవమానిస్తూ మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాటలకు నిరసనగా వెంటనే అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి కలెక్టర్ ద్వారా మెమోరండం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ కార్యాలయం నందు జాయింట్ కలెక్టర్ .జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందం ,నూడా చైర్మన్ కేశవేణు అందరూ కలిసి మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో 10 సంవత్సరాలుగా పాలిస్తున్న బిజెపి పార్టీ 10 సంవత్సరాలుగా రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ,అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనవాళ్లను తుడిపి వేయాలనే ఆలోచన చేస్తుందని దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని మానాల మోహన్ రెడ్డి అన్నారు. పార్లమెంటులో అమిత్ షా మాట్లాడుతూ మాటిమాటికి అంబేద్కర్ అనడం కంటే దేవుని ప్రార్థిస్తే మంచిదని చెప్పడం ఏదైతే ఉందో దానిని దేశ ప్రజలందరూ ఖండిస్తున్నారని, దేశ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించి దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ ఆనవాళ్లు తుడిచే ప్రయత్నం చేస్తున్న బిజెపికి రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని, అదేవిధంగా పార్లమెంటులో ప్రధాని ముందే హెూం మంత్రి అలా మాట్లాడితే మోడీ స్పందించకపోవడం చూస్తుంటే దీని వెనుక మోడీ కూడా ఉన్నారని భావిస్తున్నామని, కావున వెంటనే అంబేద్కర్ గురించి తక్కువ చేసి మాట్లాడిన హెూం మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని, అమీత్ షా వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మానాల మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతారెడ్డీ రాజారెడ్డి,మాజీ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోపి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా ఫిషర్ మన్ చైర్మన్ శ్రీనివాస్,మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంటు అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు వినయ్,నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు సుభాష్,నగర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మొహీన్,జిల్లా కాంగ్రెస్ డెలిగేట్ ప్రమోద్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు అపర్ణ,సంగెం సాయిలు,శోభన్, ఏడపల్లీ సంజయ్,సాయి కిరణ్,అవీన్,అజీజ్ అన్సర్, ఆడెం సాయి కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి,సంక్షేమానికి సమ ప్రాధాన్యత





### -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, డిసెంబర్ 24,(తెలంగాణ పత్రిక):అభివృద్ధి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వంలో సమ ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. మంగళవారం వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి %ǝ% షాది ముబారాక్ చెక్కులను,8 లక్షల 75 వేల విలువ గల 26 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు..వారు మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకుపోతున్నామన్నారు .. ఇప్పటికే మహిళా తల్లులకు ఉచితా బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు..వైఎస్రాజశేఖర్రెడ్డిఆనాడురైతులకుఉచితకరెంటుప్రారంభిoచారని,మహిళలను లక్షాధికారులు చేయడానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారన్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.. ప్రతీ పెద వారికి మెరుగైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందనీ తెలిపారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు సుమారు 10 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ వో సి లను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.. రాష్ట్రంలో సుమారు 800 కోట్ల పైచీలకు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.. మెరుగైన వైద్యం అందించడనికి ప్రభుత్వ ఆసుపత్రిలోడాక్టర్లసంఖ్యనుపెంచడంజరుగుతుందన్నారు.రైతులను రాజుగా చేసే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అందులో భాగంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశామన్నారు.. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట పావలా పావల చేసారే తప్ప పూర్తిగా చేయలేదన్నారు.. ప్రజా ప్రభుత్వం లో సంవత్సరం పూర్తి కాకుండానే ఇంచుమించు 21 వేల కోట్లు మేర రైతు రుణమాఫీ చేసామన్నారు.. సాంకేతికత కారణాలవలన ఆగిపోయిన వారికి కూడ తప్పకుండా రుణమాఫి చేస్తాం అని తెలిపారు..నియోజకవర్గంలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్ద పీట వేస్తున్నామని,ఇప్పటికే మర్రిపల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ చెరువు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు..2009 కంటే ముందే మన ప్రాంతంలో చందుర్తి,రుద్రంగి,ఫాజుల్ నగర్ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు.. గత పాలకులు మన ప్రాంతంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పట్టించుకోలేదన్నారు..రాజన్న ఆలయం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని,కొన్ని అంశాలపై కొందరు ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. జనవరి నుండీ రేషన్ దుకాణల ద్వారా సన్నపు బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు..త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,తహశీల్దార్ డి.సుజాత,ఎంపీడీవోలు రాజు మల్హోత్రా, శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలకుర్తి పరశురాములు, చెరుకు శంకరయ్య, మానుకోట పర్శరములు, డిసిసి ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్,రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, సోయినేని కర్ణాకర్, సయ్యద్ ఆదిల్ పాషా, నీరటీ మల్లేశం, చిలక ప్రభాకర్, రోమాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు..

## కల్యాణ లక్ష్మి , షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,






మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక)ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 160 ( 1 కోటి 60 లక్ష్యల ) కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పారదర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వాణీ రెడ్డి , కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ,శాంతి సాయి జెన్ శేఖర్ , ప్రభుదాస్ ,రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించండి

మల్లాపూర్ డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మొగిలిపేట గ్రామ గంగపుత్ర సంఘ సభ్యులు,మహిళలు టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం సుజిత్ రావు మరియు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సన్మానించారు.గ్రామ సమస్యల పరిష్కరణకు సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు.



## ఎలక్షన్లో. ఇచ్చిన హామీలను నెరవేర్చి మెదక్జిల్లాకు అడుగుపెట్టండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్

### విసిరిన బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్




తెలంగాణ పత్రిక డిసెంబర్ 24 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో ముఖ్యమంత్రి హెూదాలో మొట్టమొదటిసారిగా మెదక్ జిల్లాకు వచ్చేస్తున్నటువంటి ఎనుముల రేవంత్ రెడ్డి పట్టణానికి వస్తున్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలోనికి వచ్చి ఎన్నో హామీలను ఇచ్చి మరిచిన విషయం గుర్తు చేస్తూ బిజెపి మెదక్ జిల్లా పక్షాన 6 ప్రశ్నలు వేస్తున్నాం ఉన్నాం వీటికి సమాధానం చెప్పాల్సినటువంటి అవసరం ఉంది గతంలో ప్రధానమంత్రి . చర్చి అభివృద్ధికి 29 కోట్ల నిధులను మేము స్వాగతిస్తా ఉన్నాం గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏడుపాయల వనదుర్గా మాత అభివృద్ధికి 100 కోట్లు జీవో ఎంఎస్ నెంబర్ 378 /2023 వ సంవత్సరము ద్వారా ఇచ్చినటువంటి జీవోను కంటిన్యూ చేస్తారా పున పరిశీలిస్తారా కొత్త జీవో తీసుకొస్తారా ఎంత నిధులు ఇస్తారు చెప్పాలి మీరు చెప్పాల్సిన అవసరం ఉంది అదేవిధంగా ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి గారు మెదక్ రామ్ దాస్ చౌరస్తాలో అదేవిధంగా నరసాపూర్ బహిరంగ సభలో ఇచ్చిన హామీలను నిజాం దక్కన్ షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభం గాని మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో కలుపుతామని చెప్పినటువంటి హామీలు నెరవేర్చిన తర్వాత మీరు మళ్ళీ కొత్త హామీలు ఇవ్వడానికి రావాల్సిందిగా కోరుతున్నాము మెదక్ లో మూతపడిన పీజీ కళాశాల మహిళా కళాశాల ఎప్పుడు తెరుస్తారని అడుగుతున్నాం అవుసుల పల్లి నుంచి రాజు పల్లి వరకు బైపాస్ రోడ్డు ఎప్పుడు ప్రారంభం చేస్తారని మేము అడుగుతా ఉన్నాం. మెదక్ నుంచి సిద్దిపేటకు తరలించిన ఫారెస్ట్ కార్యాలయాలు ఎప్పుడు మెదక్ తీసుకొస్తారు అని చెప్పేసి మేము అడుగుతా ఉన్నాం. రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఒక టేబుల్ నాలుగు కుర్చీలకే పరిమితమా డిగ్రీ కళాశాల ఫ్యాకల్టీ లేని డిగ్రీ కళాశాల రామాయంపేటలో ఉంది ఫ్యాకల్టీని ఎప్పుడు నియమిస్తారు అదేవిధంగా హాస్పటల్ లో డాక్టర్లను ఎప్పుడు నియమిస్తారు రామాయంపేట సబ్ కోర్టును ఎప్పుడు ప్రారంభిస్తారు తెలియజేసినటువంటి అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర ప్రభుత్వానికి పంపుతున్నటువంటి ప్రతిపాదనలలో మెదక్ జిల్లాను ఎందుకు విస్మరించారు అని మేము అడుగుతా ఉన్నాం. మెదక్ నుంచి బీదర్ మెదక్ నుంచి గజ్వేల్ హైవే ప్రతిపాదనలు మీరు పంపండి అదేవిధంగా మెదక్ నుంచి మిర్జాపల్లి రైల్వే స్టేషన్ పంపండి పంపితే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా మా ఎంపీ రఘునందన్ రావు గారి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పేసి తెలియజేస్తూ ఇచ్చిన హామీలను ముందు నిలబెట్టుకొని కొత్త అభివృద్ధి పనులను ప్రారంభించాలని తెలియజేస్తూ ఇచ్చిన హామీలు నెరవేర్చే అంతవరకు బిజెపి మెదక్ జిల్లా ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తా ఉందని చెప్పేసి తెలియజేస్తూ ఉన్నాము ఈ సమావేశంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తో పాల్గొన్నారు

## వంద సంవత్సరాల మెదక్ చర్చికి పూర్వ వైభవం తీసుకువచ్చిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్...



మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కృషితో వంద సంవత్సరాలు కలిగిన మెదక్ చర్చికి పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రి గారితో మాట్లాడి 29 కోట్లు రూపాయలను మెదక్ చర్చి డెవలప్మెంట్ కు మంజూరు చేయించినందుకు మెదక్ జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నారు

తెలంగాణ పత్రిక డిసెంబర్ 24 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో నూతన ఒరవడికకుమెదక్ అభివృద్ధికి ఓనమాలు తీర్చిదిద్దినమెతుకుసీమ సవ్యసాచి డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అవినీతిలో మునిగిన బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని పట్టించుకోలే ముఖ్యమంత్రి హెూదాలో మొట్టమొదటిసారిగా రానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి- ఏ ప్రభుత్వాల్లో కూడా ముఖ్యమంత్రులు, గవర్నర్ లు మెదక్ ను చూడలేరు- గత ప్రభుత్వాల్లో ముఖ్యమంత్రి హెూదాలో ఏడుపాయలను దర్శించుకున్న పాపాన పోలేరుఎన్నడూ లేని విధంగా మెదక్ వైపు చూస్తున్న రాష్ట్ర నాయకులుఎమ్మెల్యేగా గెలిచిన ఏడాదిలోనే చర్చి అభివృద్ధికి 29 కోట్లు తీసుకువచ్చారు రాష్ట్ర గవర్నర్ గా మొట్టమొదటి సారి చర్చిని సందర్శించడం వరం మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావుమెదక్ నియోజక వర్గానికి గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో నయాపైసా అభివృద్ధి చెందింది ఏమి లేదని. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎమ్మెల్యే గెలుపొందిన సంవత్సరంలోపే మెదక్ నియోజక వర్గానికి దాదాపు 200 కోట్ల రూపాయలతో అనేక విధాలుగా అభివృద్ధికి శ్రీకారం చుట్టానని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. ఆదివారం మెదక్ చర్చికి తొలి సారి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ కు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం తెలియజేశారు. అనంతరం చర్చి యొక్క విశిష్టతను రాష్ట్ర గవర్నర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాను పూర్వ వైభవం తీసుకురావడానికి నూతన ఒరవడికతో ఓనమాలను తీర్చిదిద్దుతానని... మెదక్ ను అన్ని రకాలుగా విద్యా, వైద్యం రంగాల్లో ముందజలో ఉంచుతానని ఆయన స్పష్టం చేశారు. వందేళ్ళ మహాదేవాలయానికి ఒక్కసారి కూడా ఎ ఎమ్మెల్యే తీసుకురాని విధంగా ఎమ్మెల్యే గా గెలుపొందిన ఏడాది లోపే చర్చి అభివృద్ధికి 29 కోట్ల 18 లక్షల రూపాయలను ప్రభుత్వం నుండి విడుదల చేయించి కులమతాలకు అతీతంగా ఉందనడం ఇది ఒక నిదర్శనం అని ఆయన అన్నారు. రాష్ట్ర గవర్నర్ రావడం గొప్ప వరం.చరిత్రలో మెదక్ జిల్లాకు ఉన్న కీర్తిప్రతిష్ఠలను గత పదేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం భంగం కల్గించదని... కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరిగి మెదక్ జిల్లాకు పూర్వవైభవం తీసుకువస్తానని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. వందేళ్ళ మహాదేవాలయ ఉత్సవాల్లో భాగంగా మెదక్ చర్చిని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ రావడం... ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం గొప్ప వరం అని ఆయన అన్నారు.

## క్రైస్తవులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

### -సందెల రాజు -మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు



హన్మకొండ జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 24(తెలంగాణ పత్రిక)యేసు క్రీస్తు పుట్టిన రోజునే ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగ జరుపుకొని ఎంతో పవిత్రంగా భావిస్తారు. యేసు క్రీస్తు జన్మించి నేటికి 2024 సంవత్సరాలు దాటిన యేసు కరుణా మయుడు గాను దయామయుడు గానుక్రైస్తవులతోఆరాధనలుఅందుకుంటున్నాడు. రోమ్ సామ్రాజ్యాన్ని పాలించే ఆగస్టు సీజర్ తన రాజ్యంలో ఎంత మంది జనాభా ఉన్నారో లెక్కించాడు సులభంగా ఈ లెక్కలు సేకరించడానికి వీలుగా ప్రజలందరూ ఎవరి స్వగ్రామాలకు వాళ్లు డిసెంబర్ 25 తేదీలోగా చేరుకోవాలని ఆజ్ఞాపించాడు. అదే సమయంలో సామ్రాజ్యంలోని నజరేతు పట్టణములో ఉండే మరియా యోసేపు కు వివాహం నిశ్చయమైంది. ఒక రోజున మరియ కి గాబ్రియేల్ దేవదూత కలలో కనిపించి నీవు దైవానుగ్రహం పొందావు కన్యగానే గర్భం దాల్చి ఒక కుమారుని కనెదవు అతనికి యేసు అని పేరు పెట్టాలని అతడు దేవుని కుమారుడు అని తెలిపింది. . ఒక రోజు జోసెఫ్ కు రాత్రి కలలో దేవదూత కనిపించి నీవు మరియ ను విడిచి పెట్టవద్దు. ఆమె దేవుని అనుగ్రహం వలన గర్భం దాల్చింది. ఆమెకు పుట్టిన శిశువు దేవుని కుమారుడు తనను నమ్మిన ప్రజలందరినీ వారి పాపాల నుంచి రక్షిస్తాడు అని పలికింది దీంతో యోసేపు దైవాజ్ఞ ను అనుసరించి మరియ ను ప్రేమతో ఆదరించాడు. యోసేపు మరియ తమ స్వగ్రామమైన బెత్లెహేమ్ కు బయలుదేరారు. వారు చేరుకోగానే వసతి దొరకలేదు చివరకు ఒక సత్రం యజమాని తన పశువుల పాకలో వారికి ఆశ్రయం కల్పించాడు అక్కడే యేసుకు మరియ జన్మనిచ్చింది. ఆ రాత్రి ఊరి పక్క పొలాల్లో కొంత మంది తమ గొర్రెల మందలకు కాపలా కాస్తున్నారు ఆ సమయంలో ఆకాశము నుంచి ఒక దేవదూత ముందుకు దిగి వచ్చాడు ఆ దూత చుట్టూ వెలుగులు ప్రసారించడం తో గొర్రెల కాపరులు భయపడ్డారు అప్పుడు ఆ దేవదూత మీరు భయపడకండి మీకు ఒక సంతోషకరమైన శుభవార్తను తెలియజేయడానికి వచ్చాను బెత్లహేమ్ లో నీ పశువుల పాకలో లోక రక్షకుడు పుట్టాడు ఆయనే మీ అందరికీ ప్రభువు ఒక పసికందు గుడ్డలో చుట్టి పశువుల తొట్టిలో అమ్మ పొత్తిల్లలో పడుకొని ఉంటాడని ఇవే మీకు ఆనవాళ్లని అతడే లోక రక్షకుడు అని చెప్పాడు గొర్రెల కాపర్ల తో ఈ విషయం చెబుతుండగనే ఆ ప్రాంతమంతా ఆకాశమును నుండి దిగివచ్చిన దేవ దూతలతో నిండిపోయింది. అదేవదూత తమకు చెప్పిన విషయాన్ని వారు అందరికీ తెలియజేశారు. క్రిస్మస్ పండుగకు చాలా రోజుల ముందే పండుగ సందడి మొదలవుతుంది దీనికోసం క్రైస్తవులు తమ ఇళ్ళను, చర్చిలను, అందంగా అలంకరిస్తారు వెదురు బద్దలు రంగుల కాగితాలతో ఒక పెద్ద నక్షత్రాన్ని తయారు చేసి ఇంటిపై పెడతారు

# సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

-టిపిటిఫ్ జిల్లా అధ్యక్షులు యాదగిరి
- కేజీబీవి ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపు చేయాలి
- - సమగ్ర శిక్షా ఉద్యోగులను విద్యా శాఖలో విలీనం చెయాలి- కేజీబీవీ సిఆర్ టి, ఎస్.ఓలను వెట్టి చాకిరి నుండి విముక్తి చేయాలి
- రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా రెవిన్యూ అధికారి గారికి మెమొరాండం అందజేశారు.



**మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24: తెలంగాణ పత్రిక:**రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట గత 20 రోజులుగా ఆందోళన, సమ్మె నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల శిభిరం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి మాట్లాడుతూ. సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తా అని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతు వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు వారు చేస్తున్న సమ్మెకు టిపిటిఎఫ్ సంపూర్ణ మద్దతను ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. గత 20 సంవత్సరాలుగా విద్యా శాఖలో విధులు నిర్వర్తిస్తున్న సి ఆర్ పి లను, ఎంఐఎస్ లను కంప్యూటర్ల ఆపరేటర్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేజీబీవీలలో పని చేస్తున్నటువంటి మహిళా ఉద్యోగులకు టైమ్ స్కేల్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.వారికి రెన్యూవల్ పద్ధతిని తొలగించి రెగ్యులర్ పద్ధతిలో నియామకం చేయాలి.ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సంగయ్య మాట్లాడుతూ సమాజంలో దళిత,గిరిజన,బహుజ పేద విద్యార్థుల కొరకు గతంలో అధికారంలో ఉన్న యుపిఎ ప్రభుత్వము ఏర్పాటు చేసిన కేజీబీవి పాఠశాల ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను నేటి కాంగ్రెస్ ప్రభుత్వము పరిష్కరించి పేద విద్యార్థులు రాబోయే పరీక్షలలో నష్టపోకుండా చూడాలని వారు కోరారు. వారి న్యాయమైన డిమాండ్ పరిష్కారం కోసం ఈ నెల 26 వ తేది నాడు టిపిటిఫ్ ఆద్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సమావేశ అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి గారికి మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమములో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు హీరాలాల్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సురేందర్,ఇందుమతి,నాయకులు నారాయణ్ గౌడ్, శివ కుమార్ సమగ్ర శిక్షా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వంచే ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్





**కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక)**తెలంగాణ ప్రభుత్వము ఈ సంవత్సరం కూడా క్రైస్తవ సోదరులకు ప్రేమ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీసు నందు గల స్త్రీ శక్తి భవనములో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్ పాల్గొని క్రైస్తవులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఏసుప్రభు కరుణాకటాక్షములతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు.క్రైస్తవులు క్రీస్తు చూపించిన ప్రేమతో చేసే సేవలు,వైద్యసేవలు,విద్యా సేవలు మరువలేనివి అని అన్నారు.నేను కూడా క్రిస్టియన్ స్కూల్ లోనే చదువుకున్నాని జ్ఞాపకం చేశారు.దేవుని దయతో ప్రజలందరి ఆశీస్సులతో సేవ చేసే భాగ్యం కల్పించిన మన నియోజకవర్గ ప్రజలందరూ చిరకాలం గుర్తుంచుకొనేల శక్తివంచన లేకుండా సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి మండల ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.కేసముద్రంలో క్రైస్తవులకు ఉన్న సమస్యలను త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం ఏ.ఎం.సి, చైర్మన్ గంట సంజీవ రెడ్డి,మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య,ఎమ్మార్వో దామోదర్,కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్,డిసిసి వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,టౌన్ ప్రెసిడెంట్ రావుల మురళి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ బండారి వెంకన్న,ఏ.పి.వో. వెంకన్న,
బండారు దయాకర్,నరేటి కొమురయ్య,నూకల వెంకన్న,రాంబాబు,పందుల సారయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు అల్లం గణేష్ హాజరైన ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మరియు సి.సి.ఓ.సి. కమిటీ సెక్రటరీ బిషప్ పిల్లి కుమారస్వామి పాల్గొని క్రైస్తవులకు ప్రేమ విందు ఇచ్చి అధికారికంగా క్రిస్మస్ వేడుకలు జరిపిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కేసముద్రం మండల్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పాస్టర్ అప్పాల పేతురు,ఎలుక ప్రభు జీవన్, మునిగే జోసెఫ్ సురేష్, ధరావత్ లాల్ సింగ్ ,కాతా ఫిలిప్,కే.వి.రూబేన్ పాల్, బిర్రు జెకర్యా,వల్లందాస్ సుధాకర్,ఆర్.సామ్యూల్,ఇసంపల్లి పేతురు, మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డిబికళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**పాలకుర్తి డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక):**పాలకుర్తి మండలకేంద్రంలోనిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి,కొడకండ్ల,దేవరుప్పుల మండలాలలోని వివిధ గ్రామాలకు సంబందించిన 62 మంది బాధితులకు మంజూరైన 23,45,500 రూపాయల సీఎం సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందని,ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగాకొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వారు వెల్లడించారు.సీఎం సహాయనిధి పథకం, కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు.ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని,దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించే ఈ విధానం, రాష్ట్రంలోనే ప్రత్యేకమైనదని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న లబ్ధిదారులు తమకు అందించిన సాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వానికి,ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. చివరిగా ప్రజల సంక్షేమం కోసం మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని,అందరూ కలిసి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,పాలకుర్తి,దేవరుప్పుల, కొడకండ్ల మండలాల అధ్యక్షులు గిరగాని కుమార స్వామి,నల్ల శ్రీరాములు, ధరావత్ సురేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు,అనుబంధ సంఘ నాయకులు,మహిళ నాయకులు,తదితరులు, పాల్గొన్నారు.

# అమిత్ షా రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ర్యాలీ



**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక):**ఎఐసిసి ఇచ్చిన పిలుపు మేరకు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పైకేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ అమిత్ షాను తక్షణమే మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని కోరుతూ మంగళవారం ఉదయం కొంగర కలాన్ డా. బి .ఆర్అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రం అందజేశారు.అనంతరం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కి వినతిపత్రం అందచేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణ రెడ్డి,వీర్లపల్లి శంకర్,మాజీ మంత్రి కోండ్రు పుష్పలీల,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు మల్ రెడ్డి రాం రెడ్డి,జేరిపేటి జైపాల్,మాజీ జడ్పీ చైర్మన్ తీగల అనిత రెడ్డి,గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసుధన్ రెడ్డి,ఇబ్రహీంపట్నం నియోజకవర్గము కాంగ్రెస్ పార్టీ నాయకులూ మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గురునాథ్ రెడ్డి,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మహిపాల్,సీనియర్ నాయకులూ ఈసీశేఖర్ గౌడ్,రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు జయమ్మ జిల్లాలోని తదితర నియోజకవర్గాల మార్కెట్ చైర్మన్లు,వైస్ చైర్మన్లు,మునిసిపల్ చైర్మన్లు,కౌన్సిలర్లు , నియోజకవర్గాల,మండల నాయకులు అనుబంధ సంఘాల తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి-బీజేఎల్పీ

# నేత మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 24:-** తెలంగాణ రాష్ట్ర బీజేఎల్పీ నేత ముఖ్యమంత్రి కి బహిరంగ లేఖ రాశారు. అందులో ఈ విధంగా ఉంది. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని గత సంవత్సరం ఆగష్టు సెప్టెంబర్ నెలలో సమ్మెకు దిగారు. అప్పటి టీపీసీసీ అధ్యక్షులు, ప్రస్తుత ముఖ్యమంత్రి గా ఉన్న తమరు వారికి సంఘీభావం తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడుస్తున్నా వారి సమస్యలను అటకెక్కించారు. ఎన్నికలకు ముందు అమలుకాని ఎన్నో హామీలిచ్చి ఇప్పుడు గద్దెనెక్కి ప్రజలను మోసం చేస్తున్నారు. ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చక పోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఏ ఒక్క హామీని సరిగా నెరవేర్చకపోగా ప్రజా పాలన విజయోత్సవాల పేరిట, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసారు అని ఆ లేఖలో ఉంది.విద్యాశాఖలో పని చేస్తున్న ఎస్.ఎస్.ఏ సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు:-1.సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులరైజ్ చేయాలి. 2.అప్పటివరకు తక్షణమే ఉద్యోగ భద్రతతో కూడిన పే స్కేల్ ఇవ్వాలి 3.ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు , ఆరోగ్య భీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలి. 4.ఎస్.ఎస్.ఏ ఉద్యోగులు పదవి విరమణ చేస్తున్న వారికి మరియు చేసిన వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలి. 5. ప్రభుత్వ మరియు విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలి. 6. సమగ్రశిక్ష ఉద్యోగులందరికీ రీ ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలి.సమగ్ర శిక్షా ఉద్యోగుల పై న్యాయమైన డిమాండ్లను తక్షణమే అమలు చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. లేని ఎడల భారతీయ జనతా పార్టీ శాసన సభ పక్ష తరపున సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షకు మద్దతుగా నిలబడి రాబోవు రోజుల్లో నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలుపుతున్నామని అందులో పేర్కొన్నారు.

# గిరిజన భవన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



- గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి
- గిరిజన భవన్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలి
- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్



**వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక** వనపర్తి జిల్లాలో గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం వనపర్తి మండల పరిధిలోని రాజపేట గ్రామ శివారులో నిర్మిస్తున్న గిరిజన భవన్ ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన భవన్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.గిరిజన భవన్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మల్లయ్య,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు అండగా ఉంటాం

-మన ఊరు మన బడి స్థాపకులు,రాష్ట వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్



**యాచారం డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక):**-యాచారం మండలం చింతపట్ల గ్రామంలో మనఊరు మనబడి ఆధ్వర్యంలో వికలాంగులకు స్వర్గీయ దాదేమియా జ్ఞాపకార్థం వారి కుటుంబం ఆర్థిక సహకారంతో గ్రామంలో 60 మంది వికలాంగులకు మంగళవారం రోజు ఉచిత బస్సు పాసులు వారి కుమారులు ఇబ్రాహీం,సాబేర్ అందించడం జరిగింది.మన ఊరు మన బడి స్థాపకులు,రాష్ట వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి మహ్మద్ సాబేర్ మాట్లాడుతు గ్రామంలో వికలాంగులకు ఎల్లవేళలా అండగా ఉంటామని,వికలాంగుల కుటుంబాల అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు.గతంలో కూడ వికలాంగుల కుటుంబాలకు చెందిన ఇంటర్ చదివే విద్యార్థులకు తమ సొంత డబ్బులతో రెండు సంవత్సరాలు ఉచిత బస్సు పాసులు ఇవ్వడం జరిగిందని,కొందరికి ప్రభుత్వ ఫించను,కొందరికి సంస్థల సహాకారంతో కుట్టు మిషన్లు,సైకిల్లు ఇప్పించడం జరిగిందని తెలిపారు.రాబోయే రోజుల్లో కూడ తమ కుటుంబం దివ్యంగుల కు,గ్రామ ప్రజలకు అండగా ఉండి,వారి పిల్లల చదువుకు తోడ్పాటు అందిస్తామని,గ్రామం అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని తెలిపారు.కాంగ్రెస్ నాయకులు ఇబ్రాహీం మాట్లాడుతు ప్రభుత్వ పరంగ కూడ వికలాంగ సోదరులకు అండగా ఉండి,ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ కార్యక్రమాల్లో గ్రామంలోని దివ్యంగా
సోదరులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ఈ సందర్భంగా దివ్యాంగులు గ్రామ అధ్యక్షులు శ్రీశైలం,మిగతా దివ్యాంగ సోదరులు స్వర్గీయ మహ్మద్ దాదేమియ కుటుంబానికి ధన్యవాదములు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమం లో హైదరాబాద్ డిప్యో 2
అధికారి శివరాజ్ గౌడ్,మహ్మద్ ఇబ్రాహీం,మహ్మద్ సాబేర్,వికలాంగుల గ్రామ అధ్యక్షులు గొరిగే శ్రీశైలం,పెండ్యాల చంద్రయ్య,శ్రీను,నరసింహ, రజ్వీ,అజయ్, వెంకటయ్య,రమేష్, నరేష్,నిరంజన్, జైపాల్,కలిం,గ్రామస్తులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

దశదినకర్మ



కీ॥శే॥ శ్రీ దుబాల చంద్రయ్య గారు

స్వస్తిశ్రీ క్రోధి నామ సం॥ర మార్గశిర బ॥ పాడ్యమి
తేది 16-12-2024 బుధవారం రోజున
ఉదయం గం॥ 5-30 ని॥లకు
శ్రీ దుబాల చంద్రయ్య గారు
స్వర్గస్తులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము.
స్వస్తిశ్రీ క్రోధి నామ సం॥ర మార్గశిర బ॥ దశమి
తేది 25-12-2024 బుధవారం రోజున
ఉ॥ గం॥ 10-30 ని॥లకు
దశదినకర్మ జరుపబడును.
కావున తామెల్లరు విచ్చేసి వారి ఆత్మకు శాంతి చేకూర్చగలరు.

కార్యస్థలము :
మా స్వగృహమున,
ఇ.నెం. 9-2-79, నెహ్రూనగర్,
సిరిసిల్ల. Cell : 9491365482

భోజన సమయం
మధ్యాహ్నం గం॥ 12-30 లకు

ఇట్లు
భార్య : దుబాల భారతి
కుమారుడు-కోడలు
కూతుర్లు-అల్లుండ్లు,
మనుమరాండ్లు

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి

### - కాంగ్రెస్ నాయకుల డిమాండ్
### - కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన



నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక): ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ.. మంగళవారం మంచిర్యాల ఐబీ చౌరస్తాలో డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, తదానంతరం నస్పూర్ మున్సిపాలిటీలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి వినతి పత్రం అందజేసిన తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, మంచిర్యాల మున్సిపల్ వైస్ చైర్మన్, నస్పూర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్, లక్షెటిపేట్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తా

### - ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం
### - అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ హైదరాబాద్ డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక)రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ సుమారు 20 శాతం యువత ఉపాధి పొందుతున్న రియల్ ఎస్టేట్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆ దిశగా మీరు చేసే సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు. రియల్ ఎస్టేట్ సజీవంగా ఉండాలి అంటే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంద ని ,అదేవిధంగా హౌసింగ్ బోర్డు ద్వారా నూతన కాలనీలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న అన్ని రకాల రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు సంస్థలు సభ్యులుగా చేరాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల కమిటీలను ఏర్పాటు చేసి అసోసియేషన్ను బలోపేతం చేద్దామని అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము రియల్ ఎస్టేట్ రంగాన్ని గుర్తిస్తూ వ్యాపారస్తులకు ఏజెంట్లకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ,రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్న పేద అసోసియేట్లకు ఆరోగ్య కార్డులు అందజేయాలని కోరారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉండి వివిధ రంగాలలో సమాజ సేవ చేస్తున్న గ్రేటర్ ప్రాజెక్ట్స్ ఎండి సయ్యద్ ఇమామ్, కరుణాకర్లకు అసోసియేషన్ తరపున జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దిరాజు, శ్రీధర్, కార్యదర్శులు లక్ష్మణరావు, బొమ్మ వెంకటేశ్వర్లు, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రహీముద్దీన్ రవీందర్ గౌడ్ , రియాజ్,కాటేపల్లి జనార్దన్ ,సెల్ వెంకన్న, నిర్మలారెడ్డి ,సుజాత ,వనజ,, రాజిరెడ్డి, సంతోష్, కరుణాకర్, పేరం వెంకటేశ్వర యాదవ్, తివారి, వెంకటేష్ గౌడ్, జైపాల్ రెడ్డి, కాకునూరు సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం అధ్యక్షునిగా బొల్లి గణేష్



గంగాధర డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక): గంగాధర మండలం గట్టు బుత్కూర్ గ్రామంలో పద్మశాలి సంఘం అధ్యక్ష పదవి కాలం ముగియడం తో ఆదివారం రోజున పద్మశాలి సంఘం సభ్యుల ఆద్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి బొల్లి గణేష్ ఎంపిక అయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బొల్లి గణేష్ మాట్లాడుతూ తాను ఇంతకు ముందు రెండు సార్లు కూడా తనే అధ్యక్ష పదవి చేశానాని మళ్ళీ నాపై నమ్మకతో మూడవసారి కూడా అధ్యక్ష పదవికి తనని గెలిపించి నందుకు మరియు తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉపాధ్యక్షులు గా దేవసాని బాబు, మరియు బొల్లబత్తిని రాకేష్, కార్యదర్శి అలిశెట్టి వెంకటేష్, సంయుక్త కార్యదర్శి గాజుల సాయి, కోశాధికారి మంచాల శ్రీనివాస్, రైటర్ బొల్లబత్తిని సురేష్ లను నూతన సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది.

# గ్రేటర్ ఇన్రా ఎండి సయ్యద్ ఇమామ్‌కు సేవా పౌర సత్కారం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / హైదరాబాద్ డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక) గ్రేటర్ ఇన్రా ప్రాజెక్ట్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సయ్యద్ ఇమాముకు సేవ పౌరసత్కారం దక్కింది. తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయనకు వివిధ రంగాలలో సేవలందించినందుకు గాను సేవా పౌర సత్కారాన్ని అందజేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం నరసయ్య, ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు ల చేతులమీదుగా సయ్యద్ ఇమామ్ కు ఈ సత్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇమాము ను సత్కరించడం సంతోషంగా ఉందని అన్నారు . సన్మాన గ్రహీత సయ్యద్ ఇమామ్ మాట్లాడుతూ ఈ సత్కారం తనపై మరింత బాధ్యతను పెట్టిందని, రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తన బాధ్యత అని అన్నారు. అసోసియేషన్ రియల్ ఎస్టేట్ రంగంలోని అన్ని సమస్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి కాకునూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నిర్దిష్టమైన చర్యలు

### -పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కంకటి మాధవరావు
### - నూతనంగా 160 ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు, 74 ట్రాన్స్ ఫార్మర్ల సామర్థ్యం పెంపు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ -24 (తెలంగాణ పత్రిక): రాబోయే విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా నిర్దిష్టమైన చర్యలు చేపట్టామని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కంకటి మాధవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత వేసవి కాలం డిమాండ్ దృష్టిలో పెట్టుకొని రాబోయే వేసవి కాలంలో పెరగబోయే విద్యుత్ డిమాండ్ అంచనా మేరకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, గతంలో గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్ (డి.టి.ఆర్) పై లోడ్ భారం ఎంత ఉందో టెస్టర్ రీడింగ్ తీసుకొని దానికి అనుగుణంగా నూతనంగా 160 ట్రాన్స్ ఫార్మర్ లు అమర్చడం జరుగుతుందని, లోడ్ ప్రకారం 74 ట్రాన్స్ ఫార్మర్ సామర్థ్యాన్ని పెంచుతున్నామని అన్నారు.నాణ్యమైన విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించేందుకు 33కేవి ఇంటర్ లింకింగ్ లైన్ వ్యవస్థ పటిష్ట పరుస్తూ ప్రతి ఒక్క 33/11 కేవి సబ్ స్టేషన్ కు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి అవసరమైన పనులు పూర్తి చేస్తున్నామని, ఓవర్ లోడ్ ఉన్న 33కేవి, 11 కేవి ఫీడర్లను గుర్తించి లోడ్ రిలీఫ్ చేసేందుకు లోడ్ బదలాయింపు చేస్తున్నామని తద్వారా లోడ్ భారం తగ్గి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని అన్నారు.విద్యుత్ అంతరాయాలు సంభవించినప్పుడు పట్టణంలో నిరంతర సరఫరా అందించేందుకు రింగ్ మెయిన్స్ వ్యవస్థను పరిష్క పరుస్తూ, 11కేవి ఫీడర్లకు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా విద్యుత్ వినియోగ దారులకు అంతరాలు లేని విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. 1273 డి.టి.ఆర్ నిర్వహణ చేపట్టామని తెలిపారు.గత వేసవిలో ఎదుర్కొన్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకొని వచ్చే వేసవిలో వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు తెలంగాణ నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లోని ప్రతి ఉద్యోగి కంకణ బద్ధులై పనిచేస్తున్నారని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల శ్రీ చైతన్య పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచ మానవళికి శాంతి మార్గాన్ని చూపిన ఏసుక్రీస్తు శత్రువుని ప్రేమించాలని ఏ పరిష్కారమైన శాంతితోనే పరిష్కారం కనబడుతుందని, అన్ని మతాలను గౌరవించాలనే ఉద్దేశంతో పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించామని తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు వివిధ క్రిస్మస్ పండుగ వేషాధారణలతో అలరించి, క్రిస్మస్ పాటలపై నృత్యాలు చేశారు. అనంతరం చిన్నపిల్లలతో ప్రిన్సిపాల్ సంజీవ్ కేక్ కట్ చేయించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వీరిని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్లు శ్రీవిద్య, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్, ప్రైమరీ ఇంచార్జి సౌజన్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జి పల్లవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల ఇంటికి వెలుగు...



పాలకుర్తి డిసెంబర్ 24(తెలంగాణ పత్రిక) మంగళవారం రోజు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి మండల సమాఖ్యలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆదేశాల మేరకు లింగ వివక్షత పై అవగాహన కల్పించడంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో పాల్గొని మాట్లాడుతూ...స్త్రీల హక్కులు, వరకట్నం, 10 నుంచి 19 సంవత్సరాల ఆడపిల్లలు చదువులో డ్రాప్ పై కౌన్సిలింగ్, స్త్రీల సమానత్వం పై ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, ఏపిఎం నరేందర్ సీసీలు వెంకట్,యాదగిరి అనురాధ శోభ వెంకటయ్యలు జిల్లా , మండల సమైక్య అధ్యక్షులు గిరగాని సుధా కార్యదర్శి ప్రమీల, కోశాధికారి మమత తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...

### - శాంతి సహనానికి ప్రతీక క్రిస్మస్ పండుగ
### - ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి.




సుల్తానబాద్,డిసెంబర్-24(తెలంగాణ పత్రిక): శాంతి సహనానికి ప్రతీకగా నిలిచే క్రిస్మస్ పండుగను ప్రపంచవ్యాప్తంగా క్రిస్టియన్ సోదరులు అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కుల మతాలకతీతంగా అన్ని సామాజిక వర్గాలకు చెందిన పండుగల యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలిపేందుకే పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. క్రిస్టియన్ సోదరుల ఆరాధ్య దైవమైన యేసు జననం ఆయన మరణం జీవిత చరిత్ర ఆదర్శంగా ఉంటుందని ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25న క్రిస్మస్ వేడుకలను ఎంతో వైభవంగా నిర్వహించుకుంటారని తెలిపారు. అందులో భాగంగానే ముందస్తు క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించగా యేసు జీవనాధారంగా నిర్వహించిన నాటిక ప్రదర్శన తో పాటు, మేరీ, శాంతా క్లాస్ వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ వచనాలయ పరిరక్షణ కమిటీ యొక్క నూతన కమిటీ...




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి డిసెంబర్: 24 తేదీ23-12-2024 నాడు బాస రాజేశ్వర్ అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది వారిని బాపూజీ వచనాలయ పరిరక్షణ కమిటీ యొక్క నూతన సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. అధ్యక్షులు: బాస రాజేశ్వర్, అడ్వకేట్. గౌరవ అధ్యక్షులు, ఎన్. శివ రాజులు గుప్త, కార్యనిర్వాహక అధ్యక్షులు, ఆల్గట్ రవీందర్ అడ్వకేట్, ఉపాధ్యక్షులు, డాక్టర్: రవీంద్రనాథ్ సూరి, డాక్టర్: ఎం రవీందర్, శ్రీమతి గుజ్జే రాజేశ్వరి, గుజరాతి రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి, కోయేడి నరసింహులు గౌడ్, సలహాదారులు, ఎండి రఫిక్ ఖాన్, కార్యదర్శులు, బాస ప్రకాష్, మధుసూదన్ వర్మ, కోశాధికారి, కొట్టూరు మారుతి గుప్తా, ఆర్గనైజింగ్ కార్యదర్శులు, కోహినూర్ రాజేందర్, సహాయ కార్యదర్శులు, జనగామ చంద్రశేఖర్ వర్మ, వై. గోవర్ధన్ ఎలక్షన్ కమిషన్ మెంబర్స్, బాపిడి పద్మ, జే. నాగమణి, అంబాల గజానంద్, నగేష్ దయావార్, ఎండి అలి మొద్దిన్. పాల్గొన్నారు అని అధ్యక్షులు భాస రాజేశ్వర్ అడ్వకేట్ తెలిపారు.

# పుల్లయ్య పార్థివదేహానికి పూలమాలల వేసి నివాళులర్పించిన సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 24 కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఏబీఎన్ సీనియర్ రిపోర్టర్ పిడమర్తి గాంధీ తండ్రి పుల్లయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పార్థివ దేహానికి సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు,గౌరవ అధ్యక్షులు పూర్ణ చందర్రావు, గంధం రాము,వాసు, పడిశాల నాగరాజు,తోళ్ల గురునాథం, షేక్ సుభానిలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ కుటుంబాన్ని పరామర్శించి అధైర్యపరవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు.


# సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో ఆరాధ్య నృత్య బృందం

### - శ్రీ నిధి నృత్యలయ అద్భుత ప్రదర్శన




మందమర్రి, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక):- సింగరేణి పాఠశాల ఆవరణలో నిర్వహించిన సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో సీసీసీ నస్పూర్ శ్రీనిధి నృత్యాలయనికి చెందిన సునార్కర్ ఆరాధ్య బృందం చేసిన క్లాసికల్ నృత్యం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏరియా జీఎం దేవేందర్, సేఫ్టీ జీఎం రవి కుమార్ ఆరాధ్య బృందాన్ని అభినందించి, ప్రోత్సాహక బహుమతి అందజేశారు. అనంతరం జీఎం దేవేందర్ మాట్లాడుతూ, కళాకారులను ప్రోత్సహించడంలో సింగరేణి సంస్థ ముందు ఉంటుందని, సింగరేణి ప్రాంతంలో కళాకారులకు కొదవ లేదని అన్నారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల దరఖాస్తు కోసం అహువనం...


TELANGANA STATE MODEL SCHOOL & JR COLLEGE
VILL & MDL: VEERNAPALLY, DIST: RAJANNA SIRCILLA-505305.
Dr. K.ASHOK
Principal (F.A.C)

వీర్నపల్లి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 24: రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కాలేజ్ ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదల అయిందని ప్రిన్సిపల్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. 2025- 26 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ఆన్లైన్ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనవరి 6వ తేదీ నుంచి ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ఆరవ తరగతిలో చేరే వారు కొత్తగా ప్రవేశాలు కల్పించడంతోపాటు ఏడు నుంచి పది తరగతుల్లోని ఖాళీ సీట్ల ప్రకారంగా ప్రవేశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల కోసం %ఫ్ట్రజూజూ:\/వశ్రీఖఅస్త్రుఖుఎం.ఎస్త్రస్త్ర . స్త్రశీజ% ఇం వెబ్ సైట్ లోకి వెళ్లి ప్రాసెస్ చేసుకోవాలని, జనవరి 6వ తేదీ నుంచి ఫిబ్రవరి 28 వరకు అప్లై చేసుకోవాలన్నారు.ప్రవేశాల కోసం ఓ. సి విద్యార్థులు రూ. 200 బీ. సి, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ ఈ డబ్ల్యు ఎస్ విద్యార్థులు రూ. 125 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. రాత పరీక్ష 13 ఏప్రిల్ 2025 జరుగుతుందని తెలిపారు.ఏప్రిల్ 3వ తేదీ నుంచి హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు.

## గర్భ కోశ వ్యాదుల నివారణకే ఉచిత పశు వైద్య శిబిరాలు



తెలంగాణ పత్రిక డిసెంబర్ 24రాయికోడ్ మండల పశువైద్యులు డా పాండ్యన్ పాడి పశువుల లో ఉన్న ధీర్గ కాలిక వ్యాధుల నివారణకొరకే ఉచిత పశు వైద్య శిభీరాలు నిర్వహించడం జరుగుతుందని రా యికోడ్ మండల పశువైద్యాదికారి డా పాండ్యన్ అన్నారు. జిల్లా పశు ఘణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారం తో సోమవారం నాడు మండలం పరిధిలోని పాంపాడు గ్రామం లో ఉచిత పశు వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా అయన పాల్గొని పశు వులకు గర్భస్త పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వాటికి తగిన మందులు అందజేశారు మరియు రైతులతో మాట్లాడుతూ పాడి పశువుల వచ్చే గర్భస్త సమస్యల వల్ల సకాలంలో ఎదకు రాకపోవడం చుడి కట్టక పోవడం తో రైతులకు ఆర్థికంగా నష్టం జరుగుతుందని ఈ లాంటి శిభీరాలలో వటికి చికత్సలు చేయించు కోవాలని అన్నారు..మరియు ప్రతీ దూడకు నట్టల నివారణ మందులు తాపాలని తెలిపారు. పాడి పశువుల పోషణ. వ్యాధి నివారణ టీకాల గురుంచి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో 14 పశువులకు గర్భస్థ పరీక్షలు. 3 పశువులకు గర్భదారణ టీకాలు 10 పశువులకు సాధారణ చికత్సలు 86 పశు వులకు వ్యాధి నివారణ టీకాలు 32 దూడలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి. గోపాల మిత్రలు బాబయ్య. గంప శివకుమార్. ఓస్ మైనొద్దీన్ గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు

## రూ. 250.00 లక్షల నిధులతో రోడ్డు నిర్మాణపనులు



తెలంగాణ పత్రిక దిశంబర్ 2(4ములుగు జిల్లా ప్రతినిధి )ఏటూరునాగారం మండలం లో పి డబ్ల్యు రోడ్డు నుండీ రామన్ గూడెం వయా పాప్కా పూర్ వరకు అంచన విలువ 250.00లక్ష ల నిధులతో రోడ్డు నిర్మాణపనులు , రాంనగర్ గ్రామంలో అంచనా విలువరూ? 100.00 లక్షల నిధుల తొ అంతర్గత సైడు డ్రెయిన్ నిర్మాణ పనులను, జడ్.పి. రోడ్డు నుండి రాంనగర్ (కోయగూడెం) వరకు అంచనా విలువ రూ.ఎ 50.00 లక్షలతో రోడ్డు ప్రత్యేక మరమ్మత్తుల పనులను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్ పి షభరిష్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో మట్టి పూడ్చి స్థలాలు ఏర్పాట్లు !...

- కనుమరుగవుతున్న దొంతుకుంట చెరువు ?
- గత బిఆర్ఎస్ పార్టీలోనే అన్ని ఆక్రమణాలు !
- గత సర్వే 33.20 ఎకరాల చెరువు మాయమనట్లేనా ?
- ఎన్ని కథనాలు రాసిన స్పందించని ఇరిగేషన్ శాఖ
- ఐ డోంట్ కేర్ మాకు రిజిస్ట్రేషన్ అయింది అంటూ ధీమా!
- చరిత్రలో కనుమరుగయ్యే దిశగా పేటలో చెరువులు.
- అయ్యా కలెక్టర్ గారు మీ స్పందన ఏమైనట్లు గ్రామస్తులు
- రోజురోజుకు ఆక్రమణకు గురవుతున్న దొంతుకుంట చెరువు







అశ్వారావుపేట డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక) కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు చెరువులు ఆక్రమాలకు గురి అవుతున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోని వందల కొద్ది ప్రభుత్వ భూములు, చెరువులను సైతం బడాబాబులు యదేచ్చగా అక్రమ మట్టి నీ నిలువలు చేసి చెరువులను సైతం పూడ్చి ఇళ్ల స్థలాలను ఏర్పాట్లు చేసి యదేచ్ఛగా బహుళ అంతస్తులు నిర్మాణాలను మరియు ఇంటి స్థలములను నమోనాలను చేసి యదేచ్ఛగా రిజిస్ట్రేషన్ లను కొనసాగిస్తున్న ఇటు రెవెన్యూ శాఖ గాని ఇరిగేషన్ శాఖ గాని స్పందించే పరిస్థితి కనుమరుగవుతుంది. నిజానికి గత 40 సంవత్సరాల కాలంలో అనేక చెరువులను ప్రభుత్వం గుర్తించి బంపర్ జోనులుగా నమోదు కార్యక్రమాన్ని చేసి హద్దులను ఏర్పాటు చేయడం జరిగింది. అటువంటి చెరువులను కొందరు కబ్జాలు చేసి బంపర్ జోన్ ప్రదేశాలలో భవంతులను నిర్మించటం సర్వసాధారణమైంది. గత 40 సంవత్సరాల నుండి నేటికీ భూముల విలువ అమాంతం పెరగటంతో కోట్ల రూపాయల విలువ కలిగి ఉండటంతో పట్టణంలోని కొందరు తప్పుడు ధృవీకరణ పత్రాలను సృష్టించి మాకు రిజిస్ట్రేషన్ ఉన్నాయి. ఐ డోంట్ కేర్ అంటూ అధికారులకు చాలెంజ్ లు విసురుతున్నారు. ఇట్టి సందర్భంలో ఆయా ప్రదేశాల్లో ఉంటున్న పలు శాఖలు అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ చరిత్రలో కనుమరుగవుతున్న చెరువులను కాపాడే పరిస్థితి లేదని తేటతెల్లమవుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని అనేక చర్యలు ఇప్పటికే కనుమరుగయ్యే దిశలో కనిపిస్తున్నాయి. ప్రధానంగా పట్టణానికి అనుకొని ఉన్న దొంతుకుంట చెరువును గత బిఆర్ఎస్ పాలనలో పలు కార్యకర్తలు బంపర్ జోన్ ప్రదేశంలో ఉన్న ప్రదేశాలను కబ్జాలు చేసి యదేచ్ఛగా బహుళ అంతస్తుల నిర్మాణాలను కొనసాగించారు. మరికొందరు చెరువు మధ్యలో మాకు రిజిస్ట్రేషన్ అయ్యాయని కొన్ని బ్యాంకుల వద్ద అధిక మొత్తంలో రుణాలను పొంది తిరిగి సొమ్మును కట్టని పరిస్థితిలో స్థలాలను స్వాధీనం పరుచుకునే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తేటతెల్లమవుతుంది. పట్టణ పరిధిలో ఉన్న దొంతుకుంట చెరువు విస్తరణ సుమారు 33 ఎకరాల 29 కుంటల భూమి 1930 సంవత్సరంలో పూర్తి విస్తరణ నమూనాను అప్పటి ప్రభుత్వం గుర్తించింది. కాలం గడిచే కొద్దీ కొందరు ప్రబుద్ధులు పట్టణంలోని అభివృద్ధి అయ్యే దిశగా భద్రాచలం రోడ్డు కలిగి ఉండటంతో కన్నేసిన కబ్జారాయుళ్లు కోట్ల రూపాయల భూమిని యదేచ్ఛగా పూడ్చి బహుళ అంతస్తులు నిర్మాణాలు కొనసాగించే సందర్భంలో పట్టణానికి చెందిన ఓ సర్పంచ్ సైతం కబ్జారాయులకు అన్ని అనుమతులను ఇచ్చిన సంఘటన లేకపోలేదు. నిజానికి ప్రభుత్వం భూములు కాపాడవలసిన ప్రజాప్రతినిధులే కబ్జా రాయుళ్లకు సహకరిస్తూ తమకు కొంత భాగం కావాలి అంటూ ఒప్పంద పత్రాలను రాసుకొని కబ్జాలు చేసి కోట్ల రూపాయలు గడిస్తున్నారు. నిజానికి ప్రభుత్వం భూమి నిరుపేద కుటుంబానికి చెందిన వారు కబ్జా చేస్తే పలు శాఖలైన రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్. వంటి శాఖలు తోపాటు ప్రజాప్రతినిధులు సైతం ప్రత్యక్షమై అమాయక ప్రజలపై అనేక అక్రమ కేసులు బనాయించి కోర్టులు చుట్టూ తిప్పిన సంఘటన లేకపోలేదు. కోట్ల రూపాయల విలువగల భూమి మరియు చరిత్రలో కనుమరుగయ్యే దొంతుకుంట చెరువు ను కాపాడవలసిన అధికారి యంత్రాంగం నిమ్మకనీరనట్లుగా వ్యవహరిస్తున్న తీరు అందర్నీ ఆశ్చర్యకరాన్ని గురిచేస్తుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అందరూ ప్రధాన కార్యకర్తలే ఇటువంటి వారు చెరువులను కబ్జా చేస్తే అప్పటి ఎమ్మెల్యేలు కానీ ఎంపీలు కానీ స్పందించిన దాఖలాలు లేవు. ఇటువంటి సంఘటనలు మండలంలోని ఉన్న చెరువులకు కబ్జాలకు గురికావడం తప్పలేదు. ఇక అంకమ్మ చెరువు( పెద్ద చెరువు) వంటి వాటికే కష్టాలు తప్పలేదని సాక్షాత్తు ప్రభుత్వ అధికారులే చెబుతున్న మాట. ఇప్పటికైనా ఇరికిషన్ శాఖ రెవెన్యూ శాఖ స్పందించి కబ్జాలకు గురవుతున్న పట్టణంలో ఉన్న దొంతుకుంట చెరువు పై దృష్టి సారించాలని తక్షణమే సర్వే నిర్వహించి 1930 సంవత్సరంలో పూర్తి విస్తరణ కలిగిన చెరువును మరల ప్రజలకు చూపించే విధంగా చర్యలు చేపట్టాలని దీనిపై ప్రజాప్రతినిధుల అధికారం లేకుండా ఉండేందుకు హైడ్రా వంటి పథకాన్ని సైతం తీసుకురావాలని దొంతుకుంట చెరువు ను గత 15 సంవత్సరాల క్రితం అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆహ్లాదమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నం చేయాలని అశ్వరావుపేట పట్టణం వాసులు కోరుకుంటున్నారు.

# పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు రైస్ మిల్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం...

- సమ్మె నోటీస్ ఇవ్వాలని ఏకగ్రీవంగా జనరల్ బాడీ సమావేశం తీర్మానం
- కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి
- టి ఎన్ యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక డిసెంబర్ 24సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని మార్కెట్ యార్డ్ నందు రైస్ మిల్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం (మంగళవారం రైస్ మిల్లులు పూర్తిగా బంద్ 24 గంటలు సెలవు సందర్భంగా) నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో టి ఎన్ యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి పాల్గొని మాట్లాడుతూ రైస్ మిల్ యాజమాన్యానికి డ్రైవర్ల కు మధ్య ప్రతి రెండు సంవత్సరాలకి ఒకసారి జరిగే అగ్రిమెంట్ అక్టోబర్31నాటికి పూర్తి అయినందున గతంలో రెండు సార్లు నోటీసులు ఇచ్చిన మిల్లర్స్ యాజమాన్యం స్పందించకపోవడం అన్యాయమని అన్నారు.రైస్ మిల్ డ్రైవర్ల వేతన అలవెన్స్ పెంచడంలో మిల్లర్స్ అసోసియేషన్ నిర్లక్ష్యం వహించటం తో కార్మికుల సమ్మె నోటీస్ ఇవ్వాలని ఏకగ్రీవంగా జనరల్ బాడీ సమావేశం తీర్మానం చేయడం జరిగిందన్నారు తక్షణమే కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మిల్లర్ల ని కోరినారు హుజూర్ నగర్ లో గత పాతిక సంవత్సరాల నుండి వామపక్ష ఉద్యమాలు ఎన్నోసార్లు అర్హులైన కార్మికులకి ఇండ్లు ఇవ్వాలని ఆందోళన చేసిన ఉద్యమంలో గత10 సంవత్సరాలు సుమారు రామస్వామి గుట్ట వద్ద ఇందిరమ్మ ఇళ్లని నిర్మించినారని అందులో అర్హులైన వారికి ఇండ్లు ఇవ్వాలని అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని పార్టీలకతీతంగా అర్హులైన వారికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా కార్మికులు కోరారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు టి ఎన్ టి యు సి గుండె పోయిన ఎంకన్న కంకణాల రామయ్య చొప్పెర కోటయ్య డిప్ల వెంకన్న శ్రీను బ్రహ్మం రాజు తదితరులు పాల్గొన్నారు

# వేసవిలో విద్యుత్కు అంతరాయం లేకుండా చూస్తాం...

- కామారెడ్డి సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24: రాబోవు వేసవి కాలానికి విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా అన్ని రకాల నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని కామారెడ్డి సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఇందులో భాగంగా గత వేసవి కాలం డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని, రాబోయే వేసవిలో పెరగబోయే డిమాండ్ అంచనా మేరకు ప్రణాళిక బద్ధంగా అంచనాలు సిద్ధం చేసి సమయానుగుణంగా తగిన మంజూరును తీసుకుని, కొత్తగా 03 నెంబర్ 5 ఎం వి ఏ, 01 నెంబర్. 3.15 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ల(పిటిఆర్) ఏర్పాటుకు మరియు 33/11 సబ్ స్టేషన్ లలోని 02 నెంబర్ల పవర్ ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. గడచిన సంవత్సర కాలంలో గరిష్ట డిమాండ్ ఉన్న సమయంలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మల(డి టి ఆర్)పై లోడ్ భారం ఎంత ఉందో టాంగ్ టెస్టర్ రీడింగ్ తీసుకొని అందుకు అనుగుణంగా కొత్తగా 70 %అశీ%'%ం% ట్రాన్స్ఫార్మర్లు అమర్చడం జరుగుతుందని , లోడ్ మేరకు 59 నెంబర్ల ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచుతున్నామన్నారు. మెరుగైన , నాణ్యమైన, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా అందించడానికి 33 కేవీ ఇంటర్ లింకింగ్ లైన్స్ వ్యవస్థను పటిష్టపరిస్తూ ప్రతి ఒక్క 33/11 కేవీ సబ్ స్టేషన్ కు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్ సరఫరా పునరుద్ధరించడానికి అవసరమైన పనులు పూర్తి చేస్తున్నామన్నారు. ఓవర్ లోడ్ ఉన్న 33 కెవి , 11 కెవి ఫీడర్లను గుర్తించి అందుకు అనుగుణంగా లోడ్ రిలీఫ్ చేయడానికి లోడ్ బదలాయింపు చేస్తున్నామని తద్వారా లోడ్ భారం తగ్గి నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని వివరించారు. మున్సిపాలిటీ టౌన్ లలో విద్యుత్ అంతరాయాలు సంభవించినప్పుడు అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా అందించడానికి రింగ్ మెయిన్స్ వ్యవస్థను పటిష్ట పరుస్తూ, 11కేవీ ఫీడర్లకు అత్యవసర పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ ఫీడర్ల ద్వారా విద్యుత్ వినియోగదారులకు అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామని వివరించారు. నిర్దిష్టమైన కార్యాచరణ ద్వారా 33 కేవీ మరియు 11కేవీ ఫీడర్లలోని లోపాలను ముందస్తుగా గుర్తిస్తూ తగిన నిర్వహణ కార్యక్రమాలు చేపడుతూ అంతరాయాలు లేని విద్యుత్ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇదే విధానాన్ని అనుసరిస్తూ ఎప్పటికప్పుడు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల(డి టి ఆర్)నిర్వహణ కార్యక్రమాలు చేపట్టి విద్యుత్ అంతరాయాలను గణనీయంగా తగ్గించామని తెలియజేశారు. పైన తెలిపిన విధంగా ట్రాన్స్ఫార్మల(డి టి ఆర్) 514 నెంబర్ల నిర్వహణను చేపట్టడం జరిగిందని వివరించారు . అలాగే డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మల సామర్థ్యాన్ని పెంచడం వలన చాల వరకు ఓవర్ లోడ్ వలన జరిగే విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గించగలిగామని అన్నారు. 33/11కేవీ సబ్ స్టేషన్లలో ఒకే విసిబి పై గల 2 లేదా అంతకంటే ఎక్కువ సంఖ్యలో గల 11 కేవీ ఫీడర్లను ప్రత్యేక కార్యాచరణ ద్వారా బయ్యి ఎక్సటెన్షన్/ ప్రత్యేకమైన సర్క్యూట్ బ్రేకర్ (వి సి బి) ద్వారా వేరుచేయడం వలన మరింత మెరుగైన విద్యుత్ సరఫరా వినియోగదారులకు అందుతుందని తెలిపారు. గడచిన కాలానికి జరిగిన అంతరాయాలు (బ్రేక్ డౌన్ల) లను సాంకేతికంగా విశ్లేషించి, వాటి ఆధారంగా బ్రేక్ డౌన్ రెక్టిఫికేషన్ టీం లను నియమిస్తున్నామని వివరించారు . అత్యవసర సర్వీసులో భాగమైన ఆసుపత్రి , మెడికల్ కాలేజీలు , పోలీస్ స్టేషన్లు లకు అత్యవసర పరిస్థితుల్లో, ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పైన వివరించిన విధంగా వివిధ నిర్దిష్టమైన కార్యాచరణ ద్వారా గత వేసవిలో ఎదుర్కున్న ఇబ్బందులను పరిగణాలకు తీసుకొని వచ్చే వేసవిలో వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన, విద్యుత్ సరఫరా అందించడానికి నిబద్ధతతో టీజీఎన్ పీడీసీఎల్ లోని ప్రతి ఒక్క ఉద్యోగి కంకణ బద్ధులై పని చేస్తున్నామని పేర్కొన్నారు .

## లచ్చయ్య కు ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, డిసెంబర్, 24) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగిపెల్లి లచ్చయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాగా ఈ రోజు బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు లో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి,బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కుస రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి,సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడగాని వెంకటేష్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండీ బాబు,గుడి శేఖర్ రెడ్డి,అనుముల హరికృష్ణ,మెరుపుల మహేష్, నిరటి ప్రదీప్, కళ్లెపెల్లి సతీష్, బాలాగోని వెంకటేష్,అద్దంకి రమేష్,రోమల అజయ్, మార్కెట్ కార్యదర్శి రమణ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్,కాంగ్రెస్ నాయకులు బోలుమల శంకర్,ఉయ్యాలా శ్రీనివాస్,కట్ట లచ్చయ్య, జంగం అంజయ్య, పిట్టల రమేష్, ఎండీ హుస్సేన్ ,ద్యావ మహిపాల్ రెడ్డి, కొలుపుల ప్రవీణ్, ఇరువాల మహేందర్, నక్క శ్రీకాంత్, బోయిని పర్శరాములు,లక్ష్మ రెడ్డి,దయ్యాలా రాజశేఖర్, అమ్మిగల్ల గోపాల్,కమల్ యాదవ్, మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.





## సాయిబాబా ఆలయ చైర్మన్ గా గంగోని బూరాజ్ ప్రమాణస్వీకారం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 24:–** నిర్మల్ జిల్లా కేంద్రంలోనిశ్రీగండి రామన్న దత్త సాయిబాబా ఆలయ నూతన పాల కమండలి సభ్యుల ప్రమాణస్వీకారం మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప కమిషనర్ వరంగల్ జోన్ శ్రీకాంత్ రావు ఉత్తర్వుల ప్రకారం దేవదాయ ధర్మదాయ శాఖఇన్స్పెక్టర్ రంగు రవి కిషన్ ఆధ్వర్యంలో ఆలయచైర్మన్ గా గంగోని బూరాజ్ ధర్మకర్తలు మనోజ్ కుమార్, కత్తి సురేష్, ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఆనంద్ రావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆలయ చైర్మన్‌గా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావుకి నూతన చైర్మన్ ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అ భివృద్ధికి కృషి చేస్తామని నూతన పాలకమండలి సభ్యులు పేర్కొన్నారు. ఇందులో ఆలయ ఈవో రమేష్, దేవరకోట ఆలయ చైర్మన్ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను, నిర్మల్ రూరల్ మండల అధ్యక్షులు కుంట వేణుగోపాల్ కొంతం గణేష్, మనోజ్ , ఆయన్నగారి పోశెట్టి, గుల్లే రాజన్న, ఆర్ చిరంజీవి, ఒడ్నం నరేందర్, గడ్డింటి ప్రశాంత్ , నిమ్మ గణేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఝాన్సీ రాణి



**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 24)**కమలాపూర్ మండల కేంద్రంలోని పద్మశాలి కులం నిరుపేద కుటుంబానికి చెందిన జడల రమేష్ఇటీవల అకాల మరణం చెందగా ప్రత్యేకంగా ఆ కుటుం బానికి అండగా తనవంతుగా సహృదయంతో ప్రముఖ వ్యాపారవేత్త స్వర్గం రవి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ చేతుల మీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణు దాసు వంశీధర్ రావు అన్కార్ అశోక్ కంభంపాటి ప్రసాద్ పెరుమాండ్ల పరుశరాములు మాజీ ఎంపీటీసీ మెండు రమేష్ శనిగరపు రమేష్ వైనాల సాంబయ్య చంద్రశేఖర్ మిట్టపల్లి సుభాష్ గూడుపు మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు

## హోటళ్లపై ఆహార భద్రత టాస్క్‌ఫోర్స్ దాడులు

### కాలం చెల్లిన ఆహార పదార్థాలు, బొద్దింకలు గుర్తింపు

సికింద్రాబాద్: ఆహార భద్రత టాస్క్ ఫోర్స్ అధికారులు సికింద్రా బాద్ పరిధిలోని మూడు హోటళ్లపై దాడులు నిర్వహించారు. గోల్డెన్ డ్రాగన్, సర్వి రెస్టారెంట్, చిల్లీస్ రెస్టారెంట్ల పై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలను విక్రయించడంతో పాటు వంటశాలలో అపరిశుభ్రమైన వాతావర ణం ఉన్నట్లు అధికా రులు గుర్తించారు. చిల్లీస్ రెస్టారెంట్ లో వంటశాలలో బొద్దింకలు తిరుగుతున్నట్లు ఆహార పదార్థాలు, వ్యర్థాలు నేలపై అంటుకుని జారుతున్నట్లు తెలిపారు. వంట గదిలో కాలువలతో పాటు ఆహార వ్యర్థాలతో మూసుకుపోయినట్లు పేర్కొన్నారు. రిఫ్రిజిరేటర్లు అపరిశుభ్రంగా ఉండడంతో పాటు అందులో మాంసాన్ని నిల్వ ఉంచుతున్నట్లు గుర్తించారు. వంటశా లలో పనిచేసే కార్మికులు ఎలాంటి శుభ్రత పాటించడం లేదని అన్నారు.సర్వీ బేకరీలో లేబుల్ లేకుండా బిస్కెట్ల విక్రయాలు జరుగుతున్నట్లు, కేక్లా తయారీకి ఉపయోగించే కంటైనర్లు పూర్తిగా తుప్పుపట్టిన స్థితిలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మూడు రెస్టారెంట్లపై కేసు నమోదు చేసినట్లు ఆహార భద్రత టాస్క్ ఫోర్స్ అధికారుల లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు.

## రసాభాసగా ఆసుపత్రి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం

పిఠాపురం: పిఠాపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం రసాభాసయింది.ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ అయిన పిఠాపురం ఎమ్మెల్యే, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఫోటోను ఆసుపత్రి అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో జనసైనికులు తీవ్ర అభ్యంతరం తెలపడంతో రసాభాసకు దారితీసింది.పవన్ కళ్యాణ్ ఫొటో ఉన్న ఫ్లెక్సీ తెచ్చిపెట్టే వరకూ కార్యక్రమం మొదలుపెట్టడానికి వీల్లేదంటూ జనసైనికులు భీష్మించి కూర్చోవడంతో అప్పటికప్పుడు ఫ్లెక్సీ తెచ్చిపెట్టారు.

# వార్షిక రుణ లక్ష్యాల సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక): జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి. ఎం. డెబోజిత్ బౌరా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి. ఎం. సురేష్, నాబార్ట్ డి.డి. ఎం. అబ్బుల్ రవూఫ్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. మురళీమోహన్‌రావు, టి. జి. బి. ఆదిలాబాద్ రీజనల్ మేనేజర్ ప్రభుదాస్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్–2024 వరకు పంట రుణం క్రింద 1097 కోట్ల రూపాయలు, వ్యవసాయ రంగానికి 1604 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమలకు 3885 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణ రుణాల లక్ష్యం 184. 67 కోట్ల రూపాయలు, విద్యా రుణాలు 14.06 కోట్ల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 2054 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 12 వేల 249 మందికి 103.65 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, 8 వేల 865 స్వయం సహాయక సంఘాలకు గాను 880 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక రుణాలు 23877 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. పథకం క్రింద 385 యూనిట్లకు రుణ సదుపాయం కల్పించడం జరిగిందని, ప్రధానమంత్రి స్వనిధి పథకం క్రింద మొదటి విడతలో 16 వేల 987 యూనిట్లు, 2వ విడతలో 9 వేల 566 యూనిట్లు, 8వ విడతలో 1 వేయి 686 యూనిట్లకు రుణాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 75 ప్రాజెక్టుల లక్ష్యంకు గాను 82 ప్రాజెక్టులకు రాయితీ రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జన్‌ధన్ పథకం క్రింద 3 లక్షల 34 వేల 52 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 9 వేల 248 మందికి, ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో లక్షల 82 వేల 464 మందికి, అటల్



పెన్షన్ యోజన పథకం క్రింద 42 వేల 805 మందికి లబ్ది చేకూరిందని తెలిపారు. మంచిర్యాల జిల్లాకు చెందిన 101 మందికి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. రైతులు, వ్యాపారస్తులు, ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్లతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పథకాల కోసం అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబంధించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సంక్షేమ పథకాలను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు ముందుంటుంది

**- ఓడితల ప్రణవ్**

**- నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తా**

**- ఐదు గ్రామాల నుండి ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు**





**కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 24)**కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను, ఫలాలను ఇంటింటికి చేర వేసేందుకు కృషి చేస్తానని,హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ తెలిపారు. హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి ప్రణవ్ హాజరు కాగా గ్రామస్తులు గణ స్వాగతం పలికారు. అనంతరం ఓడితల ప్రణవ్ సమక్షంలో కమలాపూర్ మండల పరధిలోని మాదన్నపేట, గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల, నేరెళ్ల గ్రామాల నుండి బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నుండి సుమారు 300మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతూ, ప్రజా సంక్షేమ కోసం పాటుపడుతుందన్నారు. ఏడాది కాలంలోనే ఎంతో అభివృద్ధి జరిగిందని, చేసేదే చెప్తామని, ఎన్నికల్లో ఇచ్చిన మిగతా సంక్షేమ పథకాలను కూడా అతి త్వరలోనే అందజేస్తామని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌవుటం ఝాన్సీ రాణి రవీందర్, డైరెక్టర్లు సముద్రాల కృష్ణ,నాయకులు చరణ్ పటేల్, డా,,మౌటంకుమారస్వామి ,తాటిపాముల రాములు, కెత్త రవి, విజేందర్, కంభంపాటి ప్రసాద్, బొల్లం రాజిరెడ్డి, వంశీ, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ జారీలో తీవ్ర అలసత్వం, ప్రజా పాలన అంటే ఇదేనా : షేక్ జానీ



**తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధితెలంగాణ పత్రిక** డిసెంబర్24మీడియా అకాడమీ, ప్రభుత్వ వైఫల్యాలపై పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆల్ ఇండియా అసోసియేషన్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు షేక్ జానీ మండిపాటుకొత్త కార్డుల జారీకి ఇంకెన్నాళ్లు కావాలి ?అనారోగ్యానికి, ప్రమాదాలకు గురైన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం ఇచ్చే ఉద్దేశం ఉందా లేదా ? జర్నలిస్టులకు శాశ్వత అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి నిత్యం ప్రజల సమస్యల కోసం పోరాడే ప్రతి జర్నలిస్టుకు గౌరవంతో కూడిన వేతనం అందించాలిగత ప్రభుత్వంలో జర్నలిస్టులను నిర్లక్ష్యం చేశారనే ఉద్దేశంతో ప్రభుత్వాన్ని మార్చాంకాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనూ జర్నలిస్టులకు ఆరోగ్య, భద్రత ఉద్యోగ భద్రత లేహైదరాబాద్, బ్యూరో : తెలంగాణ ప్రభుత్వం జారీ చేసే అక్రెడిటేషన్ కార్డులు ఇంకా ఎంత కాలం పొడిగిస్తారని పవర్ ఆఫ్ యూట్యూబ్ న్యూస్ చానల్స్ ఆల్ ఇండియా అసోసియేషన్ మండిపడింది. ఇప్పటికే అనేక దఫాలుగా 3 నెలల చొప్పున పొడిగించుకుంటూ ప్రక్రియలో ఇప్పటికే చాల మరోసారి పాత కార్డులను పొడిగించడం అంటే నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు హ్యాండ్ ఇవ్వడంజర్నలిస్టుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన నిధి పూర్తిగా పక్కదారి పట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ రావాలి మార్పు కావాలి అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్, జర్నలిస్టుల బతుకుల్లో ఎలాంటి మార్పు తేలేకపోయిందని మండిపడ్డారు. అనారోగ్యంతో ఆసుపత్రిల పాలైన జర్నలిస్టులకు కనీసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆసుపత్రి ఖర్చులను పూర్తిగా తిరిగి అందించాలని ఒక మంత్రి కానీ, ప్రెస్ అకాడమీ చైర్మన్ కానీ, కమీషనర్ కానీ ఇప్పటివరకు ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉ ందన్నారు. రేవంత్ ప్రభుత్వం కూడా జర్నలిస్టులను పూర్తి నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారని, ఇది ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు.గడిచిన సంవత్సర కాలంలో కేవలం విధివిధానాలను ఖరారు చేయడానికి కూడా చేతకాకపోతే అధికార యంత్రాంగం ఏం పని చేస్తోందో ప్రజలకు, పాత్రికేయులకు అర్థం అవుతుందన్నారు.

## ఎమ్మెల్యే కు పోడు భూముల రైతుల సమస్యలపై వివరణ



**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24:**జిల్లాలోని రాజంపేట మండలంలో వివిధ గ్రామాలలో రైతుల యొక్క పోడు సమస్యలపై ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు రాజంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి మంగళవారం వివరించారు. మండలంలో భూమి యొక్క సమస్యలు ముఖ్యమంత్రి, అటవీ అధికారులకు, రెవిన్యూ అధికారులకు వివరించి రైతులకు న్యాయం చేయాలనీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రైతులకు న్యాయం చేయాలనీ ఎల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో వివరించారు. రాజంపేట మండలంలో భూముల యొక్క సమస్యలు ఎక్కువ ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి రాజంపేట మండల సమస్యలు పరిష్కరిస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ హామీ ఇచ్చారు.

## పట్టణ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ డిసెంబరు 24:**ప్రేమ కరుణ ద్వారా మానవాళిలో ఆనందాన్ని నింపిన ఏసు క్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రాయమని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తెలిపారు.మున్సిపల్ పరిధిలోని క్రైస్తవ సోదరులకు మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మంగళవారం ఒక ప్రకటనలో క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఏసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## మహమ్మద్ రఫీ శతజయంతి ఉత్సవాలు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 24:–** నిర్మల్ కళా సాహితి పాటే మా ప్రాణం మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ నిర్మల్ వారి ఆధ్వర్యంలో మహమ్మద్ రఫీ గారి శతజయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. గాన గాంధర్వుడిగా ప్రపంచ స్థాయిలో ఎన్నో రికార్డులను జాతికి అందించిన గొప్ప గాయకుని ఈ విధంగా స్మరించుకుంటూ వారు పాడిన పాటలను పాడుతూ గానభిషేకం చేయడం జరిగింది. తెలుగు, హిందీ, మరాఠీ, భారత దేశంలో ప్రముఖంగా ఉండే అన్ని భాషల్లో ఎన్నో వేల పాటలు పాడి ప్రజల మనసులను రంజింపజేశారు. ఈ సందర్భంగా గాయకులు వారి గురించి వారు పాడిన పాటలను పాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ నిర్మల్ ప్రెసిడెంట్ గౌచంద్రమోహన్ రెడ్డి, లైన్స్ క్లబ్ వారియర్స్ ప్రెసిడెంట్ విజయభాస్కర్, నిర్మల్ కళా సాహితీ అధ్యక్షులు నవీన్ నురానీ, తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు నేరెళ్ల హనుమంతు, పాటే మా ప్రాణం సంగీత అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు చెనిగారపు నాగరాజు, లైన్స్ సభ్యులు లక్ష్మీనారాయణ గౌడ్, రాజ్ కుమార్ వర్మ వేణు వర్మ తదితరులు పాల్గొన్నారు.

## చలి మంటలు కాచుకుంటుండగా ప్రమాదవశాత్తు మహిళా మృతి



**మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం డిసెంబర్24 తెలంగాణ పత్రిక**చలిమంట కాచుకుంటుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని ఒక మహిళ మృతి చెందిన ఘటన వెల్దుర్తి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని హస్తాల్ పూర్ గ్రామానికి చెందిన మామిళ్ళ బుచ్చమ్మ (55) అనే మహిళ ఈనెల 19న రాత్రి చలిమంట కాచుకుంటుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకొని తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నేడు మృతి చెందింది. బంధువులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## మంత్రి దామోదర రాజనర్సింహను కలిసిన . మల్చలం లింగమయ్య



రాజేంద్రనగర్ ప్రతినిధి, డిసెంబర్ 24, తెలంగాణ పత్రిక..తెలంగాణ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నరసింహ ను శంషాబాద్ మండలం చౌదర్ గూడా గ్రామ సీనియర్ నాయకుడు మల్చలం లింగమయ్య కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా మంత్రిని మంగళవారంనాడు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ ప్రభుత్వ పథకాలు ప్రజలలో ఏ విధంగా అమలు అవుతున్నాయి అని మాటా మంతిగ మాట్లాడుకున్నారు. స్థానిక పౌరులు కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంత్రి సూచించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా మల్చలం లింగమయ్య మాట్లాడుతూ స్థానిక సమరంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయబోతున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తామనిసంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందేలా చూస్తామని తెలిపారు.

## జయముఖి ఫార్మసీ కళాశాలలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



నర్సంపేట డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండలంలోని జయముఖి ఫార్మసీ కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులు ఉత్సహంగా క్రిస్టమస్ వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఏసుక్రీస్తు జననం గురించి విద్యార్థిని విద్యార్థులు నాటక ప్రదర్శన ద్వారా సభికులకి తెలియ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రార్థనలు చేశారు... ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. వాసుదేవమూర్తి మాట్లాడుతూ క్రీస్తు భోధనలు సర్వమానవాలికి శ్రేయస్కరం అని తెలిపారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లూరి రాము కుటుంబానికి అండగా నిలిచిన దామాల రవి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా డిసెంబర్ 24) పట్టణ పరిధిలోని 59 డివిజన్ దానవాయిగూడెం కాలనీ చెందిన .మల్లూరి రాము. కొడుకు సన్ రైజర్స్ హాస్పిటల్ లో ఉన్న విషయం తెలుసుకున్న. పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి అభిమాని మరియు బెల్లం వేణు అనుచరుడు 59వ డివిజన్ బి.ఆర్.యస్ పార్టీ. మాజీ అధ్యక్షులు దామాల రవి వారి కుటుంబాన్ని పరామ్శించి.లి ఆర్థిక సహాయం 5.000/- రూపాయలు ఇవ్వడం జరిగింది దామాల రవి.వారి , కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎల్లవేళలా మీ కుటుంబానికి బి.ఆర్.యస్ పార్టీ మరియు నేను అండగా ఉంటానని, ఏ ఆపద వచ్చిన ఆదుకుంటామని వారికి ధైర్యాన్ని,ఆత్మస్థైర్యాన్ని అందించారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువు పొడిగింపు..



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి డిసెంబర్: 24 వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును ప్రభుత్వం పొడిగించిందని నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మంగళవారం తెలిపారు. ఈనెల డిసెంబర్ 31 నాటితో గడువు ముగియడంతో అక్రిడిటేషన్ కార్డుల గడువును మరో 3 నెలల పాటు2025 మార్చి 31 వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ లేక జారీ చేసినట్లు కలెక్టర్ చెప్పారు ఈ మేరకు అక్రిడిటేషన్ జర్నలిస్టుల బస్సు పాస్ గడువును పొడిగించారన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన రియల్ ఎస్టేట్ జిల్లా అధ్యక్షులు వీరాస్వామి గౌడ్



సూర్యాపేట డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా క్రైస్తవ సోదరులు అందరూ సంతోషంతో క్రిస్మస్ పండుగ నిర్వహించుకోవాలని తెలంగాణ రాష్ట్ర జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ ఆకాంక్షించారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. క్రీస్తు పుట్టిన రోజున క్రైస్తవ సోదరులు అత్యంత ఘనంగా క్రిస్మస్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఏసుక్రీస్తు కు ప్రార్థనలు చేయాలని క్రైస్తవులను కోరారు. శాంతి, సామ్రాస్యాలకు ప్రతీకగా జరుపుకునే క్రీస్తు జననం పండుగ క్రిస్మస్ అని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు.

## నల్లబెల్లి లో 108 సేవలు

నర్సంపేట డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నల్లబెల్లి మండల కేంద్రానికి 108 అంబులెన్స్ సౌకర్యం లేకపోవడం వలన మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అత్యవసర సేవల కోసం అంబులెన్స్ లేకపోవడం వలన ఇబ్బంది పడుతున్నారని గతంలో పనిచేసిన వరంగల్ జిల్లా కలెక్టర్ గోపి ఐఏఎస్ మరియు అప్పటి జిల్లా వైద్యశాఖ అధికారి , వెంకటరమణ కి మరియు గత 1 నెల క్రితం సెక్రటేరియట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి వినతి పత్రం అందజేయగా... నేడు నల్లబెల్లి మండలానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి, జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం...

# పీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ





జగిత్యాల పట్టణం, డిసెంబర్ 24, (తెలంగాణ పత్రిక): జగిత్యాల జిల్లా కేంద్రంలోని పీసీసీ అధ్యక్షుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి తహసీల్దార్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బైక్ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయానికి బయలుదేరి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ నర్సింగరావు కృష్ణారావు మరియు మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ పిసిసి సభ్యులు నాయకులు పాల్గొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వాలు రాజకీయ పార్టీలు ఏవైనా కేంద్ర ప్రభుత్వం కానీ రాష్ట్ర ప్రభుత్వం కానీ భారత రాజ్యాంగం పరిధిలో రూపొందపడి భారత రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వాలు వారి వారి కర్తవ్యాలు నిర్వహింప చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకోవడం జరిగింది అంటే ఆర్టికల్ 3 , 4 అనుగుణంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ముందుచూపుతో రాజ్యాంగం పొందుపరచడంతో తెలంగాణ రాష్ట్ర కళ సహకారం జరిగిందన్నారు. అటువంటి భారత రాజ్యాంగాన్ని గౌరవించుకునే విధంగా రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగానే చట్ట సభకు ఎంపికైనటువంటి ప్రజా ప్రతినిధులు పార్లమెంటు సభ్యులు కానీ శాసనసభ సభ్యులు కానీ శాసన మండలి సభ్యులు కానీ భారత రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగానే వారి యొక్క బాధ్యత వారి కర్తవ్యాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగ నిబంధనలు ఉల్లంఘించే ఎవరైనా భారత శిక్షస్మృతికి అనుగుణంగా శిక్ష అర్హులు అని చెప్పక తప్పదన్నారు. యూనియన్ హోం మంత్రి అమిత్ షా ఒకప్పటి గుజరాత్ తడిపార్ తడిపార్ అని ఎందుకు అంటే ఆయన నేర పరువృతి ఆయన ఆలోచన విధానం తెలియజేయడం జరుగుతుందన్నారు. అటువంటివారు కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కాపడడం మోడీ అటువంటి నేర మోడీ పరువృతి కలిగిన వారిని కేంద్ర హోం మంత్రిగా బాధ్యతలు అప్పజెప్పడం పర్యవ స్థానం మనం గమనిస్తున్నామని అన్నారు. పార్లమెంట్ లో ప్రతిపక్ష నాయకులు అఖిల



భారత కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ ఇండియా కూటమితో పాటుగా ప్రజాస్వామ్యంపై విశ్వాసం కలిగిన రాజకీయ పార్టీలను అన్నింటిని ఒక ఐక్యంగా నిలపడంతో రాజ్యాంగాన్ని గొప్పగా అమలు చేయబడే విధంగా పార్లమెంటుపై ఒత్తిడి చేయడం జరిగిందో ఆర్థిక నేరస్తులు అంబానీ ఆదాని లాంటి వారికి భారత ప్రభుత్వం కొమ్ముకాసే విధంగా ప్రయత్నం చేస్తుందో అటువంటి ఆర్థిక నేరస్తులను శిక్షించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే భాగంగా నిరసన వ్యక్తం చేస్తుంటే హోంశాఖ మంత్రి అమిత్ షా భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ని చులకన చేసే విధంగా ఒక అవహేళనగా అంబేద్కర్ దేవుడా అనడం జరిగినది అన్నారు. ఇవ్వాళ్ల కనబడుతున్న దేవుడు బాబాసాహెబ్ అంబేద్కర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించినటువంటి రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగనే కేంద్రంలో మోడీ ప్రధానమంత్రి కాగలిగారనీ కేంద్రంలో మోడీ ప్రధానమంత్రి అయ్యారు అంటే భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చరవ రాష్ట్రాలు ఏర్పాటు కానీ ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం జరిగింది అంటే బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు అందించినటువంటి రాజ్యాంగం చరవే అన్నారు. మహనీయులు బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ ని చులకన చేసి మాట్లాడడం సరైనది కాదన్నారు. ఈ అంశం కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది కాదు యావత్ భారతదేశానికి సంబంధించిన అంశం అన్నారు.

# నారాయణపూర్ రిజర్వాయర్ ను పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**- రైతులెవ్వరు ఆందోళన చెందవద్దు**

**- చివరి మడి వరకు సాగునీరు అందిస్తాము**

గంగాధర డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక) : గంగాధర మండలంలోని నారాయణపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దు అని నారాయణపూర్ రిజర్వాయర్ ను పూర్తిస్థాయిలో నింపి ఏసంగి పంటలకు సాగునీరు అందజేస్తాం అని తెలిపారు. ప్రతి రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటాము రైతులు ప్రతిపక్షాల మాటలను విని ఆందోళన చెందవద్దు అని తెలియజేశారు. చొప్పదండి నియోజకవర్గం లోని చివరి మడి వరకు సాగునీరు అందజేయడానికి కృషి చేస్తున్నాము అని రైతు కళ్లలో ఆనందం చూడడమే లక్ష్యంగా పని చేస్తున్నాం నియోజక వర్గానికి వరప్రదాయనిగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ నిలుస్తుంది. ఈ రిజర్వాయర్ జలకళను సంతరించుకుంటూనే పంటలకు సాగునీరు అందుతుంది అని చెప్పారు నారాయణపూర్ రిజర్వాయర్ ను నింపి యేసంగి గంటలకు సాగునీరు అందజేస్తామని ప్రకటించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు నియోజకవర్గ ప్రజలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల



తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఇరిగేషన్ %జుజు% శ్రీనివాస్ గుప్తా, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,రామిడి రాజిరెడ్డి ,రోమాల రమేష్,పద్మాల రాజన్న , దోర్నాల శ్రీనివాసరెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చందు, బొడ్డు మహేష్, కరుణాకర్ ,మధు,పడితపల్లి కిషన్,ముద్దం నగేష్,వేముల అంజి, ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక): ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూప్రజలు ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి



మొత్తం 75 దరఖాస్తులను తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యా, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనపై కాంగ్రెస్ దృష్టి సారించాలి బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు ఎన్సీ సంతోష్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 24, (తెలంగాణ పత్రిక):మొన్న సమంత, నిన్న నాగార్జున, ఆ తరువాత మోహన్ బాబు ఇప్పుడు సినీ నటుడు అల్లు అర్జున్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం సినీ ఇండస్ట్రీని పర్సనల్ గా టార్గెట్ చేస్తూ రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారని బిఆర్ఎస్ యువ నాయకుడు ఎన్సి సంతోష్ అన్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో మంగళవారం బిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకుడు ఎన్సి సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 50 మంది గురుకుల పాఠశాల విద్యార్థులు చనిపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం దానిమీద మాట్లాడలేదని, దాదాపు 500 మంది రైతులు, దాదాపు 80 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రేవంత్ రెడ్డి మాట్లాడడానికి సమయం లేదని, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో చిత్తశుద్ధి లేకుండా ప్రజల దృష్టి మరల్చడానికి దేవాలయంలా భావించే అసెంబ్లీలో కోర్ట్ పరిధిలో ఉన్న అల్లు అర్జున్ అంశాన్ని ఇరవై నిముషాల పాటు అసెంబ్లీలో చర్చించడం డైవర్షన్ పాలిటిక్స్ నే సూచిస్తుందని, దయచేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పరిపాలన మీద దృష్టి సారించాలని ప్రభుత్వానికి విన్నవించారు.

# జీవోదయ సోషల్ సెంటర్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 24, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ మండలంలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో 48 మంది దివ్యాంగులకు మంగళవారం జీవోదయ సోషల్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ లుక్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా సేవా సంస్థ ద్వారా అంగవైకల్యంతో పుట్టిన చిన్న పిల్లలకు మా సంస్థ ద్వారా ఫ్రీగా ఆపరేషన్స్ చేయిస్తామని ఇప్పటివరకు పదిమందికి పైగా ఆపరేషన్స్ చేయించామని తెలిపారు. ఇప్పుడు వారు నార్మల్గా ఉన్నారని తెలిపారు. ఎవరైనా అంగవైకల్యంతో పుట్టినచో మా సంస్థకు తెలియపరిస్తే మా సంస్థ నుండి ఫ్రీగా ఆపరేషన్ చేయిస్తామని తెలిపారు. మా సంస్థ ద్వారా వికలాంగులకు కృత్రిమ కాళ్లు, చేతులు పెట్టిస్తాం అలాగే వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, బ్యాటరీ సైకిల్స్ దివ్యాంగులకు అందిస్తున్నామని తెలిపారు.



దివ్యాంగులను కించపరచకుండా మన తోటి అన్నదమ్ముల వల్లే సమానంగా చూడాలని దివ్యాంగులకు ప్రతి ఒక్కరు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోద, బాబు, దుర్గయ్య, స్వామి, నర్సింలు, వెంకటేశం, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24: తెలంగాణ పత్రిక: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఇలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ముఖ్యమంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12:40 గంటలవరకు మెదక్ పర్యటన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీఓ రమాదేవి, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోధన్ బస్టాండ్ లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించిన ఆర్టీసీ డి.ఎం...



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 ఇట్టి కార్యక్రమాన్ని బోధన్ బస్టాండ్ నందు కూడా ఘనంగా జరుపుకోవటం జరిగింది. డీఎం బోధన్, శ్రీనివాస్, ఏ ఈ, శ్రావణ్ , ఎస్సిఐ, లక్ష్మణ్ ఇతర సూపర్వైజర్ లు, సిబ్బంది ప్రయాణీకుల సమక్షం లో బ్రదర్ అనంతయ్య, మరియు ఫాదర్ త్రిమూర్తి ప్రార్థనలతో సంబరంగా జరుపుకోవటం జరిగింది. డి.ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, అన్ని మతాలసారం ఒకటేనని అదే సర్వ మానవ సౌభ్రాతృత్వం అని అన్నారు. అలాగే హాజరైనా అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేసారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

తెలంగాణ పత్రిక ఉమ్మడి జిల్లా బ్యూరో డిసెంబర్ 24ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఇలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు. ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.ముఖ్యమంత్రి ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12:40 గంటలవరకు మెదక్ పర్యటన ఉందన్నారు. అదనపు కలెక్టర్ నగేష్, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.





## యేసు బోధనలతో ప్రశాంత జీవనం..ఎమ్మెల్యే మురళి నాయక్.

( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి, డిసెంబర్ 24:యే సు బోధనలను పాటిస్తే ప్రశాంత జీవనం గడపవచ్చని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ ఉద్బోధించారు. మండల కేంద్రంలోని పరమగురు క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు,ప్రేమ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తనకు శక్తిని ఇచ్చేలా ప్రభువుకు ప్రార్థనలు చేయాలని కోరారు.కార్యక్రమంలో తహసిల్దార్ ఆకుల రవి,ఎస్సై మురళీధర్,ఎఒ మహేందర్, ఏఎంసి, పిఎసిఎస్ డైరెక్టర్లు కొట్టం రాము, మహేందర్, సీనియర్ పాస్టర్ మోహన్ రెడ్డి, వీరాచారి,వామనాచారి,ఉపేందర్,బాలు,కాంగ్రెస్ నాయకులు బైరు అశోక్ గౌడ్,బాబురావు,సతీష్, కట్టయ్య,కిష్టయ్య,వల్లంల మురళి,బైరు శ్రీనివాస్, టి సతీష్,కొయ్యడి యాకాంతం,బైరు రాజు,గట్టి గొర్ల వెంకన్న, బండి వెంకన్న, ఐలయ్య,మాలి జంతయ్య,ప్రభాకర్,ప్రశాంత్ పాల్గొన్నారు.

## సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో ఆరాధ్య నృత్య బృందం

### శ్రీ నిధి నృత్యలయ అద్భుత ప్రదర్శన



మందమర్రి, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక):-సింగరేణి పాఠశాల ఆవరణలో నిర్వహించిన సింగరేణి ఆవిర్భావ వేడుకల్లో సీసీసీ నస్పూర్ శ్రీనిధి నృత్యాలయనికి చెందిన సునార్కర్ ఆరాధ్య బృందం చేసిన క్లాసికల్ నృత్యం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఏరియా జీఎం దేవేందర్, సేఫ్టీ జీఎం రవి కుమార్ ఆరాధ్య బృందాన్ని అభినందించి, ప్రోత్సాహక బహుమతి అందజేశారు. అనంతరం జీఎం దేవేందర్ మాట్లాడుతూ, కళాకారులను ప్రోత్సహించడంలో సింగరేణి సంస్థ ముందు ఉంటుందని, సింగరేణి ప్రాంతంలో కళాకారులకు కొదవ లేదని అన్నారు.

## మైలార్ దేవ్ పల్లి లో డెడ్ బాడీ కలకలం

రాజేంద్రనగర్ ప్రతినిధి,డిసెంబర్ 24,తెలంగాణ పత్రిక..గోనే సంచిలో డెడ్ బాడీ గుర్తించిన జిహెచ్ఎంసి కార్మికులు వెంటనే పోలీసులకు సమాచారాన్ని అందించారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సమాచారాన్ని అందుకున్న మైలార్దేవ్పల్లి పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు.ఎక్కడో చంపి సంచిలో మూట కట్టి దుర్గానగర్ వద్ద దుండగులు పడేసినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. హత్యకు గురైన వ్యక్తి ఎవరు? అనే సమాచారాన్ని కాప్స్ సేకరిస్తున్నట్లు తెలియజేశారు.

## జవహర్ నవోదయ పాఠశాలను తుంగతుర్తిలో ఏర్పాటు చేయాలని ప్రజల విజ్ఞప్తి



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి తెలంగాణ పత్రిక డిసెంబర్ 24 తుంగ తుర్తి మండల కేంద్రంలో మంగళ వారం రోజున బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా విలేకరుల సమక్షంలో వారు మాట్లా డుతూ ఎలాంటి అభివృద్ధికి నోచుకోని మారుమూల ప్రాంతమైన తుంగతుర్తిలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన జవహర్ నవోదయ పాఠశాలను తుంగతుర్తికి మంజూర్ చేసి ఇక్కడి ప్రాంత ప్రజల నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించ గలరని కోరారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

### సిద్దిపేట కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరసన దీక్షలో పాల్గొన్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరిక్రిష్ణ

సిద్ధిపేట: సమగ్రశిక్ష ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవని వారి డిమా ండ్లకు ప్రభుత్వం వెంటనే చట్టబద్ధత కల్పించాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సిద్దిపేట కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరవదిక సమ్మె శిబిరాన్ని సంద ర్శించారు. వారికి సంఘీబావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడా తూ విద్యాశాఖ లో భాగంగా పని చేస్తూ, గత 11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు చట్టబద్ధంగా నియమించబడ్డారని వారిని రెగ్యులరైజ్ చేయాలన్నారు.

## శిశుగృహ నుండి శిశువు దత్తత



**కరీంనగర్:**మహిళాభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశుగృహలో పెరుగుతున్న నాలుగు నెలల మగ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా వరంగల్ కు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు.

కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు.

# సమయానికి రాని బస్సులు, సమయపాలన పాటించని ఆర్టీసీ అధికారులు

# భైంసా డిపో కి సంబంధించిన బస్సులు చాలా గ్రామాలకి అందించని సేవలు

### ఇదేంటని అడిగితే వచ్చే ఆ ఒక్కసారి కూడా ఆపేస్తారు

### సరైన సమయపాలన పాటించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికుల గగ్గోలు



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాసర వద్ద సమయానికి బస్సులు రాలేకపోవడంతో భక్తులకు, ప్రయాణికులకి తప్పని తిప్పలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-డిసెంబర్ 24:- సమయపాలన పాటిద్దాం.. అంటూ టీజీఆర్టిసి బస్సులో రాసి ఉండడం అప్పుడప్పుడు గమనిస్తూ ఉంటాం. కానీ సమయానికి బస్సులు రాక అసలు వస్తుందో రాదో అని సందిగ్ధంలో ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న కూడా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న భైంసా డిపో ఆర్టీసీ యాజమాన్యానికి ప్రజల ఇబ్బందులు పట్టడం లేదని పలువురు ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. భైంసా డిపో కి చెందిన బస్సులు చాలా గ్రామాల ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు షేర్చేందుకు ఒక్క బస్సు దాదాపు 5 నుండి 15 గ్రామాలను ఇంకా చెప్పాలంటే ఎక్కువ గ్రామాలు అనే కలుపుతూ వెళ్తుంది అలాంటి సమయంలో అన్ని గ్రామాల ప్రజలు వారి వారి పనుల కోసం భైంసా పట్టణానికి లేదా వేరే ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉంటున్నారు కానీ బస్సు వస్తుందా రాదా అనేది మాత్రం ఎవరికీ తెలియదు. ఎందుకంటే ఆ డిప్ కి సంబంధించిన బస్సులు అన్నీ గ్రామాలకి ఒక ట్రిప్పు వేసేసి వచ్చి అటు నిర్మల్ ఇటు నిజామాబాద్ పట్టణాలకి తిప్పుతున్నారు. ప్రొద్దున ఒకసారి వెళితే గాని మళ్లీ అర్ధరాత్రి వరకు బస్సులు భైంసా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సేవలు అందించలేకపోతున్నాయి కారణం ఏంటని అడిగితే రోడ్లు బాలేక పోవడం వల్ల అని తీరిగ్గా సమాధానం చెప్పుకొస్తున్నారు అధికారులు. అలా భైంసా బస్టాండ్ నుండి భైంసా అబ్దుల్లాపూర్, కౌఠ-సాలాపూర్, మర్లగొండ, సూర్యాపూర్, ఇలా పలు గ్రామాలకు వెళ్లే బస్సుల రాకపోకల సమయాలను కుదించివేసి పట్టణాలకు ఆ సమయాలను వెచ్చించి ట్రిప్పులు తిప్పుతున్నారు. దీంతో ఉచిత ప్రయాణం పొందలేని ఆడపడుచులు చాలామంది ఆవేదన చెందుతున్నారు. కారణం ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తున్నప్పటికీ ఆర్టీసీ బస్సులు సమయానికి రాకపోవడం మరికొన్ని గ్రామాలకు అయితే అసలు బస్సు సౌకర్యమే లేకపోవడంతో ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేయాల్సి వస్తుందని వాపోతున్నారు. మరోవైపు భైంసా-అబ్దుల్లాపూర్ కి చెందిన బస్సు వయా కారేగాం గ్రామాన్ని కలుపుతూ రోజుకి 6 నుండి 8 సార్లు ట్రిప్పులు వేయాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ప్రస్తుతం ప్రొద్దున ఒకసారి సాయంత్రం 6 గంటలకి మరోసారి అది కూడా ఉదయం అబ్దుల్లాపూర్ నుండి భైంసా వరకు వెళ్లే గ్రామంలో వయా కారేగా గ్రామం నుండి వెళు తుంది. ఆ తర్వాత సాయంత్రం భైంసా నుండి అబ్దుల్లాపూర్ వెళ్లే క్రమంలో కారేగాం గ్రామాన్ని వయాగ తీసుకుంటుంది. దీంతో ఆ గ్రామస్తులకు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. అలా చాలా గ్రామాలకు ట్రిప్పులు వేయకపోవడం వల్ల ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి చాలా గ్రామాల ప్రజలకు ఇబ్బందిగా మారిందని చెప్పవచ్చు.



ఇక బాసర విషయం

బాసర లో ఆర్టీసీ అధికారుల ఇష్టా రాజ్యమే అని చెప్పవచ్చు సమయానికి రాని బస్సులు, వస్తే ఒకే సారి 3 నుండి 4 బస్సులు ఒకేసారి వెళ్తున్న వైనం. ఇబ్బందులు పడుతున్న ప్రయానికులు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు. అంతటికి కారణం భైంసా కి సంబంధించిన ఆర్టీసీ డిపో యాజమాన్యం సమయపాలన పాటించకపోవడం వల్లే అన్నిటికీ కారణమని చెప్పుకోవచ్చు. ఉదయం పూట బస్సులు సమయానికి రాకపోవడంవల్ల పాఠశాలకు వెళ్లకుండానే వెనుదిరుగుతున్న విద్యార్థులు ఎంతో మంది ఉంటున్నారు. ఒకవేళ ఎలాగోలా పాఠశాల కి వెళ్లినా సాయంత్రం నాలుగు గంటలకు పాఠశాలలు ముగియడంతో, రవీంద్ర పూర్ శారదానగర్ ల తో పాటు భైంసా, నిజామాబాద్ లకు వెళ్లాలంటే సమయానికి బస్సులు రాకపోవడంతో బాసర బస్టాండ్ లో గంటల తరబడి వేచి చూడాల్సి వస్తుందని విద్యార్థులు, ప్రయానికులు వాపోతున్నారు. వరుసగా మూడు రోజులు పాఠశాల లకు క్రిస్ మస్ సెలవులు ఉండడం తో బాసర బస్టాండ్ లో వేచి ఉన్న ప్రయానికుల దృశ్యం మీరు చిత్రంలో చూడవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉదయం, సాయంత్రం పూట సరైన సమయం లో బస్సులను నడపాలని కోరుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ప్రయానికులు.

## అటవీ అధికారుల సమాఖ్య దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులుగా ఎన్నికైన పవన్ కుమార్

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 24, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా గజ్వేల్ అటవీ సెక్షన్ అధికారి పవన్ కుమార్ దక్షిణాది రాష్ట్రాల అటవీ అధికారుల సమాఖ్య అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ విజ్ఞాన భవన్ లో జాతీయ అటవీ అధికారుల సమాఖ్య ఎన్నికలు నిర్వహించారు. అలాగే అఖిల భారత అటవీ అధికారుల సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రానికి చెందిన డిప్యూటి రేంజ్ అధికారి మహమ్మద్ మోజం అలీఖాన్, ఆల్ ఇండియా జాయింట్ సెక్రటరీగా మెదక్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఆజంహుస్సేన్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జాతీయ అటవీ అధికారుల సమాఖ్య ఎన్నికల్లో గజ్వేల్ సెక్షన్ అధికారి పవన్ కుమార్ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షులుగా ఎన్నికవ్వడం పట్ల అటవీ అధికారుల సంఘం, అటవీ శాఖ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జాతీయ కార్యవర్గంలో పవన్ కుమార్ కు అవకాశం దక్కడం



ద్వారా అటవీ అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం అయిందని స్పష్టం చేశారు.

## మంత్రి పొన్నంను సన్మానించిన మాజీ డైరెక్టర్ ఎండీ బాబు మియా



చిగురుమామిడి,డిసెంబర్24(తెలంగాణ పత్రిక):రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మైనారిటీ సెల్ మాజీమండల అధ్యక్షులు,వక్స్ బోర్డ్ మాజీ డైరెక్టర్ మొహమ్మద్ బాబుమియా మంగళవారం శాలువ కాప్పి ఘనంగా సన్మానించారు.ఇందుర్తి గ్రామానికి పలు కార్యక్రమాలకు వచ్చిన మంత్రిని మర్యాదపూర్వకంగా బాబుమియా కలిసినట్లు చెప్పారు.దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని,పార్టీకి సైనికుల్లా పనిచేస్తున్న బాబుమీయాతో మంత్రి ప్రేమపూర్వకంగా మాట్లాడారు. మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు బాబుమియా పేర్కొన్నారు.

## అమిత్ షా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణలు చెప్పాలి

### - బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బోడపట్ల ఈశ్వర్



సిద్దిపేట, డిసెంబర్24(తెలంగాణ పత్రిక):బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ,జిల్లా అధ్యక్షుడు కటికల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో మంగళవారం ముస్తాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.పార్లమెంటులో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని,కేంద్ర క్యాబినెట్ నుండి బర్తరఫ్ చేయాలని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు దేశద్రోహం కేసు నమోదు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి ఆదేశాల మేరకు దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ బోడపట్ల ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా నూ దేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి, జిల్లా ఇంచార్జ్ దేగల వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు కటికల ఓం ప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల శంకర్, జిల్లా మహిళా కన్వీనర్ పులి నిరాజా,జిల్లా కార్యదర్శి కొండనుల నరేష్, నియోజవర్గాల ఇన్చార్జిలు పంగా బాబు, అసెంబ్లీ అధ్యక్షులు పుల్లూరు ఉమేశ్, రమణాకర్, వేల్పుల రాజు, పోతారం రాజు, కథా మహేష్, లింగం, కిరణ్, గజ్జల తిరుపతి, మైల తిరుపతి, శ్రీనివాస్, చంద్రం, నరేష్, అంజి,తిరుపతి శంకర్, నాగరాజు,రాజు , దబ్బత యాదగిరి, అనిల్ ముదిరాజ్, రాఘు ముదిరాజ్, యశ్వంత్ ముదిరాజ్, రాజు స్థానిక బీఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్నివీర్ వాయు నియామకాలకు ఆన్లైన్లో దరఖాస్తులు - జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక): అగ్నివీర్ వాయు నియామకాలకు సంబంధించి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ తాజాగా జాబ్ నోటిషికేషన్ను విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలకు 1జనవరి 2005 నుండి 1జూలై 2008 మద్య జన్మించిన అవివాహిత స్త్రీలు, పురుషులు మాత్రమే అర్హులని... ఆసక్తి గల అభర్థులు 7జనవరి 2025 నుంచి 27జనవరి2025 వరకుhttps://agnipathvayu.cdac.in అనె వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, 22 మార్చి 2025నుండి ఆన్లైన్ ద్వారా పరీక్షను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. వివరాలను వెబ్ సెట్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.

## వైరస్ తెగుళ్ల పై రైతులకు అవగాహన

### - వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున

తొగుట, డిసెంబర్24(తెలంగాణ పత్రిక):ఫ్రెంచ్ బీన్ పంటలో నష్టాలను కలిగించే వైరస్ తెగుళ్ల పై మంగళవారం వ్యవసాయ విస్తరణ అధికారి నాగార్జున రైతులకు అవగాహన కల్పించారు.తొగుట మండలం పెద్దమాసాన్ పల్లి రైతు మెట్టు మల్లయ్య ఫ్రెంచ్ బీన్ వ్యవసాయ క్షేత్రంలో పసుపు రంగు జిగురు అట్టలు వేశారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఫ్రెంచ్ బీన్ కూరగాయ రూపంలోనూ, పప్పు, రాజ్మా రూపంలోనూ తీసుకుంటారు. ఎల్లారెడ్డిపేట క్లస్టర్ పరిధిలో సుమారు 60 ఎకరాల్లో రైతులు ఫ్రెంచ్ బీన్ పంటను సాగు చేస్తున్నారన్నారు.ఫ్రెంచ్ బీన్ పంటలో పెద్ద మొత్తంలో నష్టాన్ని కలిగించే మొసైక్ వైరస్ తెగులు, ఈ తెగుళ్ల వల్ల దిగుబడి తగ్గిపో వడంతో రైతులు నష్టపోతున్నారు. మోసాయిక్ వైరస్ తెగుళ్లు పేను బంక అనే రసం పీల్చే పురుగుతో వ్యాప్తి చెందుతుందని తల్లి, పిల్ల పురుగులు ఆకుల లేత కొమ్మలు అడుగు బాగాన చేరి రసం పీల్చడం ద్వారా ఈ వైరస్ తెగులు వ్యాపించి ఆకులు పశుపచ్చ రం గులో మారడం జరుగుతుందన్నారు.నివారణ కై సమగ్ర సస్యరక్షణ చర్యలో భాగంగా పసుపుపచ్చ జిగురు అట్టలును ఏర్పాటు చేసుకోవాలి ఈ



జిగురు అట్టలు పేను బంక ఆకర్షితులై అతుక్కుపోతాయి తద్వారా పురుగుల సంఖ్యను నియంత్రించడంతోపాటు జిగురు అట్టలు పై అతుక్కున్న పేను బంక సంఖ్యను బట్టి ఎకరానికి ఎసిఫేట్ 300 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి మందును పిచికారి చేసుకోవాలి ఎకరానికి 5 నుంచి 6 పసుపు రంగు జిగురు అట్టలు ఏర్పాటు చేసి ఈ అట్టలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా రైతులు 30% పురుగుల మందు వాడకాన్ని తగ్గించుకోవడంతో పాటు పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



కుకునూరుపల్లి, డిసెంబర్24,(తెలంగాణ పత్రిక):ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ వైస్ ఎంపీపీ దేవి రవీందర్ అన్నారు. మంగళవారం కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం గ్రామంలో పలువురు లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందించారు. తపాస్ పల్లి గ్రామానికి చెందిన కంకణాల రామస్వామికి రూ. 24000 లను, లకుడారం గ్రామానికి చెందిన అనంత నగేష్ కు పదివేల రూపాయలు, తిప్పార%శీ% గ్రామానికి చెందిన మల్లవ్వకు 12వేల రూపాయల చెక్కులను ఆయన అందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 24:ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై గ్రామాలలో ప్రజలకు మరోసారి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పునరుద్ఘాటించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో భాగంగా మంగళవారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని చందం పెట్ మండలంలోని పలు గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు.ముందుగా జిల్లా కలెక్టర్ చందంపేట మండలం గాగిల్లాపూర్ లో సర్వే నిర్వహిస్తున్న ఇండ్లకు వెళ్లి సర్వేపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాగా చందం పెట్ మండలంలో నెట్ వర్క్ సమస్య వల్ల సర్వే ఆలస్యం అవుతున్నదని సర్వే బృందాలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఒక్క ఇంటిని సర్వే చేసేందుకు ఎంత టైం పడుతుందని జిల్లా కలెక్టర్ అడిగగా నెట్ వర్క్ బాగుంటే 8 నిమిశాలు పడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజలతో మాట్లాడుతూ సర్వేపై అవగాహన ఉందా? దేనికోసం సర్వే చేస్తున్నారో తర్వాత తెలుసా? అని అడిగారు. గ్రామంలో 621 అప్లికేషన్ల కు గాను ఇప్పటివరకు 138 దరఖాస్తులు సర్వే చేసినట్లు పంచాయతీ కార్యదర్శి శేఖర్ జిల్లా కలెక్టర్ కు వివరించారు.చాలామంది గ్రామాలలో లేకపోవడం ,నెట్ వర్క్ సమస్యల వల్ల సర్వే ఆలస్యం అవుతుంది అని తెలుపగా, మరోసారి ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అవగాహన కల్పించాలని,గ్రామాలలో ముందే టామ్ టామ్ చేయాలని చెప్పారు. ఒకవేళ ఎవ్వరైనా ప్రజాపాలన లో దరఖాస్తు ఇచ్చి ఉన్నప్పటికీ అప్లోడ్ కాకుంటే మరోసారి ఎంపీడీవో కార్యాలయంలో ఉన్న ప్రజా పాలన మీ -సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించాలని, అలా దరఖాస్తు చేసుకున్న కొత్త వారందరికీ ఒక నిర్ధారిత తేదీని ఇచ్చి వారి దరఖాస్తులను సైతం పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం మాత్రమే దరఖాస్తులు తీసుకోలేదని, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, రేషన్ కార్డులు, అలాగే ఉచిత విద్యుత్ వంటి వాటికీ కూడా దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె బుయ్యా పుల్లమ్మ అనే దరఖాస్తుదారు ఇంటికి వెళ్లి ఇంటిని పరిశీలించడమే కాకుండా, ఆమెతో ముఖాముఖి మాట్లాడారు.సర్వే ఎందుకు చేస్తున్నారో తెలుసా ? అని బుయ్య పుల్లమని అడగగా ఇండ్ల కోసం అని బదులు ఇచ్చారు. నీకు ఇల్లు ఇస్తే ఎక్కడ కట్టుకుంటావని ప్రశ్నించగా? స్థలం ఉందని కొత్త స్థలంలో ఇల్లు నిర్మించుకుంటానని పుల్లమ్మ బదులిచ్చారు.అనంతరం జిల్లా కలెక్టర్ హాంఖ్య తండా లో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేశారు. ఇప్పటివరకు గ్రామంలో (83) దరఖాస్తులు సర్వే చేశామని ,మంగళవారం ఉదయం నుండి 8 ఇండ్లు చేసామని, సర్వర్ సమస్య వల్ల ఉదయం నుండి కేవలం ఎనిమిది మాత్రమే చేసినట్లు పంచాయతీ కార్యదర్శి జిల్లా కలెక్టర్ కు వివరించారు.కేతావత్ పార్వతి నారాయణ దరఖాస్తు దారు ఇంటికి వెళ్లి అక్కడ ఆమెకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్ సమక్షంలో అప్లికేషన్ లో అప్లోడ్ చేయించారు. తాండ మొత్తం 291 దరఖాస్తులకు గాను ఇప్పటివరకు



95 పూర్తి చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వివరించారు. కొత్త స్థలాలకు సంబంధించి ఎలాంటి దృవపత్రాలు లేని వారి విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ ఈ సందర్భంగా వెల్లడించారు.ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ఇదే మండలం మూర్పు నూతల గ్రామంలో సర్వేను తనిఖీ చేయగా ఈ గ్రామంలో 384 దరఖాస్తుల గాను, ఇప్పటివరకు 143 దరఖాస్తులను పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. చాలామంది హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లినందున ఆలస్యం అవుతున్నదని, వారందరికీ సమాచారం ఇచ్చామని ఎంపీడీవో లక్ష్మి జిల్లా కలెక్టర్ కు తెలియజేయగా వాట్సాప్ ద్వారా సమాచారం అందించి అందుకు సంబంధించిన స్క్రీన్ షాట్ ను తమ దగ్గర ఉంచుకోవాలని, సర్వే గడువు ముగిసిన తర్వాత తిరిగి అలాంటివారికి సర్వే చేయడం జరగదని స్పష్టం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.చందంపెట మండల ప్రత్యేక అధికారి, జిల్లా మైన్స్ సహాయ సంచారకులు జాకబ్, దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, చందంపేట ఎంపీడీవో లక్ష్మి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



దుబ్బాక ప్రతినిధి,డిసెంబర్24(తెలంగాణ పత్రిక):మేడ్చల్ మల్కాజ్ గిరి గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డిని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్,కాంగ్రెస్ నాయకులు మంగళవారం హైదరాబాదులో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిపారు.ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ కుద్బుల్లాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గా పనిచేసి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాగ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినందుకు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, రాజిరెడ్డి, పరశు రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## నేడు గజ్వేల్ లో మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి జయంతి వేడుకలు

### గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, డిసెంబర్ 24, (తెలంగాణ పత్రిక):మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి వందవ జయంతి సందర్భంగా గజ్వేల్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నివాళులు అర్పించనున్నట్లు బీజేపీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు బీజేపీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పట్టణ బీజేపీ కార్యాలయానికి హాజరుకావాలని కోరారు. మాజీ ప్రధాని వాజ్పేయి జయంతిని పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. ఆసుపత్రిలో రోగులకు పాములను పంపిణీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. బీజేపీ శ్రేణులు సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక): ప్రమాదవశాత్తు వాగులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం మండలంలోని కనకాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.లోకేశ్వరం ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన పడాల నర్సయ్య(42) కనకాపూర్ గ్రామ శివారు లోని వాగు సమీపంలో గల తోట గంగాధర్ పొలంలో మోటారు దింపడానికి వెళ్ళటం జరిగింది. ఈ క్రమంలోనే కరెంటు మోటారు వాగులో దింపుతుండగా ప్రమాదవశాత్తు చేతులకు తాడు చుట్టుకుని వాగులో పడి మృతి చెందాడు. మృతుడి భార్య పడాల సాయవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## వినియోగదారుల హక్కులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక– డిసెంబర్ 24:– మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఆయన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వినియోగదారునికి హక్కులు, చట్టాలు, న్యాయపరమైన వివరాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. వినియోగదారుడు కొన్న ప్రతి వస్తువుకు రశీదును పొందడం తప్పనిసరి అని అన్నారు. వస్తువుకు క్వాలిటీ తో పాటు క్వాంటిటీ కూడా ముఖ్యమేనన్నారు. ప్రజలు వస్తు సేవలను పొందునప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని, వస్తు సేవల నాణ్యత లోపాలపై ప్రశ్నించే తత్వం అలవరుచుకోవాలని తెలిపారు. వ్యాపారస్తులంతా వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, రేషన్ డీలర్లు, వ్యాపారస్తులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




## నర్మాల గ్రామంలో ప్రభుత్వ క్రిస్మస్ విందు కార్యక్రమం..

గంజిరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 24 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని హార్వెస్ట్ చర్చ్ మానేరు ప్రాజెక్ట్ నర్మాలలో అంగరంగ వైభవంగా కన్నుల పండుగ గా క్రీస్తు జన్మదిన స్తోత్రాల ఆపనులతో గంభీరావుపేట పాస్టర్స్ అందరూ కలిసి ప్రభుత్వ అధికారులు ఎమ్మార్వో మాజీ ఎంపిటిసి తోపాటు నర్మల మాజీ సర్పంచి వివిధ ప్రముఖులు హాజరయ్యారు హార్వెస్ట్ చర్చ్ ఫాదర్ రత్నాకర్ క్రిస్మస్ సందేశంలో భాగంగా డిసెంబర్ 25 నాడే ఏసుక్రీస్తు జన్మించాడని బైబిల్ ఆధారంగా బోధించడం క్రీస్తు మతస్థాపన కోసం రాలేదు శాంతి సమాజ ఐక్యత కోసం వచ్చినవాడు ఈ పండుగ ఒక మతస్తుల పండుగ ప్రపంచ అన్ని దేశాలలో జరుపుకొని ఏకైక పండుగ క్రిస్మస్ అందరి పండుగనే కానీ కొందరి పండుగ కాదు అని బోధించడం జరుగుతుంది భారతీయులుగా గర్వించే పండుగగా జరుపుకోవడానికి ప్రభుత్వం మాకు ఇచ్చిన అవకాశాకి ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గంభీరావుపేట పాస్టర్స్ రత్నాకర్ యేసయ్య హిజ్కియా సోనా దేవదాస్ ఏసుదాసు అమౌంట్ పౌల్ స్వామి తదితరులు పాల్గొన్నారు



## రెవెన్యూ సమస్యలను జాప్యం చేయకుండా పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ డిసెంబర్ 24:రెవెన్యూ సమస్యలను జాప్యం చేయకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.మంగళవారం ఆమె దేవరకొండ ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో ,కార్యాలయ సిబ్బందితో వివిధ అంశాలపై సమీక్షించారు.ప్రజలకు సంబంధించిన సమస్యలపై వెంటనే స్పందించాలని, జాప్యం లేకుండా పరిష్కరించాలని, ప్రజావాణి ఫిర్యాదులు ,అలాగే భూసేకరణకు సంబంధించిన వాటికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటి పనులు అప్పుడే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు .డివిజన్ పరిధిలో ఆయా అంశాల వారిగా పెండింగ్లో ఉన్న పనులు, వాటి పరిష్కారానికి సూచనలు చేశారు.వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే, ప్రత్యేక ఓటరు ఓటర్ జాబితా సవరణ, ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం, తదితర అంశాలపై ఆమె సమీక్షించారు. ఆర్డిఓ ఎస్. రమణారెడ్డి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## ఉపాధి లేని మెదక్ జిల్లా

# ఆర్మూర్ టు హైదరాబాద్ వలసలు

### - ప్రధాని అందించిన మెదక్ జిల్లాకే దిక్కులేదు- సీఎం ప్రత్యేకమైన ప్యాకేజీ ఇవ్వండి- కంపెనీలు ఏర్పాటు చేసి ఉపాధి చూపండి అని కోరుతున్న ప్రజలు



తెలంగాణ పత్రిక డిసెంబర్ 24 ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో :అన్నింటిలో వెనుకబడి మెదక్ జిల్లా సీఎం రాక కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తోంది ఇన్నాళ్లు వివక్షకు గురి అయినహో ప్రాంతం ఉమ్మడి మెదక్ జిల్లాలో పేరుకు మాత్రం మెదక్ జిల్లా గా ఉండి సంగారెడ్డి అభివృద్ధి చెంది ప్రత్యేకమైన జిల్లాగా ఏర్పడింది గతంలో జిల్లా కేంద్రం మెదక్ అయినప్పటికీ అభివృద్ధిలో నిధులలోనూ తీర వివక్ష గురైంది, ఈనెలహో 25వ తేదీన మెదక్ చర్చిలో రాతనోళ్ల పాల్గొని ఎందుకు ఆయన వస్తున్నారు. ఇప్పటికైనా నిధులు కేటాయించి సిద్దిపేట సంగారెడ్డిలో కంటి మెదక్ జిల్లాను ఉన్నతమైన స్థానంలో నిలుపుతార నాశపడుతుంది మెదక్ నుండి పోటీ చేసి దేశానికి ప్రధాని అయిన ఇందిరాగాంధీహో చేస్తే మంజూరు చేసి అభివృద్ధి చేద్దామని కంపెనీలను తరలించినప్పటికీ అవి ఇతర ప్రాంతాలకు తరలిపోయాయి ఫలితంగా మీద ప్రాంతానికి ముందు చేయి మిగిలిందిహో చేయి మిగిలింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మెదక్ జిల్లాకు



మోక్షం కలుగుతుందని భావిస్తున్నారు మెదక్ ప్రాంత ప్రజలు క్రిస్మస్ పర్వదిన పురస్కరించుకొని సీఎం హెూదాలో ఏనుగుల రేవంత్ రెడ్డి మెదక్ కు వస్తుండడంతో మీదకు ప్రాంత ప్రజానీకానికి ఉపాధి ఉపాధి చూపేందుకు కంపెనీలు ఏర్పాటు చేస్తారని ఆశపడుతున్నారు. మెదక్ చర్చ్ నిర్మించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో ముఖ్యఅతిథిగా నిర్మాణ ప్రదాత చార్లెస్ వాకర్ కుటుంబం ఇంగ్లాండు వస్తున్నారు. ఇంతకాలం మేకరకాల యువశకు గురైన మెదక్ ప్రాంతంహో సీఎం రేవంత్ రెడ్డి రాకతో మీద ప్రాంత యువత ఉపాధి కలుగుతుందని ఆశపడుతున్నారు. మెదక్ జిల్లా మెదక్ జిల్లా గ్రామ ప్రజలు

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన గడ్డం శేఖర్ యాదవ్




రాజేంద్రనగర్ ప్రతినిధి,డిసెంబర్ 24,తెలంగాణ పత్రిక.. రాజేంద్ర నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలను తెలిపిన శంషాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద పండుగగా అవతరించిన క్రిస్మస్ ను అందరూ సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఏసుక్రీస్తు 2024 సంవత్సరాల క్రితం ఈ భూమి మీద ఎరుషలేము పట్టణంలో జన్మించినాడని ప్రజలందరి పాపాలని తీసివేయడానికి ఈ లోకానికి వచ్చాడని ఆ ఏసుక్రీస్తు సూచించిన మంచి సుగుణాలను ప్రజలందరూ అలవర్చుకొని మంచి వైపు ప్రతి ఒక్కరు మొగ్గ చూపాలని ప్రజలలో ఐక్యమత్యం ప్రేమ కలిగి జీవించాలని సూచించారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని ప్రజలందరికీ ఈ సందర్భంగా క్రిస్మస్ శుభాకాంక్షలు ఆయిన తెలియజేశారు

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి పెద్ద పీట

# జిల్లా వ్యాప్తంగా తీరనున్న విద్యుత్ కష్టాలు

### - వనపర్తి జిల్లాకు రూ 46. 48 కోట్లు మంజూరు

వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్ కి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి జిల్లా వ్యాప్తంగా ఏళ్ల తరబడి అపరిష్కరణంగా ఉన్న విద్యుత్ సమస్యలు తొలగనున్నాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగా రెడ్డి పేర్కొన్నారు.విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు సంబంధిత శాఖ మంత్రివర్యులకు, ఉన్నత స్థాయి అధికారులకు సమర్పించుకున్న విన్నపాల ఫలితంగా నేడు 46.48 కోట్ల రూపాయల నిధులు మంజూర య్యాయి అన్నారు.విద్యుత్ స్తంభాల మార్పునకు,కొత్త స్తంభాల ఏర్పాటుకు విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల మంజూరు, ఉపకేంద్రల ఏర్పాటు,33 కెవి లైన్ ఏర్పాటు,11 కెవి లైన్ లో షిఫ్టింగ్ తోపాటు అనేక సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించి నివేదికలు సమర్పించడంతో అందుకు సానుకూలంగా స్పందించిన సంబంధిత శాఖ మంత్రివర్యులు నిధులు మంజూరు చేస్తూ పనులను వేగవంతంగా చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో వనపర్తి జిల్లా



పరిధిలో పరిష్కార చర్యలు వేగవంతంగా కొనసాగుతున్నాయి.సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సమర్పించిన అభ్యర్థనలు మేరకు ఈ నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి నియోజకవర్గంలో భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ,జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి వనపర్తి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపిన-జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 24:– ఈనెల 27న హైదరాబాదులో జరగనున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీలలో పాల్గొనే విద్యార్థులకు మంగళవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా నుండి 550 మంది రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనబోతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచారని అభినందించారు. రాష్ట్రస్థాయిలో జరిగే క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాను మెరుగైన స్థానంలో నిలపాలని తెలిపారు. విద్యార్థులకు టీషర్ట్ లు, టోపీలు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ రవీందర్ గౌడ్, పిఈటి సెక్రటరీ భోజన్న, పీ.డి భూమన్న, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం




సిద్దిపేట, డిసెంబర్24(తెలంగాణ పత్రిక):సిద్దిపేట జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు.డిజిటల్ మార్కెట్ వ్యవస్థను ఆసరా చేసుకుని వ్యాపారులు అధికలాభాల కోసం చేస్తున్నకల్తీలపై,నకిలీ వస్తువుల అమ్మకాలతో సామాన్య ప్రజలను ఎమ్మార్పీ ధరల కంటే అధిక ధరలతో మోసం విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిద్దిపేట జిల్లా వినియోగదారుల ఫోరం కమిటీకి జిల్లా సివిల్ సప్లై అధికారి తనుజ సూచించారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వినియోగదారుల ఫోరం కమిటీ సమావేశంనిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సివిల్ సప్లై అధికారి తనుజ హాజరుకాగా జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం సంధర్భంగా ఇటీవల ఢిల్లీలో 15 న సేవా రత్న జాతీయ అవార్డు కుంభాల రవి, జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత గుర్రాల శ్రీనివాస్, వినియోగదారులని మేల్కొలిపేలా ప్రయత్నం చేస్తున్న కన్స్యూమర్ ఫోరం ఈసీ మెంబర్ బండమీది మల్లయ్యను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి వినియోగదారుడు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త వినియోగదారుల చట్టం ప్రకారం 2019 పై అవగాహన పెంచుకుని ప్రభుత్వం కల్పించిన సదుపాయాల సమర్థంగావినియోగించుకోవాలని అన్నారు.వినియోగదారుల వ్యవహారాల నాణ్యత లేని వస్తువులను కిరాణా షాపుల్లో ఎంఆర్పి ధర కంటే అధిక ధరలు అమ్మితుంటే వెంటనే వినియోగదారులు దృష్టికి తీసుకురావాలని అన్నారు. పెట్రోల్ బంకుల్లో కొన్ని వసతులు లేకపోతే శాఖ పరమైన చర్య తీసుకుంటామన్నారు.సిద్దిపేట జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షులు కుంభాల రవీందర్ మాట్లాడుతూ రైస్ మిల్లల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలతో పాటు ఐకేపీ సెంటర్లో అధిక తూకం వేసి రైతులను మోసం చేస్తున్న విధానం పై,జిల్లాలో పలు ఆస్పత్రులు, మార్కెట్లో సగటు వినియోగదారుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని అధిక ధరలతో మోసం చేస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సివిల్ సప్లై అధికారి తనుజ దృష్టికి తీసుకెళ్ళారు.కన్స్యూమర్ ఫోరం ఆధ్వర్యంలోప్రజలకు అనేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని గుర్తు చేశారు.బాధితులకు జిల్లా వినియోగదారుల ఫోరం జిల్లా కమిటీ తప్పకుండా అండగా పని చేస్తుందని తెలిపారు.డి సిఎస్ఓ ఆఫీసర్ సాయి రవి, డిప్యూటీ తహసిల్దార్ రాజిరెడ్డి, సాయిబంధి, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ సతీష్, సోమయ్య, జిల్లా డీలర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దొమ్మాట రవీందర్, ప్రకాష్ ,జిల్లా పెట్రోల్ బంక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బండ నరసింహులు, జిల్లా జిల్లా కన్స్యూమర్ ఫోరం జిల్లా జనరల్ సెక్రెటరీ అజయ్ కుమార్, కార్యదర్శి ఎండి రియానా బేగం, రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# బుర్ర శివ లీల కుటుంబ సభ్యులను పరామర్శ

## కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..



చిగురుమామిడి,డిసెంబర్24 (తెలంగాణ పత్రిక):మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ బుర్ర శివ లీల ఇటీవల మృతి చెందాగా మంగళవారం రోజున బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందుర్తి గ్రామంలో శివలీల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు శివ లీల మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మండలంలో గత 20 సంవత్సరాలుగా మహిళ లీడర్ గా ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు అంతకుముందు ఇందుర్తిలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అనారోగ్యంతో బాధపడుతున్న మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే చాన్ పాషా ని మాజీ మార్క్ ఫైడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ తో కలిసి మంత్రి పరామర్శించి ఆరోగ్య విషయాలను తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ చేయడం లింగమూర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమల్ల రవీందర్,జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి,వంగర మల్లేశం,ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు చింతపూల నరేందర్,మాజీ సర్పంచ్ పు ల్లూరు రాజు,పులి వీరవ్వ, హుస్నాబాద్ మార్కెట్ డైరెక్టర్ బొడిగే పరుశరాములు, కుత్బుద్దిన్ మైనార్టీ మండల సెల్ షాబుద్దీన్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఎనగందుల లక్ష్మణ్,కూన బాలయ్య,మాజీ సర్పంచ్ లు శ్రీ మూర్తి రమేష్,సుద్దాల ప్రవీణ్,మాజీ ఉపసర్పంచ్ తోట సతీష్,డాక్టర్ బి రాజేందర్,కొడకండ్ల సామామూర్తి,బుర్ర పరశురాములు,బుర్ర వెంకటేష్,గట్టు రామకృష్ణ, అందే పరుశురాములు,ఎండి బాబుమియా,అందే సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఝురాసంగం నివాసి



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (డిసెంబర్ 24)షీరోస్ ధీరవనితలు -స్ఫూర్తి కాంతులు డాక్టర్ జాస్తి శివరామకృష్ణ రచించిన ఒక గొప్ప పుస్తకం డిసెంబర్ 22,2024 ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ హిమాయత్ నగర్, హైదరాబాద్ లో కార్యక్రమం జరిగింది. షీరోస్ అనే పుస్తకాన్ని ఇంగ్లీషులో ప్రచురించారు , మళ్లీ ఆ పుస్తకాన్ని తెలుగులోకి అనువదించడం జరిగింది.షీరోస్ అనే పుస్తకంలో 256 మహిళలు గురించి మరియు వాళ్ళ విజయాల గురించి వారు చేసిన మంచి పనుల గురించి రాయడం జరిగింది. ఆ పుస్తకం చదివిన ప్రతి ఆడపిల్ల స్ఫూర్తిని నింపుకొని రాబోయే కాలంలో ప్రతి మహిళ ఎంతో ఉన్నత స్థానాలను చేరుకోవాలని వారి యొక్క ఉద్దేశం.డిసెంబర్ 22,2024 రోజున మొత్తం 346 విద్యార్థినులు 256 ప్రతి ఒక్క స్త్రీ గురించి మరియు వారి యొక్క గొప్పతనం గురించి వారి యొక్క వేషధారణలో వారి యొక్క గొప్పతనం గురించి చెప్పడం జరిగింది అందులో డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ పాఠశాల విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది 346 విద్యార్థినిల్లో 48 మంది విద్యార్థినిలు విజేతలుగా నిలిచారు ప్రచోదన- చంద్రు, ఆయేషా-ప్రకాశి తోమర్,స్నేహలత- చిట్యాల ఐలమ్మ , రాగ మనోజ్ఞ-చిందు ఎల్లమ్మ, ప్రణతి - కోకా కోల మైలమ్మ, షేక్ ఆయేషా కొర్నేలియా స్వరాబ్జి ప్రవంతి- సిబి ముత్తమ్మ సాయి లక్ష్మి చంతల బాలంగర్ వేషధారణలో వారి యొక్క గొప్పతనం తెలిపారు. అందులో ప్రచోదన,ఆయేషా,స్నేహలత విజేతలుగా నిలిచారు ఆ ధీరవనితల స్ఫూర్తి కాంతులు వారి యొక్క విజయాన్ని తెలుసుకొని ప్రతి ఒక్క ఆడపిల్ల వారి జీవితంలో విజయాన్ని పొందాలనేది వారి యొక్క ఉద్దేశం.ప్రచోదన తండ్రి హరికిషన్ ఝురాసంగం గ్రామ నివాసిని గెలుపొందిన సందర్భంగా అహర్నిశలు కృషి చేసిన డాక్టర్ ఆర్ ఎల్ ఆర్ చైర్మన్ రామలింగ లక్ష్మారెడ్డి ప్రిన్సిపాల్ కవిత ఉపాధ్యినులు ఫ్లోరెన్స్ మరియు శ్రీదేవి శుభాకాంక్షలు తెలియజేశారు

# డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారులకు సమగ్ర న్యాయం

## - జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక): డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారులకు సమగ్ర న్యాయం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ లతో కలిసి డిజిటల్ విధానం, వర్చువల్ విచారణ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులు డిజిటల్ విధానం - వర్చువల్ విచారణ ద్వారా సమగ్ర న్యాయం పొందవచ్చని, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో సాంకేతికత ఆవశ్యకత, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వినియోగదారుల హక్కులపై అవగాహన, సంబంధిత అంశాలకు మరింత అందుబాటులో ఉండేలా చేపట్టవలసిన చర్యలపై వివరించారు. వినియోగదారుల కోసం వర్చువల్ విచారణలు, ఆన్‌లైన్ ఫిర్యాదు దాఖలు, డిజిటల్ వనరుల ప్రయోజనాలు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. వినియోగదారులకు సమగ్ర న్యాయం జరిగేలా డిజిటల్ యాక్సెస్‌ను నిర్ధారించడంలో ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ ఇన్స్ పెక్టర్, జిల్లా వైద్య శాఖ అధికారి, జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్, జిల్లా రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు, ఎల్.పి.జి. సంఘం ప్రతినిధులు, వినియోగదారుల సంఘం ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



నస్పూర్ కలెక్టరేట్, డిసెంబర్ 24 (తెలంగాణ పత్రిక): జిల్లాలో చేపట్టిన వరిధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేసి మాసాంతంలోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ, పౌర సరఫరాలు, ఉద్యానవన, గ్రామీణాభివృద్ధి, సహకార శాఖల అధికారులు, మ్యాట్రిక్ ఆయిల్‌పామ్ సంస్థ ప్రతినిధి ఉదయ్‌కుమార్‌లతో వరిధాన్యం కొనుగోలు, ఫర్టిలైజర్, రైతుభీమా, పంట మార్పిడి, ఉద్యానవన-పట్టుపరిశ్రమ అభివృద్ధి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం జిల్లాలో 326 కొనుగోలు కేంద్రాలు కేటాయించి 817 కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటలలో సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని, సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరిగిందని, అధికారులు సమన్వయంతో పని చేసి కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 15 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు, టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో రైతుభీమా పథకంలో అర్హులైన లబ్దిదారుల కుటుంబాలకు అందించవలసిన పరిహారం చెల్లింపులో ప్రత్యేక దృష్టి సారించాలని, నామిని కూడా మృతి చెందినట్లయితే నిబంధనల ప్రకారం సంబంధిత ధృవపత్రాలను పరిశీలించి పరిహారం చెల్లింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. రబీ సీజన్‌కు సంబంధించి జిల్లాలో పంట సాగుకు డి.ఎ.పి., ఎరువులు, ఇతర అవసరమైన వాటిని జిల్లాలో సాగు విస్తీర్ణానికి అనుగుణంగా అందు బాటులో ఉంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలి పారు. జిల్లాలోని చెన్నూర్, జైపూర్ మండలాల పరిధిలో సాగులో ఉన్న ఆయిల్‌పామ్ తోటలకు సంబంధిత లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేయాలని, ఒకే రకమైన పంట సాగుతో భూసారం నష్టపోతామని, ఈ క్రమంలో ప్రత్యామ్నాయ, వాణిజ్య, కూరగాయల సాగు ద్వారా పంట మార్పిడితో భూసారం పెంపొందించవచ్చని, తద్వారా అధిక దిగుబడి పొందవచ్చని, ఈ విషయమై రైతులకు అవగాహన కల్పించి పంట మార్పిడి ద్వారా కలిగే లాభాలను వివరించి ప్రోత్సహించాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు వారికి కేటాయించిన గ్రామాలలో నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతులకు అవసరమైన మెళకువలు అందించాలని, లాభదాయకమైన దిగుబడి సాధించేందుకు సలహాలు, సూచనలు అందించడంతో పాటు వ్యవసాయ విస్తరణాధికారులు తమ ఫొటో, లైవ్ లొకేషన్ ద్వారా హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి కల్పన, జిల్లా ఉద్యానవన అధికారి అనిత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పౌర సరఫరాల అధికారి పబ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి పాఠశాలలో ఘనంగా ప్రీ క్రిస్మస్ వేడుకలు

## - ఎస్వీఎస్ ప్రిన్సిపాల్ రాందాస్

## -రైతు దినోత్సవం పురస్కరించుకొని మహిళా రైతుకు సన్మానం





కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 24( తెలంగాణ పత్రిక)కేసముద్రంలోని శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు చక్కని వేషధారణతో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కోల రాందాస్ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.అలాగే రైతు దినోత్సవం పురస్కరించుకొని చిట్టి అనే మహిళ రైతును ఘనంగా శాలువా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాందాస్ మాట్లాడుతూదేశానికి వెన్నెముక రైతు అని,రైతు లేనిదే మానవ మనుగడ అసాధ్యమని అన్నారు.రైతు పంట పండించడం వల్లే మానవులు సుభిక్షంగా జీవించగలుగుతున్నారని తెలిపారు.పంట చేతికి రావాలి అంటే రైతు ఆరుగాలం కష్టపడతారని,తీరా పంట చేతికి వచ్చే సమయంలో కూడా కొన్ని సందర్భాలలో అతివృష్టి, అనావృష్టి, వాతావరణ పరిస్థితుల వల్ల చేతికి రాకుండా పోయిన సందర్భాలు కూడా ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ రైతు అలాంటి కష్టాలన్నింటికీ ఓర్చి మనకు ఆహారం అందిస్తున్నారని కొనియాడారు.రైతును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని,అలాగే రైతు యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు డీన్ సుధాకర్ ఇన్చార్జి లు మౌనిక, శ్రావణి ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, లావణ్య, రజిత పాల్గొన్నారు.

# ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు.మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ సూచన మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా షుగర్,బీపీ,టీబీ పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు.కలెక్టరేట్ లో పనిచేస్తున్న అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించుకున్నారు.మొత్తం 182 మంది శిబిరంలో బీపీ,షుగర్ పరీక్షలు చేయించుకోగా 27 మందికి దయాబెటిస్ నిర్ధారణ అయినట్టు, పదిమందికి బీపీ నిర్ధారణమైనట్లు, టీబి ఎక్సరే 113 మందికి చేయగా మూడు అనుమానిత కేసులు నమోదైనట్టు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అల్లేని శ్రీనివాసులు,జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం, సాయినాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పోచారం నివాసంలో ప్రారంభమైన పడిపూజ నిర్వహించడం జరిగింది





బాన్సువాడ ఆర్ సి డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక:కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ.పాల్గొన్న రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు,బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి పోచారం శంభురెడ్డి పోచారం సురేందర్ రెడ్డి పోచారం కుటుంబసభ్యులు పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భారీ సంఖ్యలో తరలివచ్చిన అయ్యప్ప గురు స్వాములు,స్వాములు,భక్తులు ఉదయం పోచారం నివాసంలో ప్రారంభమైన పడిపూజ కార్యక్రమాలు మధ్యాహ్నం వరకు నిర్విరామంగా కొనసాగాయి.ఇంటి వద్దే ప్రత్యేకమైన మండపం ఏర్పాటు చేసి సర్వంగా సుందరంగా రంగురంగుల పువ్వులతో అలంకరించారు.అయ్యప్ప స్వామి విగ్రహానికి పాలు,నెయ్యి,పం చామృతాలతో అభిషేకాలు నిర్వహించారు.ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి కరుణా కటాక్షాలు బాన్సువాడ నియోజకవర్గం ప్రాంత ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.భజన బృందం ఆలపించిన అయ్యప్ప కీర్తనలతో అంగరంగ వైభవంగా పూజ కార్యక్రమం నిర్వహించబ డింది.అనంతరం మహా పడిపూజకు విచ్చేసిన భక్తులకు ,ప్రజలకు తీర్థ ప్రసాదాలు,అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.ఈ మహా పడిపూజ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు, భక్తులు,ప్రజలు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో నుమాయిష్ (ఎగ్జిబిషన్) ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 24:– మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కేంద్రంలో నుమాయిష్ ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనవరి 5వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు మూడు రోజుల పాటు, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జిల్లాలో మొట్టమొదటిసారిగా నుమాయిష్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నుమాయిష్ నిర్వహణకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ నుమాయిష్ లో జిల్లాలోని వివిధ శాఖల ఆధ్వర్యంలో హస్తకళలు, పెయింటింగ్స్, చేతివృత్తులు, వ్యవసాయ ఉత్పత్తులు, మహిళా స్వయం సంఘాల ఉత్పత్తులు, పుస్తకాల స్టాల్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఔత్సాహికులైన ప్రజల నుంచి కూడా తమ పేర్లను నమోదు చేయడం ద్వారా వారి వారి ఉత్పత్తుల స్టాళ్లు ఏర్పాటు చేసుకోవచ్చునని తెలిపారు. జిల్లా చరిత్రను తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలను ఆకర్షించే విధంగా వాల్ పోస్టర్లు ఏర్పాటు చేసి, అందమైన లైటింగ్ తో ముస్తాబు చేయాలని, అధికారులంతా సమన్వయంతో పనిచేసి నుమాయిష్ ను విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ద్వారా నూతన ఉత్పత్తులను వెలుగులోకి తేవడమే కాకుండా, జిల్లా ఖ్యాతిని మరింత పెరుగుతుందన్నారు. జిల్లా ప్రముఖులందరిని ఈ నుమాయిష్ కార్యక్రమానికి ఆహ్వానించాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్నా కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డి ఈఓ పి. రామారావు, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, డిఎస్ఓ కిరణ్ కుమార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఉత్పత్తుల ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన జీవితం పొందవచ్చు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**




నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–డిసెంబర్ 24:– మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో సేంద్రియ పదార్థాల చిరు ఆహార కేంద్రాన్ని స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేటి కాలంలో సేంద్రియ పంట ఉత్పత్తుల ఆహార పదార్థాలకు విలువ పెరిగిందని తెలిపారు. ఈ ఆహార పదార్థాలను నిరంతరం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. వినూత్నంగా సేంద్రియ ఉత్పత్తులతో తయారు చేసిన ఆహార పదార్థాల స్టాల్ ను ప్రారంభించడం ద్వారా ఎందరికో మార్గదర్శకంగా నిలుస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా అధికారులు, సిబ్బంది, వివిధ పనుల నిమిత్తం కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ఆహార పదార్థాలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఏఓ అంజి ప్రసాద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏసు ప్రభువు బోధించిన శాంతి సందేశం

# మానవాళి మనుగడకు మార్గనిర్దేశం

**- సూర్యాపేట నియోజకవర్గ క్రైస్తవ, సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు**

**- మాజీమంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24(తెలంగాణ పత్రిక ): సూర్యాపేట నియోజకవర్గ క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మాజీమంత్రి వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పట్టణ క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు."ఏసుక్రీస్తు" ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు, గొప్ప శాంతి దూత అని దామన్న పేర్కొన్నారు. క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా అందరికీ శాంతి, సౌభాగ్యాలు చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ వేడుకలు ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని నింపాలని, ఇంటింటా అనంద కాంతులు వెల్లివిరియాలని వారు శాంతి మార్గంలో పయనించేలా ప్రేమను చూపారని, వారి మార్గం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన శాంతి మార్గంలో పయనించాలని కోరారు.

## ఇటుకల తయారి యూనిట్లు

# నెలకొల్పేందుకు ముందుకు రావాలి



వనపర్తి జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి:వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24 తెలంగాణ పత్రిక సిమెంట్ లేదా బూడిద తో చేసిన ఇటుకల నిర్మాణ యూనిట్లను నెలకొల్పేందుకు మహిళలు,యువత ముందుకు రావాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిమహిళా సమాఖ్య సభ్యులు, నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొంది లాభదాయక వ్యాపారం చేసేందుకు ఇసుక,బూడిద,సిమెంట్ తో చేసిన ఇటుకల తయారి యూనిట్లు నెలకొల్పేందు కు ముందుకు రావాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రానున్న 5 సంవత్సరాల్లో దాదాపు 4.5 లక్షల ఇళ్లు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించబోతుందని తెలిపారు.ఇళ్ల నిర్మాణం అనేది నిరంతర ప్రక్రియ అని ప్రతి గ్రామం,ప్రతి మండలం,ప్రతి మున్సిపాలిటీలో నిర్మించనున్న ఇందిరమ్మ ఇళ్లకు ఇటుకలు తప్పనిసరి.స్థానికంగా లభించే మట్టి ఇటుకలు ఖరీదు కావడం,వాటి లభ్యత కూడా తగ్గిపోవడం తో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను సిమెంట్ లేదా బూడిదతో తయారు చేసిన ఇటుకలను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వాడేందుకు అనుమతించింది.స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు,నిరుద్యోగ యువత ముందుకు వచ్చి ప్రతి మండలంలో కనీసం 3 సిమెంట్ ఇటుకల యూనిట్లు నెలకొల్పేందుకు ముందుకు రావాలని సూచించారు.యూనిట్లు నెలకొల్పేందుకు ఆసక్తి ఉన్న మహిళలు, యువత జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిని సంప్రదించాలని సూచించారు.

# ఎమ్మెల్యే కు పోడు భూముల రైతుల సమస్యలపై వివరణ

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 24:జిల్లాలోని రాజంపేట మండలంలో వివిధ గ్రామాలలో రైతుల యొక్క పోడు సమస్యలపై ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు రాజంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి మంగళవారం వివరించారు.

మండలంలో భూమి యొక్క సమస్యలు ముఖ్యమంత్రి, అటవీ అధికారులకు, రెవిన్యూ అధికారులకు వివరించి రైతులకు న్యాయం చేయాలనీ ఎమ్మెల్యే మదన్ మోహన్ రైతులకు న్యాయం చేయాలనీ ఎల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో వివరించారు. రాజంపేట మండలంలో భూముల యొక్క సమస్యలు ఎక్కువ ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందించి రాజంపేట మండల సమస్యలు పరిష్కరిస్తామని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ హామీ ఇచ్చారు.

# జయసుధపై క్రిమినల్ చర్యలు..?

కాకినాడ: ఏపీ మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధ యజమానిగా ఉన్న జేఎస్ గోడౌన్ లో రేషన్ బియ్యం మాయం ఘటనలో పలు శాఖలు లోతుగా విచారణ జరుపుతున్నా యి. రేషన్ బియ్యాన్ని దారి మళ్లించి ఆధారాలను నాశనం చేయాలని చూశారు. మాయం చేసిన బియ్యానికి డబ్బు కడితే సరిపోతుందని భావిస్తున్నారు. కానీ క్రిమినల్ కేసులు నమోదు చేశాం. తప్పు చేసిన వారు ఎవరైనా శిక్ష తప్పదని ఏపీ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. పోలీస్, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖలు అధికారులు రేషన్ బియ్యంపై చర్యలకు సిద్ధమని తెలిపారు. తెనాలిలోని క్యాంపు కార్యాలయంలో నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశం నిర్వహించారు. 'పేర్ని జయసు ధకు చెందిన గోడౌన్ లో 3 వేల బస్తాలు మాయం చేశారనుకున్నాం, కానీ 4840 బస్తాలు మాయం. గత ప్రభుత్వంలో పదవిలో ఉండి ప్రజలు అప్పగించిన బాధ్యత ఎంతో దారుణంగా నిర్వర్తించారో సాక్ష్యాధారాలతో ప్రజల ముందు పెడతాం. కూటమి ప్రభుత్వంలో ఎవరిమీద కక్ష సాధింపు చర్యలు ఉండవు.కానీ తప్పు చేసిన వారు ఎవరైనా చట్టం నుంచి తప్పించుకోలేరు. అక్కడేఉన్నరెండో గోదాములోనూ అక్రమాలు జరిగా యని అనుమానాలు ఉన్నాయి. పౌరసరఫ రాలశాఖ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేశాక ఏపీలోని 1300 రైస్ మిల్లులకు అందించి బియ్యంగా మారుస్తాం. ఆబియ్యాన్ని మొత్తం 104గోడౌన్లలో భ ద్రపరుస్తాం. ఆనిల్వ చేసిన బియ్యాన్ని రేషన్ కార్డుదా రులకు,అంగ న్వాడీ కేంద్రాలకు, సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌కు సరఫరా చేస్తాం.పౌరసరఫరాలశాఖలో సంస్కరణ లు తీసుకురావాలని సివిల్ సప్లైస్ ఎండీ మనజీర్ నవంబర్ 26న "వేర్ హౌస్ మేనేజ్మెంట్ సిస్టమ్" అనే సాఫ్ట్ వేర్ తీసుకొచ్చారు. రాష్ట్రంలోని ఏ గోడౌన్ లో ఎంత స్టాక్ ఉంది? ఎక్కడ ఎంత స్టాక్ భద్రపరచాలి? వచ్చే సీజన్ లో ఎంత కొనుగోళ్లు చేయాలి? అనే సమాచారం పొందుపరిచేలా ఈ సాఫ్ట్ వేర్ రూపొందించారు. గోడౌన్ యాజమానులకు,వాళ్ల మేనేజర్లు, పౌరసరఫరాల శాఖ అధికా రులకు ఆన్‌లైన్ వేదికగా ట్రైనింగ్ఇచ్చారు. ఏ విధంగా తనిఖీలు చేసి కంప్యూటరీకరణ చేయా లో శిక్షణ ఇచ్చారు. నవంబర్ 27వ తేదీన తమ గోదాముల్లో స్టాక్స్ తక్కువగా చూపిస్తోందని, 3వేల బ్యాగుల రేషన్ బియ్యం షార్టేజి అని వేబ్రిడ్జ్ లో పొరపాటు వల్ల ఇలా జరిగిం దని జె.ఎస్. గోడౌన్ నుంచి లేఖ వచ్చింది. గోడౌన్ లో మాయమైన బియ్యానికి డబ్బులు చెల్లిస్తామని సైతం లేఖలో పేర్కొన్నారు' అని నాదెండ్ల మనోహర్ తెలిపారు.జేఎస్ గోడౌన్స్ లో స్టాక్ ఎంత ఉందనని స్టాక్ రిజిస్టర్ ప్రాథమిక సమాచారాన్ని జాయింట్ కలెక్టర్ నుంచి డిసెంబర్ 4న తెప్పించారు. దాని ప్రకారం మాయమైంది 3 వేల బస్తాలు కాదు 3708 బస్తాలు తగ్గాయని తెలిసింది. డిసెంబర్ 10న సివిల్ సప్లైస్ ఎండీ చట్టప్రకారం డబుల్ పెనాల్టీ వేయాలని, జేఎస్ గోడౌన్ ను బ్లాక్ లిస్టులో ఉంచాలని, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. మాయమైన రేషన్ బియ్యంపై విచారణ చేపట్టేందుకు ఆర్డీవో, సివిల్ సప్లైస్ మేనేజర్, లీగల్ మెట్రాలజీ విభాగం నుంచి అసిస్టెంట్ కంట్రోలర్ తో కమిటీ వేశారు.

# కోదాడ అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



సూర్యాపేట :సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్‌లో గల శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుంటారు. దాతల సహకారంతో ప్రతిరోజు సుమారు 500 మంది అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు కోదాడ వాస్తవ్యులు ఎలకుర్తి లచ్చిరెడ్డి ధర్మపత్ని రాములమ్మ వీరు కుమారుడు మోహన్ రెడ్డి ధర్మపత్ని విజయలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాతలను కోదాడ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు, బిజెపి నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య సన్మానించారు. కోదాడ శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయం ఎంతో ప్రాముఖ్యత కలిగిన ది. శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రాంగణంలో ఉన్న శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. గత రెండు రోజుల క్రితం శివాలయంగర్భగుడిలో నాగుపాము ప్రత్యక్షమైంది. ఆలయ అర్చకు లు దివాకర్ స్వామి నాగేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా సమయంలో నాగుపాముఅదురు బెదురు లేకుండా పడగయి ప్పి భక్తులకు దర్శనమిచ్చింది.ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ డైరెక్టర్లు ,అయ్యప్ప స్వాములు,దాతలు తదితరులు పాల్గొన్నారు.

## వివేకా పీఏ కృష్ణారెడ్డి ప్రైవేటు కంప్లయింట్ పై పోలీసు విచారణ

పులివెందుల: వివేకా పీఏ కృష్ణారెడ్డి ప్రైవేటు కంప్లయింట్ పై పోలీసు విచారణ ప్రారంభమయింది. పోలీసు విచారణకు వైఎస్ మనోహర్ రెడ్డి హజరయ్యారు. మనోహర్ రెడ్డిని పులివెందుల డీఎస్పీ మురళీనాయక్ విచారించారు. ఇటీవలే ఈ కేసులో ఏడుగురిని పులివెందుల డీఎస్పీ ప్రశ్నించారు. కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు సునీత, రాజశేఖర్ రెడ్డి, రాంసింగ్ పై కేసు నమోదు అయిన విషయం తెలిసిందే.

## మరోసారి పార్టీ మారేందుకు అవంతి ప్లాన్..?

# 10 ఏళ్లలో నాలుగు పార్టీలు



విశాఖపట్టణం: పదేళ్లలో నాలుగు పార్టీలు.. ఇప్పుడు ఐదో పార్టీలోకి.. ఆ నేత ఎవరంటే? నేతలు పార్టీలు మారడం ఇప్పుడు సర్వసాధారణం. ఏ నాయకుడు.. ఎప్పుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని పరిస్థితి. అధికారమే పరమావధిగా పావులు కదుపుతుంటారు చాలామంది నాయకులు.ఏపీ రాజకీయాల్లో అదృష్టవంతులైన నేతలు చాలామంది ఉన్నారు. అటువంటి వారిలో అవంతి శ్రీనివాసరావు ఒకరు. గంటా శ్రీనివాసరావు శిష్యుడుగా పేరు పొందిన ఈయన ఆయనను అనుసరించారు.అధికార పార్టీకి దగ్గరగా ఇట్టే చేరువవుతూ వచ్చారు.ఈ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయే సరికి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు.త్వరలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరతారని ప్రచారం నడుస్తోంది.అందుకు తగ్గట్టుగానే పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.అవంతి విద్యాసంస్థల అధినేతగా ఉమ్మడి రాష్ట్రంలోనే ఆయన సుపరిచితం.ప్రజారాజ్యం పార్టీతో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన ఈయన..ఎమ్మెల్యేగా,ఎంపీగా, మంత్రిగా వ్యవహరించారు. తనకు వచ్చిన అవకాశాలను అందిపు చ్చుకున్నారు. 2009 నుంచి 2024 వరకు ప్రజాప్రతినిధిగా కొనసా గారు. ఇప్పుడు చేతిలో పదవి లేకపోయేసరికి..అధికార పార్టీని వెతుక్కుంటూ వెళ్తున్నారు2009లో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు చేశారు.ఆ ఎన్నికల్లో 18 సీట్లకు పరిమితమైంది పిఆర్పి. అయితే విశాఖ జిల్లా నుంచి నాలుగు స్థానాల్లో విజయం సాధించింది ప్రజారాజ్యం. ఆ పార్టీ తరపున భీమిలి నుంచి పోటీ చేసిన అవంతి శ్రీనివాసరావు గెలిచారు. మారిన రాజకీయ పరిణామాల క్రమంలో కాంగ్రెస్ పార్టీలో పిఆర్పిని విలీనం చేశారు చిరంజీవి. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారు అవంతి. 2014లో తెలుగుదేశం పార్టీలోకి వెళ్లారు. అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచారు. ఎంపీ అయ్యారు. కానీ మంత్రి అవ్వాలన్న ఆలోచనతో ఎంపీగా ఉంటూనే వైసీపీకి టచ్ లోకి వెళ్లారు అవంతి. 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున భీమిలి నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిచారు అవంతి శ్రీనివాసరావు.

జగన్ క్యాబినెట్లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రెండున్నర సంవత్సరాల పాటు మంత్రిగా కొనసాగారు. ఈ ఎన్నికల్లో వైసీపీ తరఫున పోటీ చేసి ఓడిపోయారు. ఇప్పుడు టిడిపిలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారుపది సంవ త్సరాల కాలంలో నాలుగు పార్టీలను మార్చారు అవంతి శ్రీనివాస రావు. తొలుత ప్రజారాజ్యం, తరువాత కాంగ్రెస్, మళ్లీ టిడిపి, అక్కడ నుంచి వైసిపి.. ఇలా పార్టీల మీద పార్టీలు మార్చిన ఆయన ఇప్పుడు అధికారానికి దూరం కావడంతో టిడిపి వైపు వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. అవంతి శ్రీనివాసరావుకు భీమిలి నియోజకవర్గం లో విద్యాసంస్థలు ఉన్నాయి. ఆయన అధికార పార్టీలో చేరడానికి అదో కారణంగా తెలుస్తోంది. తొలుత గంటా శ్రీనివాసరావు ఆయన రాకను వ్యతిరేకిస్తున్నట్లు ప్రచారం నడిచింది. కానీ ఇప్పుడు గంటా శ్రీనివాసరావు కేవలం ఎమ్మెల్యే మాత్రమే. అందుకే టిడిపిలో ఉన్న పాత పరిచయాలను వినియోగించుకొని అవంతి శ్రీనివాస్ రావు సైకిల్ ఎక్కుతారని ప్రచారం నడుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# బంగారం వ్యాపారస్థులకు కుచ్చు టోపి!

పోరుమామిళ్ళ: గోల్డ్ షాప్ యజమాని మహబూబ్ బాషా, బంగారు వ్యాపారస్తులకు 60 లక్షలు కుచ్చు టోపీ పెట్టిన వైనం బయటపడింది. పోరుమామిళ్లలో పట్టణం లోని వసీం జ్యువెలర్స్ యజమాని మెహబూబ్ భాష తన భార్య హర్షత్ ఉన్నీషా 60 లక్షలు విలువచేసే వెండి బంగారు ప్రొద్దుటూరు, చాగలమర్రి, బద్వేల్,మైదుకూరు, మరియు తదితర 12 మంది వద్ద బంగారు వెండి కొనుగోలు చేసి వ్యాపార స్తులకు కుచ్చుటోపి పెట్టి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న ప్రొద్దుటూరుకు చెందిన గోల్డ్ షాప్ యజమానులు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్లలో సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డికి ఫిర్యాదు చేశారు.

ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి ప్రొద్దుటూరు కు చెందిన కొంతమంది వ్యాపారస్తులు దగ్గర గోల్డ్, వెండి తీసుకొని వచ్చి అమ్ముకొని ప్రతి నెల తిరిగి కొంత కొంత డబ్బు చెల్లించేవాడని నెల క్రితం ప్లాన్ ప్రకారం షాపు యజమాని సుమారు 60 లక్షలు విలువచేసే బంగారుతో వెండితో పరారు కావడంతో ప్రొద్దుటూరుకి చెందిన గోల్డ్ యజమానులు పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యగా సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.